విషయసూచిక



శ్రీ మహాగణాధిపతయే నమః

యాదేవీ సర్వభూతేషు మాతృరూపేణ సంస్థితా ।
నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమోనమః ॥

ఈ సకల చరాచర ప్రపంచంలోని అన్ని జీవులలో తల్లి రూపంగా కొలువున్న జగన్మాతకు నమస్కారం. మన దేశంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలని అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా మన ఆంధ్రదేశంలోనయితే ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు అమ్మవారి భవానీదీక్షను స్వీకరించి విజయవాడ ఇంద్రకీలాద్రి మీద కొలువున్న కనకదుర్గమ్మను దర్శించి తరిస్తూంటారు. అమ్మవారిని శరన్నవరాత్రులలో పూజించుకుంటే సకల శుభమంగళాలు కలుగుతాయని పురాణాల ప్రవచనం భక్తుల విశ్వాసం కూడా. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని అన్ని వర్ణాలవారు శరన్నవరాత్రులలో అమ్మవారిని స్వయంగా పూజించుకునేందుకు వీలుగా శ్రీ దేవీ శరన్నవరాత్రి విశేష పూజాకల్పం అనే గ్రంథాన్ని మీ ముందుకు తెస్తున్నాం.

ఈ గ్రంథంలో శ్రీసూక్త సహితంగా బ్రహ్మవైవర్త మహాపురాణంలో చెప్పబడ్డ శ్రీ దుర్గాదేవి షోడశోపచార పూజా విధానంతో పాటు, శరన్నవరాత్రులలో అమ్మవారు ధరించే వివిధ అవతారాలకు సంబంధించిన అష్టోత్తర శతనామాలని, స్తోత్రాలని, దకారాది శ్రీ దుర్గా నామ స్తోత్రాన్ని నామావళిని కూడా పొందుపరిచాం. అలాగే దుర్గాసప్తశతి (మహాకాళీ, మహాలక్ష్మీ మహాసరస్వతీ) సంక్షిప్త చరిత్రల్ని, విజయవాడ శ్రీ కనకదుర్గాదేవికి చేసే దశాలంకారాల విశేషాలని, అమ్మవారికి నవరాత్రులలో నివేదించాల్సిన నైవేద్యాలు వాటిని తయారుచేసే విధానాన్ని గురించి కూడా సవివరంగా అందిస్తున్నాం. అమ్మవారికి సంబంధించిన ఎన్నో విశేషాలతో కూడిన ఈ గ్రంథం ఆస్తికజనులందరికీ ఉపయుక్తంగా వుంటుందని మా విశ్వాసం.



శ్రీ దుర్గాదేవీ శరన్నవరాత్రులు

ఆశ్వయుజ మాసంలో వచ్చే పౌర్ణమి తిథి అశ్వినీ నక్షత్రంతో కలిసి వున్నందు వల్ల దీనిని ఆశ్వయుజ మాసం అని అంటారు. చల్లని వెన్నెలలు కురిపించే శరదృతువు ప్రారంభమయ్యే మాసం కూడా ఇదే. అందుకే చల్లని అమృత కిరణాల్లాంటి చూపుల్ని ప్రసరించి, తన భక్తలోకానికి వెన్నెల కాంతి ప్రసాదించే చల్లని తల్లికి ఇష్టమైన ఈమాసంలో, దేశవ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలని అత్యంతవైభవంగా నిర్వర్తిస్తారు.

దసరాశరన్నవరాత్రి మహోత్సవాలు

ఆశ్వయుజ శుద్ధపాడ్యమి నుంచి శుద్ధ దశమిదాకా జరుపబడే అతిపెద్ద ఉత్సవాలు ఈ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు. మొత్తం తొమ్మిది లేక పదిరోజులు జరుపబడే ఈ దసరా ఉత్సవాలలో అమ్మవారికి పదిరోజులు పది అలంకారాల్ని ధరింపచేసి విశేషపూజలు హోమాలు జరిపిస్తారు.

దసరా - నవరాత్రులు

దశ రాత్రులు అనే పదం రూపాంతరం చెంది దసరా అని వ్యవహరించ బడుతోంది. దశ రాత్రులు అంటే పదిరాత్రులు అని అర్థం. ఈ పండుగ శరత్కాలంలో వస్తుంది కాబట్టి దీన్ని శరన్నవరాత్రులు అనికూడా అంటారు. ఇలా శరన్నవరాత్రులు తొమ్మిదిరోజులు, చివరిరోజు దశమి తిథితో కలుపుకొని మొత్తంగా పదిరోజులు కలిసి దసరా పండుగ అవుతుంది. ఈ పుణ్యదినాల్లో (ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి+దశమి) దాకా అమ్మవారిని పూజిస్తాం. కాబట్టి వీటిని దేవీ నవరాత్రులు అనికూడా వ్యవహరిస్తారు. ఈ నవరాత్రుల్లో అమ్మవార్ని పూజిస్తే విశేషమైన ఫలితం లభిస్తుంది.

శ్లో॥ దుర్లభం సర్వజన్తూనాం దేవీపూజా ఫలాధికా ।
దుర్గాలక్ష్మీ మహాదేవ్యాః పూజనీయాః ప్రయత్నతః ॥
ఆశ్వయుజాస్మి సంప్రాప్తె ప్రతిపచ్ఛుభవాసరే ।
తదారాభ్య ప్రయత్నేన నవరాత్రిషు పూజయేత్ ॥

అంటే అత్యంత పుణ్యప్రదమైన ఈ శరన్నవరాత్రుల్లో, దేవికి చేసే పూజ ఎంతో పుణ్యఫలాన్నిస్తుంది. ఈ అదృష్టం పుణ్యాత్ములైన వారికే లభిస్తుంది తప్ప అందరికీ లభించదు. కాబట్టి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి శుద్ధ నవమిదాకా, దుర్గా, లక్ష్మీ, సరస్వతీ స్వరూపిణి అయిన దేవీపూజని, ముక్తికోరే జనులంతా చేయాలి అని చెప్పటం జరిగింది.

ఇలా తొమ్మిదిరోజులూ అమ్మవారిని పూజించలేనివాళ్ళు కనీసం, ఈ తొమ్మిదిరోజుల్లో ముఖ్యమైన చివరి నాలుగురోజులైనా పూజించి ఆ తల్లి అనుగ్రహాన్ని పొందవచ్చు. ఈ నవరాత్రుల్లో ముఖ్యమైన ఆ నాలుగు రోజులు ఇవి : **1. మూలానక్షత్రం.** ఇది అమ్మవారి జన్మనక్షత్రం. కాబట్టి ఆరోజు జగన్మాతను మహాసరస్వతీదేవిగా భావించి అర్చించుకోవాలి. **2.దుర్గాష్టమి.** దుర్గమాసురసంహారం చేసిన రోజు కాబట్టి దుర్గాదేవిని అష్టమీ తిథినాడు పూజించాలి. **3.మహర్నవమి.** మహిషాసుర సంహారం చేసి మహిషమర్ధినిగా ప్రకాశించిన దేవిని, ఈరోజు అర్చించాలి. అలాగే ఇదేరోజు ఆయుధపూజ కూడా చేసుకోవాలి. ఇక చివరిది విజయదశమి....

విజయదశమి

దేవీ (శరత్) నవరాత్రులు మహర్నవమితో పూర్తయ్యాక దశమి తిథి వస్తుంది. దీన్నే విజయదశమి అని అంటారు.

శ్లో॥ అశ్వినస్యసితే పక్షే దశమ్యాంతరకోదయే ।
సకాలో విజయోనామ సర్వకామార్థసాధకః ॥

అంటే ఆశ్వియుజమాసంలో శుక్లపక్షంలో వచ్చే దశమి తిథి రోజు, నక్షత్రదర్శన కాలం (సాయంత్రం) ఏదైతే వుందో, ఆకాలానికి విజయము అని పేరు. సమస్తమైన కోరికల్ని తీర్చే ఆ కాలం పేరు మీదుగానే దశమికి, విజయదశమి అనే పేరు వచ్చిందంటారు.

ఈ దశమీ తిథికి విజయదశమి అనే పేరు రావటానికి ఇంకా వివిధ కారణాలున్నాయని పండితులు చెప్తారు. దానికి గుర్తుగా శివశక్తి స్వరూపిణైన దుర్గాదేవి చండీరూపంలో లోకకంటకుడైన మహిషాసురుణ్ణి నవమిరోజున వధించి విజయాన్ని పొందింది కాబట్టి, ఆ నవమి మహర్నవమిగాను, విజయోత్సవం జరుపుకున్న మర్నాటి దశమి విజయదశమిగానూ ప్రసిద్ధి పొందాయి అని కొందరి పండితుల అభిప్రాయం.

శ్లో॥ దశమ్యాంతు నరై స్సమ్యక్పూజనీయాఽ పరాజితా ।
క్షేమార్థం విజయార్థం చ కాలే విజయ నామకే ॥

ఈ విజయదశమిరోజు విజయకాలంలో అంటే సాయంకాలంలో, తమకి, తమ కుటుంబానికీ క్షేమం కలగటం కోసం, తాము తలపెట్టే అన్ని పనుల్లో విజయం లభించటం కోసం అందరూ ఆ అపరాజితా దేవిని పూజించాలని పురాణాల్లో చెప్పినట్టుగా, ఉత్తరభారతదేశంలో ఈ దసరా ఉత్సవాల్లో చివరి రోజైన దశమినాడు అమ్మవార్ని అపరాజితాదేవిగా కొలుస్తారు.

అపరాజితా అంటే పరాజయం లేనిది, అనగా నిత్య విజయస్వరూపిణి అని అర్థం. ఆ విధంగా దశమికి విజయదశమి అనే పేరు వచ్చిందని విజ్ఞులంటారు. అత్యంత పవిత్రమైన ప్రభావవంతమైన ఈ విజయదశమి ఉత్సవాన్ని వివిధకాలాల్లో ఎందరో మహానుభావులు ఆచరించారు.

మొదటగా కల్పాంతంలో విష్ణుమూర్తి చెవిలోంచి పుట్టిన మధుకైటభులనే రాక్షసులు బ్రహ్మదేవుణ్ణి చంపబోగా ఆయన రక్షించమని దేవిని ప్రార్థించాడు. దేవీ వరప్రసాదంతో యోగనిద్రనించి మేల్కొన్న విష్ణువు బ్రహ్మని రక్షించటానికి ఆ ఇద్దరు రాక్షసులతో వేల సంవత్సరాలు యుద్ధంచేసి చివరికి దేవిఅనుగ్రహంతో విజయదశమినాడు వధించాడు.

ఇక త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు రావణవధకి ముందు నవరాత్రులు అమ్మవార్ని ఆరాధించి చివరి రోజైన విజయదశమినాడు, రావణుని సంహరించి లోకకళ్యాణం చేసాడు. అలాగే ద్వాపరయుగంలో, అజ్ఞాతవాసంలో వున్న అర్జునుడు కౌరవుల చేత చేయబడిన ఉత్తరగోగ్రహణ సమయంలో పూర్వం జమ్మిచెట్టు (శమీ) మీద దాచిన తన గాండీవాన్ని తిరిగి ధరించి కౌరవులమీద విజయాన్ని సాధించింది ఈ విజయదశమినాడే.

ఇలా పౌరాణికంగా, చారిత్రకంగా తరతరాలనించీ వస్తున్న ఈ విజయదశమీ ప్రాశస్త్యాన్ని నిలబెడుతూ ఎందరో ప్రభువులు తమ సైన్యాలకి స్ఫూర్తికలిగేలా ఆ రోజున కుస్తీపోటీలు వంటివి పెట్టి వారికి బహుమానాలిచ్చి ప్రోత్సహించేవారు. కాబట్టి అందరూ ఈ విజయదశమీ పర్వదినం రోజున అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరిగా అర్చించి, ప్రారంభించాలనుకునే నూతన కార్యక్రమాలకి శ్రీకారం చుడితే మంచిది.

శమీపూజ - జమ్మికొట్టటం

విజయదశమినాడు అమ్మవారి ఉత్సవమూర్తిని జమ్మిదొడ్డి ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన దర్బారులో కొలువుచేస్తారు. అక్కడ అమ్మవారికి తమ కష్టసుఖాల్ని నివేదించుకొని తమకి అన్నిటా విజయాన్ని చేకూర్చమని భక్తితో ప్రార్థిస్తారు. ఆ తరువాత అతిపవిత్రమైన ఈ విజయదశమి రోజున శమీవృక్షాన్ని (జమ్మి) చెట్టుని పూజించటం ఆచారంగా వస్తోంది. ఈ జమ్మిచెట్టు ఎంతగొప్పదో ? ఎంత ప్రభావవంతమైందో, ఆ చెట్టుకున్న పేర్లే మనకి తెలియచేస్తాయి. అవేమిటంటే ? **పాపనాశనీ, శమీ, శుక్లఫలా, శక్తిఫలీ, శాన్తః, శివాఫలా మాంగల్యః, సుభద్రా, లక్ష్మీ, పవిత్రా, ఈశానీ, భద్రా, దురితదమనీ** అని జమ్మిచెట్టుకి ఎన్నో పేర్లు వున్నాయి. ఈ జమ్మివృక్షం అగ్నిసంబంధమైందిగా చెప్తారు. అలాగే దుర్గాదేవి కూడా యజుర్వేదాంతర్గతమైన దుర్గాసూక్తంలో "తామగ్నివర్ణాం తపసాజ్వలంతీం" అని అగ్నివర్ణ స్వరూపిణిగా వర్ణించబడింది. కాబట్టి ఈ సామ్యం వల్ల జమ్మిచెట్టుని అమ్మవారి స్వరూపంగా కూడా భావించి ఆ రోజు పూజిస్తారు.

పాండవులు పన్నెండు సంవత్సరాలు వనవాసం ముగించుకొని, ఒక సంవత్సరం అజ్ఞాతవాసం గడపటానికి విరాటరాజు నగరానికి వస్తారు. వారికి ఆ నగరం పొలిమేరలో వున్న శ్మశానంలో ఒక జమ్మిచెట్టు కనిపిస్తుంది. తమ ఆయుధాలు దాచటానికి ఆ శమీవృక్షమే తగిన చోటని భావించి, అందరూ ఆ వృక్షం దగ్గరికి వెళ్తారు. శమీవృక్షం గొప్పతనం తెలిసిన ధర్మరాజు మంగళప్రదమైనది, వనదుర్గాదేవి లాగా ప్రకాశించేది అయిన ఆ శమీవృక్షానికి నమస్కరించి "ఓ వృక్ష రాజమా! మా ఆయుధాలు మాకు తప్ప మరెవరికీ కనపడకుండా అనుగ్రహించు" అని ప్రార్థించాడు. ఆ తరువాత పాండవులంతా ఆ జమ్మిచెట్టు చుట్టూ ప్రదక్షిణచేసి, నమస్కరించి, విరాటరాజు నగరంలోకి ప్రవేశించారు. అజ్ఞాతవాసం ముగిసిన తరువాత ఉత్తరగోగ్రహణ సమయంలో అర్జునుడు, కౌరవసైన్యాన్ని జయించాలనే తలపుతో తాను శమీవృక్షం మీద దాచిన గాండీవాన్ని తీసుకొని, అమిత శౌర్యంతో కౌరవసైన్యాన్ని చీల్చి చెండాడతాడు. ఆ విధంగా పాండవులకి అజ్ఞాతవాసంలో నిర్విఘ్నాన్ని కలిగించి, ఉత్తరగోగ్రహణంలో అర్జునుడికి జయాన్ని కలిగించిన కారణంగా, విజయచిహ్నంగా

ఆనాటినుంచి శమీపూజ విజయదశమినాడు చేయటం ఆచారంగా వస్తోంది. ఇక ఈ విజయదశమి రోజు శాస్త్రోక్తంగా, వనదుర్గాదేవి స్వరూపంగా జమ్మిచెట్టుని ఇలా ప్రార్థించాలి.

శమీప్రార్థన

శ్లో॥ 1. శమీశమయమే (తే) పాపం శమీ శత్రువినాశనీ ।
అర్జునస్య ధనుర్ధారీ రామస్యప్రియదర్శనీ ॥

2. శమీం కమల పత్రాక్షీం శమీం కంటక ధారిణీం ।
ఆరోహతు శమీ లక్ష్మీం నృణామాయుష్యవర్ధనీం ॥

3. నమో విశ్వాసవృక్షాయ పార్థ శస్త్రార్థ ధారిణే ।
తత్వః పత్రం ప్రతీష్యామి సదా మే విజయీభవ ॥

4. అమంగళానాం ప్రశమనీం దుష్కృతస్య చ నాశనీం ।
దుస్వప్నహారిణీం ధన్యాం ప్రపద్యేహం శుభాం శమీం ॥

అనే శ్లోకాల్ని పఠించి ఆ చెట్టుకి మూడుసార్లు ప్రదక్షిణచేస్తే మంచి శుభఫలితాలు తప్పకుండా కలుగుతాయి.

విజయవాడ శ్రీ కనకదుర్గాదేవి అలంకారాలు

మన ఆంధ్రదేశంలో దసరా ఉత్సవాలకు ప్రసిద్ధిగాంచిన దివ్యక్షేత్రం విజయవాడ. ఇక్కడ ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గాదేవిని శరన్నవరాత్రుల్లో వివిధ రూపాలుగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపిస్తారు.

1. స్వర్ణకవచాలంకృత శ్రీ కనకదుర్గాదేవి
2. శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి
3. శ్రీ లలితాత్రిపుర సుందరీదేవి
4. శ్రీ గాయత్రీదేవి
5. శ్రీ అన్నపూర్ణాదేవి
6. శ్రీ సరస్వతీదేవి
7. శ్రీ మహాలక్ష్మీదేవి
8. శ్రీ దుర్గాదేవి
9. శ్రీ మహిషమర్దినీదేవి
10. శ్రీ రాజరాజేశ్వరీదేవి

సాధారణంగా తిథుల ప్రాధాన్యతనుబట్టి తొలి ఐదు అలంకారాలలో ముందు వెనుకగా వరస మారవచ్చు. ఒక్కోసారి మొత్తం 9 అలంకారాలే వేయవచ్చు. కాని అష్టమీ, నవమీ, దశమీ తిథులలోని అలంకారాలు అదే వరుసలో ఉంటాయి.

నవరాత్రి పూజను ఆచరించే శ్రీ దుర్గాదేవి భక్తులకు సూచనలు

- శరన్నవరాత్రులలో దుర్గాదేవి పూజను ప్రతిరోజూ ఉ॥ 10 గం॥ల లోపు చేసుకోవాలి.
- అవకాశం ఉన్నవారు సాయంత్రం పూట కూడా పూజ చేసుకోవచ్చు లేదా ఉదయం పూజ చేసుకొని సాయంత్రం సహస్రనామాది స్తోత్రాలను పారాయణ చేసుకోవచ్చు.
- ఈ గ్రంథంలో శ్రీసూక్త సహితంగా బ్రహ్మవైవర్త మహాపురాణంలోని దుర్గాదేవి పూజను ప్రచురించాము. శ్రీసూక్తం వేదోక్తమైనది కాబట్టి దానిని పఠించలేని వారు క్రింద ఇచ్చిన పురాణ శ్లోకాన్ని పఠించి పూజ చేసుకోవచ్చు. అలా చేయటం కూడా వీలుకాకపోతే శ్లోకం క్రింద ఇచ్చిన భావాన్ని చదువుకొని కూడా పూజ చేసుకోవచ్చు. ఏ విధంగా చేసినా ఫలితం ఒకటే.
- ఈ గ్రంథంలో దుర్గాదేవి నవరాత్రుల్లో ధరించే అవతారాల (అలంకారాల)కు సంబంధించిన అష్టోత్తర శతనామావళి మరియు శతనామ స్తోత్రాలను అందించాము.
- దుర్గాదేవి నవరాత్రుల్లో ప్రతిరోజూ ఈ గ్రంథంలో తెలిపిన విధంగా శ్రీ దుర్గాదేవి పూజను చేసుకొని పూజఅనంతరం ఆయారోజుల్లో అమ్మవారి అవతారాలకు సంబంధించిన అష్టోత్తరశతనామావళి, శతనామస్తోత్రాల్ని పఠించాలి.
- సమయం ఉన్నవారు ప్రతిరోజూ మహిమాన్వితమైన దకారాది శ్రీ దుర్గా అష్టోత్తర, సహస్ర నామావళినిగాని, స్తోత్రాన్నిగాని పఠిస్తే మంచిది.
- ప్రతిరోజు పూజ అయిన తరువాత అమ్మవారికి ప్రీతిపాత్రమైన మార్కండేయ పురాణంలోని మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతుల (సప్తశతి) సంక్షిప్త చరిత్రని, శ్రీ దేవీభాగవతంలోని శ్రీదుర్గాదేవి సంక్షిప్త చరిత్రని తప్పనిసరిగా ఒకసారి పారాయణగా చదువుకోవాలి.
- ప్రతిరోజూ పూజానంతరం ఆయా రోజులకు సంబంధించిన నైవేద్యాలను నివేదించాలి.
- దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి తిథులలో ఉదయం పూట ఉపవాసం ఉండి, రాత్రికి భోజనం చేస్తే మంచిది. (ఏకభుక్తం : ఒక్కపూటే తినటం, భూశయనం: నేలమీద నిద్రించటం చేయాలి)
- విజయదశమి రోజున అమ్మవారికి పులిహోర నివేదించి వితరణ చేస్తే మంచిది.

ఉపాసకులు పాటించాల్సిన నియమాలు

శ్రీ దుర్గాదేవి ఉపాసకులు నవరాత్రి రోజుల్లో పూర్తిగా బ్రహ్మచర్యం పాటించాలి. దంపతులు విడి విడిగా నిద్రించాలి. పూర్తిగా పవిత్రంగా ఉండాలి. అబద్ధాలు, ఎక్కువ మాట్లాడటం, చాపమీద, మంచం పైన పడుకోవడం నిషిద్ధం. శాంతస్వభావులై ఉండాలి. ఉపాసకులు నవరాత్రి రోజుల్లో కటికనేలపై దుప్పటి పరుచుకొని పడుకోవాలి. చెక్కబల్లపై పడుకోవచ్చు కాని, అది దేవికి పెట్టిన బల్లకంటే ఎత్తు ఉండకూడదు. శౌచాది కర్మలు నిర్వర్తించాక స్నానం చేసి, వస్త్రాలు మార్చుకోవాలి. మూత్ర విసర్జన తర్వాత కాళ్లు, చేతులు కడుక్కోవాలి. ఏదైనా తింటే నోరు శుభ్రం చేసుకొని, జపం చేయడానికి కూర్చోవాలి. ఆసనంపై కూర్చొన్న తర్వాత ఏమీ తినకూడదు. మంచినీళ్లు తాగవచ్చు. బయట నుంచి వచ్చినవారిని ముట్టుకోకూడదు. ఇంట్లో ఎవరైనా రజస్వల అయిన స్త్రీలుంటే వాళ్లు పూజగదిలోకి రాకూడదు. వారిని ముట్టుకోకూడదు. వారు ముట్టుకున్న ఏ వస్తువునీ తాకకూడదు. మలవిసర్జనకు వెళితే తలస్నానం చెయ్యాలి. ఆ వస్త్రాలు వదలి వేరే వస్త్రాలు కట్టుకోవాలి.

ఉపాసకులు మనసా, వాచా, కర్మణా పరిశుద్ధంగా ఉండాలి. తక్కువ మాట్లాడాలి. అనవసర ప్రసంగాలు చేయకూడదు. చెడు ఆలోచనలు తెచ్చుకోకూడదు.

పూజ చేస్తూంటే, జపం చేస్తూంటే తుమ్ము వచ్చినా, ఆవలింత వచ్చినా, దగ్గు వచ్చినా మూడుసార్లు ఆచమనం చేసి తిరిగి ప్రారంభించాలి. ఉపాసన కాలంలో దానం ఇవ్వడం, పుచ్చుకోవడం చేయకూడదు. కాళ్లు, చేతులు, తల నొక్కించుకోవడం వంటి సేవలు చేయించుకోకూడదు. మనసును చలింపచేసే ఆహారానికి, పనులకు దూరంగా ఉండాలి.

పూజ చేసుకునేవారు ఫలహారం తినడం మంచిది. పాలు, పండ్లరసాలు తీసుకోవాలి. ఎక్కువ ఫలహారం తీసుకోకూడదు. మసాలాలు తామస ఆహారం తినకూడదు. సైంధవ లవణం వాడవచ్చు. కందమూలాలు, ఫలాలు అతిగా తినకూడదు.

అన్ని వేళల్లో అమ్మవారి నామాలలో ఏదో ఒకటి స్మరిస్తూ ఉండాలి.

పూజ గది (మందిరం) : నిశ్శబ్దంగా, ఏకాంతంగా ఉండే ఒక గది ఎంచుకొని, అందులో పీట వేసి, దానిపై ఎర్రని పట్టువస్త్రం పరచి, యంత్రం లేదా మూర్తి ప్రతిష్ఠించి దుర్గా పూజకి సిద్ధం చేసుకోవాలి. పూజా గృహం పరిశుభ్రంగా, ప్రదూషణ లేకుండా, గందరగోళానికి దూరంగా, వంటింటికి పడకగదికి దూరంగా ఉండాలి. అలావుంటే నిత్యపూజకు అవరోధాలు రావు. గాలి, వెలుతురు సమానంగా ప్రసరించాలి. పూజచేసే పీటని మందిరంలా అలంకరించాలి.

ఆసనం : దుర్గాదేవిని పూజ చేసేటప్పుడు ఎరుపు రంగు వస్త్రాలు ధరించాలి. ఎర్రరంగు ఊలుతో చేసిన ఆసనమైతే మంచిది. దానిపై ఎర్రని పట్టువస్త్రం పరవాలి. ఎర్రరంగు ఊలు కంబళి దొరకకపోతే ఏదో ఒక కంబళిని నాలుగు మడతలు వేసి, పైన పెద్ద ఎర్రని వస్త్రం కప్పాలి లేదా చుట్టాలి. పూజ పూర్తయ్యాక దానిని చుట్టి జాగ్రత్తగా సురక్షితమైన స్థానంలో భద్రపరచాలి.

ధరించవలసినవి : ఉపాసకులు ఎర్రనిరంగులో ఉండే ఏ వస్త్రమైనా ధరించవచ్చు. మీరు జపానికి కూర్చొన్నప్పుడు ఎర్రపంచె కట్టుకొని, ఎర్రటి ఉత్తరీయం వేసుకోవాలి. లేకపోతే ఎర్రటి శాలువా కప్పుకోవాలి. పూజచేసే ముందు సాధకుడు ఎర్రనితిలకం నుదుటిపై ధరించాలి. ఈ మధ్యకాలంలో మగవాళ్ళు కాళ్ళకు పసుపు రాసుకోవడం, మట్టెలు పెట్టుకోవటం వంటి పనులు చేస్తున్నారు. ఇవి శాస్త్ర విరుద్ధమైనవిగా భక్తులు గమనించాలి.

పూజా సామాగ్రి : పంచపాత్ర, ఉద్ధరిణె, గ్లాసు, రెండు పళ్లాలు, రెండు గిన్నెలు, ఒక చిన్నగ్లాసు, అగరబత్తీల స్టాండు, ధూపవత్తి స్టాండ్, ఆరతి, రుద్రాక్షమాల, ఆసనం, ఎర్రచందనం, కుంకుమ, సిందూరం, పసుపు, అక్షతలు, గంగాజలం, శుద్ధజలం, పన్నీరు, అమ్మవారి పూజా పుస్తకాలు, కర్పూరం, వత్తులు, కుంది, రాగిపాత్ర, కొబ్బరికాయ, అగ్గిపెట్టె, అగరబత్తీలు, ఆవు నెయ్యి, ఐదు రకాల ఎండిన పండ్లు, ఐదురకాల పువ్వులు, ఐదురకాల చివుళ్లు (మామిడి, మర్రి, మద్ది, జామ, రావి...) పూలమాల, గన్నేరు పూలు దేవికి చాలా ఇష్టం. తామరపువ్వులు దొరికితే పూజకు మంచిది. పాలతో తయారుచేసిన ప్రసాదం, పండ్లు, పటికబెల్లం, మొదలైనవి ఓపిక ఉన్న మేరకు ఉపయోగించండి. ఆవునెయ్యి, పాలు, పెరుగు, తేనె, పంచదార, పంచామృతాలు, దూర్వాదళాలు, దర్భలు, కొంచెం ద్రవ్యం. ఆయా రోజులలో నివేదించాల్సిన పదార్థాలు.

కలశ స్థాపన - అఖండ దీప స్థాపన

కలశ స్థాపన :

పూజగదిలో ఒక పీటపై ఎర్రని వస్త్రం పరచి శ్రీ దుర్గాదేవి మూర్తిని గాని, చిత్రపటాన్ని గాని ప్రతిష్ఠించాలి. పీట ఎదుట కలశస్థాపన. పొడి పొడిగా ఉన్న ఇసుకతో ఒక తిన్నె తయారు చేయాలి. నానిన జొన్నలు లేదా పర్లగింజలు పత్తుగా పరచాలి. వేదికపై అష్టదళ పద్మం బియ్యపు పిండితో వేయాలి. దీనిని రంగులతోనింపాలి. ఇంట్లోవున్న తల్లి, చెల్లెలు, భార్య అందరూ కలిసి ఆ కలశంలో ఐదు ధాతువులు (ఇత్తడి, రాగి, ఇనుము, వెండి, బంగారం) వేయాలి. ఐదు ఔషధాలు (నల్లమిరియాలు, కేసర, లవంగం,జాపత్రి, గంధం) వేయాలి. పంచధాతువులు వేయలేకపోతే వాటికి బదులు నాణాలు వేయాలి. వివిధ తీర్థ జలాలు, నూతినీళ్లు, నదుల తీర్థాలతో కలశం నింపాలి. దీనిపై పంచ పల్లవాలు అంటే (మామిడి,మేడి,మర్రి,రాగి,జువ్వి చిగుళ్ళు) పెట్టి, ఒక పాత్రలో బియ్యం పోసి దానిపై పెట్టాలి. కలశానికి రక్షాబంధనం కట్టి రంగులతో అలంకరించాలి. కొబ్బరి కాయను ఎర్రబట్టతో చుట్టి, కలశం మీద పెట్టిన బియ్యం పోసిన గిన్నెపై ఉంచాలి. గిన్నెపై పెట్టిన కొబ్బరికాయ నిటారుగా నిలబడి ఉండాలి. దీనిని దేవికి ప్రతిరూపంగా భావించాలి. ఎర్రబట్ట తలపై చుట్టిన దుప్పటిలా ఉండాలి. అప్పుడు కింది మంత్రం చదువుతూ వేదిక మధ్యగా వేసిన తిన్నెపై పెట్టాలి.

శ్లో॥ నమో దేవ్యై మహాదేవ్యై శివాయై సతతం నమః ।
నమః ప్రకృత్యై భద్రాయై నియతాః ప్రణతాః స్మృతామ్ ॥

కలశం, వేదికపై నిత్యం కాసిని నీళ్లు పోస్తూండాలి. కలశంలో నీరు ఇంకిపోకూడదు. వేదికపై చల్లిన ధాన్యం ఎండిపోకుండా నీరు పోస్తూంటే రోజురోజుకూ మొలకలు వస్తాయి.

అఖండదీప స్థాపన :

పూజా స్థలంలో దుర్గాదేవికి కుడివైపున తిన్నెపైగాని, బయటగాని చక్కటి సమతల స్థానంలో అఖండదీపం పెట్టాలి. అది కొండెక్కకూడదు. ఒరిగి పడిపోతుందనే భయం లేనివిధంగా అమర్చుకోవాలి. మీరు చక్కగా దీపం దగ్గరకి వెళ్లే దారి సౌకర్యం ఉండాలి. దీపారాధన చేసే స్థలంలో షట్కోణ యంత్రాన్ని బియ్యంపిండితో వెయ్యాలి.

దీనిలో '**ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే**' అని రాయాలి.

ఈ యంత్రం మధ్యలో నేతితో నిండిన ప్రమిదలో వత్తులు వేసి అఖండదీపాన్ని వెలిగించాలి. ఆ తరువాత 'దేవి దీపధార యంత్రాయ నమః' అని పలికి దీపానికి నివేదన చేయాలి.

'దీప దేవతా! నా పూజ జరిగినన్నాళ్లు అఖండ ప్రకాశాన్నిస్తూ, అఖండ జ్యోతి నలువైపులా ప్రసరిస్తూ ఉండాలి. నా పూజకు సహాయకారిగా ఉండాలి. అని పలికి అఖండజ్యోతి రూపంలో దుర్గాదేవిని వీక్షించి, భావించి, పూజించాలి. ఇతర దేవతల్ని పూజించినట్టే దీప దేవతను సమానంగా పూజించాలి. ఈ దీపం అఖండంగా తొమ్మిది రోజులూ వెలుగుతూనే ఉండాలి. దీని కోసం ఇంకొక చిన్న దీపం పెట్టాలి. అఖండదీపంలో నేయి వేయాలన్నా, అఖండదీపం వత్తి కొడిగట్టినా, దానిని దులిపేందుకు చిన్నదీపం వత్తి వాడాలి. అఖండదీపం వత్తి కదపటం, ఎక్కించటం, తగ్గించటం చేయకూడదు. అవసరమైనప్పుడు చిన్నదీపం వాడాలి. అఖండదీపం పొరపాటున కొండెక్కేటట్లు కనబడితే దానితోనే చిన్నదీపం వెలిగించి పక్కన పెట్టి అఖండదీపం సరిచేయాలి. తర్వాత చిన్నదీపం వత్తితోనే అఖండజ్యోతి వెలిగించాలి. చిన్నదీపపు వత్తిని నేతిలో ముంచి ఆర్పాలి. పగలు, రాత్రి ఏమరపాటు లేకుండా అఖండజ్యోతిని రక్షించాలి.

<u>ఉద్వాపన</u> :

ఎడమ చేతిలో అక్షతలు ఉంచుకొని, కుడిచేతితో దుర్గాదేవికి సమర్పిస్తూ మనసులో అమ్మా దుర్గాదేవి ఈ శరన్నవరాత్రులలో నేను చేసిన పూజ సఫలీకృతమయ్యేలా ఆశీర్వదించు అని ప్రార్థించాలి.

విజయదశమి నాడు ఉదయం పూజ చేసిన తరువాత కలశం మీద ఉంచిన బియ్యపుగిన్నె తీసి వేరే పెట్టాలి. కలశాన్ని కదిలించి తీసి దానిలోని పవిత్రజలాన్ని మీ శిరస్సుపై జల్లుకొని, అక్కడున్న వారందరి శిరస్సులపై చల్లాలి. ఇలా అభిమంత్రించిన నీటిని, ఔషధాలతో నిండిన నీటిని ఆరోజే సేవించవచ్చు. ధాన్యపు మొలకలను ఒకటి రెండు తలపై, చెవులలో పెట్టుకోవాలి. దూదిని తీసి క్యాష్‌బాక్స్‌లో, కోశాగారంలో, వ్యాపారసంస్థల వద్ద వుంచాలి. ఏదైనా విశేషకార్యం కోసం వెళ్లేటప్పుడు ఈ దూదిని వెంట తీసుకెళితే ఫలసిద్ధి కలుగుతుంది. చివరిరోజు కన్యలకు, బ్రాహ్మణులకు భోజనం పెట్టాలి. దక్షిణ ఇవ్వాలి.

శ్రీ దుర్గాదేవి షోడశోపచార పూజావిధానం

బ్రహ్మవైవర్త పురాణపద్ధతి



షోడశోపచారములు అంటే 16 సేవలు. అవి : 1.ధ్యానం, 2.ఆవాహనం, 3.ఆసనం, 4.పాద్యం, 5.అర్ఘ్యం, 6.ఆచమనీయం, 7.స్నానం, 8.వస్త్రం, 9.యజ్ఞోపవీతం, 10.గంధం, 11.పుష్పం, 12.ధూపం, 13.దీపం, 14.నైవేద్యం, 15.తాంబూలం, 16.నీరాజనం. ఇవి ప్రధానవమైన ఉపచారాలు. వీటితోపాటు మరికొన్ని ఉపచారాలు కూడా నిత్యషోడశోపచార పూజావిధానంలో చేరి ఉంటాయి.

ఇక్కడ బ్రహ్మవైవర్త పురాణంలో చెప్పిన విధంగా శ్లోకాలను చేర్చి షోడశోపచార పూజావిధానాన్ని అందిస్తున్నాము. శ్రీ దుర్గాదేవి నిత్యపూజా విధానాన్ని అన్ని వర్ణాలవారు భక్తిశ్రద్ధలతో ఆచరించి శ్రీ అమ్మవారి అనుగ్రహాన్ని పొందగలరు.

పూజా సామగ్రి :- పూజకు రాగిగ్లాసులో నీరు, రాగి ఉద్ధరిణె, రాగిపళ్ళెము, తీర్థపాత్ర, పుష్పములు, గంధము, ఘంట, అక్షతలు, యథాశక్తిగా పంచామృతము, గోక్షీరము, నైవేద్యమునకు పటికబెల్లం, కిసిమిస్ లేక ద్రాక్షగాని, అరటిపండ్లు గాని, పండిన పదార్థములతో మహానైవేద్యము. దీపము, ధూపము, హారతి, కర్పూరము వగైరా ముందుగా సిద్ధం చేసుకోవాలి.

తూర్పు ముఖముగా గాని, ఉత్తరముఖముగా గాని తాను కూర్చొని దైవారాధన చేయాలి. మనకు ఎదురు ముఖముగా శ్రీ దుర్గాదేవి విగ్రహంగాని, చిత్రపటంగాని ఉండాలి.

పూజ చేసే ప్రతిసారి శిరస్స్నానము చేసి పూజ ప్రారంభించాలి. అలా వీలులేని వారు కంఠ స్నానమైనా చేసి పూజ చేయాలి. వారివారి సంప్రదాయం ప్రకారం తిరునామం గాని, గోపీచందనం, విభూతి, కుంకుమ / తిలకధారణ చేసి కొని పీటమీద కూర్చుని ముందుగా గణపతి పూజ చేయాలి.

ఆసనం :-

శ్లో ॥ **పృథ్వీత్వయా ధృతాలోకా దేవిత్వం విష్ణునాధృతా ।**
త్వం చ ధారయ మాం దేవీ పవిత్రం కురు చాసనమ్ ॥

పై శ్లోకాన్ని పఠించి దేవుడి ముందు ఏర్పరచుకొన్న ఆసనము మీద కూర్చోవాలి.

గణపతి ప్రార్థన, గురుప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాన్తయే ॥
గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః । గురుర్దేవో మహేశ్వరః ॥
గురుస్సాక్షాత్పరబ్రహ్మ । తస్మై శ్రీ గురవే నమః ॥

ఆచమనమ్

(రాగి గ్లాసులోని నీటిని ఉద్ధరిణెతో ఎడమచేతితో తీసుకొని కుడి అరచేతిలో పోసుకొని) **కేశవాయ స్వాహా, నారాయణాయ స్వాహా, మాధవాయ స్వాహా** (అని మూడుసార్లు పుచ్చుకోవాలి) **గోవిందాయ నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీ కృష్ణాయ నమః**

ఈ విధంగా ఆచమనము చేయాలి. తరువాత...

ప్రాణానాయమ్య :-

ఓం భూః। ఓం భువః। ఓ(గ్)ం సువః।
ఓం మహః। ఓం జనః। ఓం తపః।

ఓ(గ్)o సత్యం। ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి।

ధియో యో నః ప్రచోదయాత్ ॥

ఓమాపో జ్యోతీరసో ఽ మృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥

అని (గాలి గట్టిగా పీల్చి వేళ్ళ చివరలతో ముక్కు చివరలను మూసి తిరిగి గాలిని విడవాలి. ఈ విధంగా మూడుసార్లు చేయాలి.)

దీపారాధనమ్

శ్లో॥ భో దీప! బ్రహ్మరూపేణ సర్వేషాం హృది సంస్థితః॥

అతస్త్వాం స్థాపయామ్యద్య మదజ్ఞాన మపాకురు॥

(దీపం కుందిలో ఆవునెయ్యి వేసి మూడు ఒత్తులతో దీపాన్ని దైవసన్నిధిలో ముందుగా వెలిగించి, నమస్కరించాలి.

ఘంటానాదమ్

శ్లో॥ ఆగమార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసామ్ ।

కురు ఘంటారావం తత్ర దేవతాఽ ఽ హ్వాన లాంఛనమ్ ॥

పూజచేసే స్థలానికి దేవతలురావటానికి ఆహ్వాన పూర్వకంగా ఘంటానాదం చేయాలి.

భూతోచ్చాటనమ్

శ్లో॥ అపసర్పంతు యే భూతా యే భూతా భూమి సంస్థితాః ।

యే భూతా విఘ్నకర్తార స్తే గచ్ఛంతు శివాజ్ఞయా ॥

శ్లో॥ ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః॥

ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥

(పూజచేసే స్థలంలో వుండే అసురశక్తులు తొలగిపోవటానికి, అక్కడ వున్న భూతములను వెడలగొట్టుచున్నట్లుగా భావిస్తూ పై శ్లోకాన్ని పఠించాలి)



సంకల్పం

పూజ చేసేవారు ఈ క్రింది విధంగా సంకల్పంలో తమ పేరు, గోత్రం, చెప్పుకోవాలి. తిథి–వార నక్షత్రాల కోసం పంచాంగాన్ని గాని, ఆ రోజు దినపత్రికను గాని చూడండి.

మమ ఉపాత్త దురితక్షయద్వారా శుభ - వార - నక్షత్ర - తిథౌ శ్రీమతః.......... గోత్రస్య..... నామధేయస్య – మమ ధర్మపత్నీ సమేతస్య అస్మాకం సకుటుంబానాం శ్రుతిస్మృతి పురాణోక్త ఫలప్రాప్త్యర్థం, క్షేమ స్థైర్య ధైర్య వీర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, మనోవాంఛా ఫలసిద్ధ్యర్థ్యం, సమస్తాభ్యుదయార్థం చ **శ్రీ దుర్గా** దేవతా ముద్దిశ్య । **శ్రీ దుర్గా** దేవతా ప్రీత్యర్థం। సంభవద్భిర్ ద్రవ్యైః సంభవద్భిదుపచారైః సంభవితా నియమేన శ్రీసూక్త సహిత బ్రహ్మవైవర్త పురాణోక్త భక్తిపూర్వక యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే॥ అని అక్షతలను నీటిని చేతిలో తీసుకొని పళ్లెంలో వదలాలి. తరువాత కలశ పూజ చేయాలి.

కలశారాధన

తతః కలశారాధనం కరిష్యే॥ కలశం గంధపుష్పాక్షతైరభ్యర్చ్య॥

(అని కలశమును పుష్పాక్షతలతో పూజించి దిగువనగల శ్లోక, మంత్రములతో అభిమంత్రించాలి.)

శ్లో॥ **కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రః సమాశ్రితః ।**
మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణాః స్మృతాః ॥
కుక్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా॥
ఋగ్వేదో౽థ యజుర్వేదః సామవేదోహ్యథర్వణః॥
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః ।
అత్ర గాయత్రీ సావిత్రీ శాంతిః పుష్టికరీ తథా ।
ఆయాంతు దేవపూజార్థం దురితక్షయ కారకాః ॥

కలశే దశకళాత్మనే వహ్ని మండలమావాహయామి॥
మధ్యే ద్వాదశకళాత్మనే సూర్య మండలమావాహయామి॥
ఆధారే షోడశకళాత్మనే చంద్రమండలమావాహయామి॥

కలశంలోకి వేదాలను, దేవతలను ఆహ్వానిస్తున్నట్లుగా ఊహించుకోవాలి.

శ్లో॥ గంగే! చ యమునే! కృష్ణే! గోదావరి! సరస్వతి!
నర్మదే! సింధుకావేర్యౌ! జలేఽ స్మిన్ సన్నిధిం కురు॥

ప్రణవేన దశవారాన్ అభిమంత్ర్య॥ గాయత్రీం త్రివారం జపేత్-అనగా ఓంకారముతో పదిసార్లు అభిమంత్రించి గాయత్రిని మూడుసార్లు జపించాలి.

ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్, ఓమ్ (10)

ఓం భూర్భువస్సువః। ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి।ధియో యో నః ప్రచోదయాత్ ॥ (ఏవం త్రిః) ఇలా మూడుసార్లు పఠించాలి.

కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య। దేవం, ఆత్మానం చ సంప్రోక్ష్య॥ ఈ విధంగా పై మంత్రాలని పఠించి కలశంలోని నీటిని పువ్వుతో దేవుని మీద, తన మీద, పూజా ద్రవ్యాలన్నింటిమీద కొద్దిగా చల్లుకోవాలి. ఇందువల్ల పవిత్రమైన మంత్రించిన నీటితో మనము పవిత్రమైనట్లు భావించుకోవాలి.

॥ఇతి కలశపూజా॥



శ్రీ మహాగణాధిపతి పూజ

పూజచేసే సమయంలో నవగ్రహాల, ఇతర దేవతల అనుకూలత్వం కోసం ఈ క్రింది విధంగా ప్రార్థించాలి.

శ్రీ గురుభ్యో నమః ॥ హరిః ఓమ్ - అయం ముహూర్తస్సుముహూర్తోఽస్తు॥ సుముహూర్తకాలే సూర్యాదీనాం నవానాం గ్రహాణా మానుకూల్య ఫలసిద్ధిరస్తు॥

శ్లో॥ యశ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా ।
తయోఃసంస్మరణాత్ నిత్యం సర్వతో జయ మంగళమ్ ॥ 1

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥ 2

శ్లో॥ తదేవలగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ ।
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేఽంఘ్రియుగం స్మరామి ॥ 3

శ్లో॥ యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీ ర్విజయో భూతిర్ ధ్రువానీతిర్మతిర్మమ ॥ 4

శ్లో॥ స్మృతే సకలకళ్యాణ భాజనం యత్ర జాయతే ।
పురుషస్తమజం నిత్యం వ్రజామి శరణం హరిమ్ ॥ 5

శ్లో॥ సర్వదా సర్వకార్యేషు నాస్తి తేషామమంగళమ్ ।
యేషాం హృదిస్థో భగవాన్ మంగళాయతనం హరిః ॥ 6

శ్లో॥ లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః ।
యేషాం ఇందీవరశ్యామో హృదయస్థో జనార్దనః ॥ 7

శ్లో॥ ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదామ్ ।
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్ ॥ 8

శ్లో॥ సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే ।
శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణి నమోఽస్తు తే ॥ 9

శ్లో॥ అభీప్సితార్థ సిద్ధ్యర్థం పూజితో యస్సురైరపి ।
సర్వవిఘ్న హరస్తస్మై శ్రీగణాధిపతయే నమః ॥ 10

ఈ లోకాలన్నిటికీ పుణ్యదంపతులైన లక్ష్మీనారాయణులను, పార్వతీపరమేశ్వరాది దేవతలను ఈవిధంగా స్మరించి నమస్కరించుకోవాలి.

శ్రీలక్ష్మీనారాయణాభ్యాం నమః । ఉమామహేశ్వరాభ్యాం నమః । వాణీహిరణ్యగర్భాభ్యాం నమః । శచీపురందరాభ్యాం నమః । అరుంధతీవసిష్ఠాభ్యాం నమః । శ్రీసీతారామాభ్యాం నమః । శ్రీరాధాకృష్ణాభ్యాం నమః । సమస్త సద్గురుదేవతాభ్యో నమః । సర్వేభ్యో మహాజనేభ్యో (బ్రాహ్మణేభ్యో)నమః । అవిఘ్నమస్తు ॥ ఆచమ్య ॥ అని ఆచమనం చేయాలి. తరువాత...

శ్రీ దుర్గాదేవి చిత్రపటం / విగ్రహం ముందు ఒక తమలపాకుపై పసుపుతో ముద్దచేసి దానికి కుంకుమ బొట్టుపెట్టి దానిని విఘ్నేశ్వరునిగా భావించి (ఇక్కడ వినాయకుడి చిత్రపటాన్నైనా పూజించవచ్చు) ఈ క్రింద తెలిపిన విధంగా అక్షతలతో, పూలతో పూజించాలి.

శ్రీ గణాధిపతయే నమః ధ్యాయామి ధ్యానమ్ సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః ఆవాహయామి ఆవాహనం సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః రత్నసింహాసనం సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః పాదయోః పాద్యం సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః ఆచమనం సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః పంచామృత స్నానం సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః నూతన వస్త్రం సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః యజ్ఞోపవీతం సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః గంధం సమర్పయామి

శ్రీ గణాధిపతయే నమః పుష్పైః పూజయామి

నామపూజా

ఓం సుముఖాయ నమః, ఓం ఏకదంతాయ నమః, ఓం కపిలాయ నమః,
ఓం గజకర్ణికాయ నమః, ఓం లంబోదరాయ నమః, ఓం వికటాయ నమః,
ఓం విఘ్నరాజాయ నమః, ఓం గణాధిపాయ నమః, ఓం ధూమకేతవే నమః,
ఓం గణాధ్యక్షాయ నమః, ఓం ఫాలచంద్రాయ నమః, ఓం గజాననాయ నమః,
ఓం వక్రతుండాయ నమః, ఓం శూర్పకర్ణాయ నమః, ఓం హేరంబాయ నమః,
ఓం స్కందపూర్వజాయ నమః, ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః,
ఓం మహాగణపతయే నమః, షోడశనామభిః పూజయామి.
శ్రీ మహాగణాధిపతయే నమః ధూపం సమర్పయామి (అగరబత్తి వెలిగించాలి.)
శ్రీ మహాగణాధిపతయే నమః దీపం సమర్పయామి (దీపం చూపించాలి.)
శ్రీ మహాగణాధిపతయే నమః నైవేద్యం సమర్పయామి (అరటిపండ్లు నివేదించాలి.)
శ్రీ మహాగణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి(తాంబూలం సమర్పించాలి.)
శ్రీ మహాగణాధిపతయే నమః నీరాజనం సమర్పయామి (కర్పూర నీరాజనం.)
శ్రీ మహాగణాధిపతయే నమః మంత్రపుష్పం సమర్పయామి.
శ్రీ మహాగణాధిపతయే నమః ఆత్మ ప్రదక్షిణ నమస్కారం సమర్పయామి.
శ్రీ మహాగణాధిపతయే నమః ప్రార్థన నమస్కారం సమర్పయామి.

పై విధంగా చెబుతూ అక్షతలతో గణపతి పూజ చేయాలి.

పూజానంతరం శ్రీ దుర్గాదేవి షోడశోపచార పూజను ప్రారంభించాలి.



శ్రీ దుర్గాదేవి ధ్యానమ్

ధ్యాయేన్నిత్యం మహాదేవీం మూలప్రకృతి మీశ్వరీమ్ ।
బ్రహ్మవిష్ణుశివాదీనాం పూజ్యాం వన్ద్యాం సనాతనీమ్ ॥
నారాయణీం విష్ణుమాయాం వైష్ణవీం విష్ణుభక్తిదామ్ ।
సర్వస్వరూపాం సర్వేశీం సర్వాధారాం పరాత్పరామ్ ॥
సర్వవిద్యా సర్వమన్త్ర సర్వశక్తి స్వరూపిణీమ్ ।
సగుణాం నిర్గుణాం సత్యాం వరాం స్వేచ్ఛామయీం సతీమ్ ॥
మహావిష్ణోశ్చ జననీం కృష్ణస్యార్ధాఙ్గ సంభవామ్ ।
కృష్ణప్రియాం కృష్ణశక్తిం కృష్ణబుద్ధ్యధిదేవతామ్ ॥
కృష్ణస్తుతాం కృష్ణపూజ్యాం కృష్ణవన్ద్యాం కృపామయీమ్ ।
తప్తకాంచన వర్ణాభాం కోటిసూర్యసమప్రభామ్ ॥
ఈషద్ధ్యానప్రసన్నాస్యాం భక్తానుగ్రహకారికామ్ ।
దుర్గాం శతభుజాం దేవీం మహాదుర్గతినాశనీమ్ ॥
త్రిలోచనప్రియాం సాధ్వీం త్రిగుణాం చ త్రిలోచనామ్ ।
రత్నసింహాసనస్థాం చ సద్రత్నమకుటోజ్జ్వలామ్ ॥
సృష్టౌ స్రష్టుః శిల్పరూపాం దయాం పాతుశ్చ పాలనే ।
సంహారకాలే సంహర్తుః పరాం సంహార రూపిణీమ్ ॥
నిశుమ్భశుమ్భమర్దినీం మహిషాసురమర్దినీమ్ ।
పురా త్రిపురయుద్ధే చ సంస్తుతాం త్రిపురారిణా ॥
మధుకైటభయోర్యుద్ధే విష్ణుశక్తిస్వరూపిణీమ్ ।
సర్వదైత్య నిహన్త్రీం చ రక్తబీజవినాశనీమ్ ॥
నృసింహశక్తిరూపాం చ హిరణ్యకశిపోర్వధే ।
వరాహశక్తిం వారాహే హిరణ్యాక్షవధే తథా ।
పరబ్రహ్మస్వరూపాం చ సర్వశక్తిం సదా భజే ॥

ఓం శ్రీదుర్గా దేవతాయైనమః ధ్యానం సమర్పయామి *(భక్తిగా ధ్యానించాలి.)*

1. ఆవాహనమ్

అమ్మవారిని ధ్యానించిన తరవాత మీ తలమీద ఒక పువ్వుని చేత్తో పట్టుకొని ఉంచి ఆ తరువాత ఆ పువ్వుని అమ్మవారికి తాకించి; ఈ క్రింది శ్లోకాలు పఠిస్తూ.

మంత్రం : హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజాం।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ॥

శ్లో॥ ఏహ్యేహి భగవత్యమ్బ శివలోకాత్సనాతని ।
గృహాణ మమ పూజాం చ శారదీయాం సురేశ్వరి ॥
ఇహా౽౽గచ్ఛన్తు త్వత్ప్రాణాశ్చా౽౽ధిప్రాణైః సహోచ్యతే ।
ఇహా౽౽గచ్ఛన్తు త్వరితం తవైవ సర్వశక్తయః ॥
ఓం హ్రీం శ్రీం క్లీం చ దుర్గాయై వహ్నిజాయాన్తమేవ చ ।
ఓం హ్రీం శ్రీం క్లీం చ దుర్గాయై స్వాహా ॥
సముచ్చార్యోరసి ప్రాణః సంతిష్ఠన్తు సదా శివే ।
సర్వేన్ద్రియాధిదేవీ స్త ఇహా౽౽గచ్ఛన్తు చణ్డికే ।
తే శక్తయో౽త్రా౽గచ్ఛన్తు ఇహా౽గచ్ఛన్తు ఈశ్వరాః ॥

ఓం శ్రీదుర్గా దేవతాయైనమః ఆవాహయామి

(శ్రీ దుర్గాదేవిని భక్తిగా ఆవాహనమ్ చేయాలి.)

2. ఆసనం

మంత్రం : తామ్మఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామినీమ్॥
యస్యాం హిరణ్యం విందేయం గామశ్వమ్ పురుషానహం॥

శ్లో॥ అమూల్యరత్న నిర్మితం నానాచిత్ర విరాజితమ్ ।
వరం సింహాసనశ్రేష్ఠం గృహ్యతాం శంకరప్రియే ॥

ఓ శంకరుడిప్రియురాలా అమూల్యమైన రత్నాలతో వివిధ రకాలైన చిత్రాలతో ప్రకాశించే శ్రేష్ఠమైన సింహాసనాన్ని అధిష్టించు.

ఓం శ్రీ దుర్గా దేవతాయైనమః సింహాసనం సమర్పయామి అని అక్షతలు తీసుకొని అమ్మవారి ముందు వేయండి.

3. పాద్యం

మంత్రం : అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాద ప్రబోధినీం
శ్రియందేవీ ముపాహ్వయే శ్రీర్మాదేవీ జుషతాం॥

శ్లో॥ అమూల్యరత్నపాత్రస్థం నిర్మలం జాహ్నవీజలమ్।
పాదప్రక్షాళనార్థాయ దుర్గే దేవి ప్రగృహ్యతామ్॥

ఓ దుర్గాదేవి అత్యంత విలువైన రత్నాలతో పొదగబడిన పాత్రలో, నీకోసం పవిత్ర గంగాజలాన్ని ఉంచాము. ఆ జలాన్ని నీ పాదాలు ప్రక్షాళన చేసుకోవటం కోసం వినియోగించుకో.

ఓం శ్రీదుర్గా దేవతాయైనమః పాదయోః పాద్యం సమర్పయామి అని ఉద్ధరిణతో నీళ్ళు తీసుకొని అమ్మవారి పాదాల మీద జల్లండి.

4. అర్ఘ్యం

మంత్రం : కాంసోస్మి తాం హిరణ్యప్రాకారా మార్ద్రాజ్వలంతీం తృప్తాం
తర్పయంతీం పద్మేస్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయే శ్రియం॥

శ్లో॥ పవిత్రం శంఖపాత్రస్థం దూర్వాపుష్పాక్షతాన్వితమ్।
స్వర్గమన్దాకినీతోయమర్ఘ్యం చణ్డి! గృహాణమే॥

ఓ చండీదేవీ, నీకోసం పవిత్రమైన శంఖపాత్రలో వుంచబడిన, దూర్వాంకురాలు, పూవులు, అక్షతలతో కూడిన, స్వర్గలోకపు గంగా జలాన్ని అర్ఘ్యంగా సమర్పిస్తున్నాను.

ఓం శ్రీదుర్గాదేవతాయైనమః అర్ఘ్యం సమర్పయామి అని అమ్మవారికి పంచపాత్రలోని నీళ్ళని ఉద్ధరిణతో తీసుకొని సమర్పించండి.

5. ఆచమనీయం

మంత్రం : చంద్రాం ప్రభాసాం యశసా జ్వలంతీం శ్రియంలోకే దేవజుష్టా ముదారాం
తాం పద్మినీమీం శరణమహం ప్రపద్యే అలక్ష్మీర్మే నశ్యతాం త్వాం వృణే॥

శ్లో॥ సువాసితం శీతతోయం కర్పూరాదిషు సంస్కృతమ్।
మయా నివేదితం భక్త్యా గృహ్యతాం శైలకన్యకే!॥

ఓం పర్వతరాజపుత్రీ, కర్పూరాది సుగంధ ద్రవ్యాలతో పరిశుద్ధం చేయబడిన చల్లని నీళ్ళని నీకు ఆచమనంగా సమర్పిస్తున్నాం అని ప్రార్థించండి.

ఓం శ్రీదుర్గాదేవతాయైనమః ఆచమనీయం సమర్పయామి అని దుర్గాదేవికి మంచినీటిని ఒక ఉద్ధరిణతో తీసుకొని సమర్పించండి.

6. స్నానం

మంత్రం : **ఆదిత్యవర్ణే తపసోధిజాతో వనస్పతి స్తవవృక్షోధ బిల్వః**
తస్యఫలాని తపసానుదంతు మాయాంతరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః

శ్లో॥ సుగన్ధాఽఽమలకీ స్నిగ్ధద్రవం మేతత్సుదుర్లభమ్ ।
సుపక్వం విష్ణుతైలం చ గృహ్యతాం పరమేశ్వరి ॥

ఓ పరమేశ్వరీ మంచి ఉసిరిపళ్ళతో, సుగంధ ద్రవ్యాలతో కూడిన గోరువెచ్చని నీళ్ళని, ఎక్కడా లభించనటువంటి మంచి విష్ణుతైలాన్ని నీకు స్నాన సామగ్రిగా అందిస్తున్నాను, వీటిని గ్రహించి నీవు ఆనందంగా స్నానమాచరించు.

ఓం శ్రీదుర్గాదేవతాయైనమః స్నానార్థం సుగంధద్రవ్యాం సమర్పయామి అని ఉద్ధరిణతో కొంచెం నీళ్ళు తీసుకొని అమ్మవారి మీద జల్లండి.

7. వస్త్రం

మంత్రం : **ఉపైతుమాన్దేవ సఖః కీర్తిశ్చ మణినా సహ**
ప్రాదుర్భూతో స్మిరాష్ట్రేస్మి న్కీర్తిమృద్ధి ందదాతుమే

శ్లో॥ అనన్తసూత్రప్రభవః ఈశ్వరేచ్ఛా వినిర్మితమ్ ।
జ్వలదగ్ని విశుద్ధం చ వసనం గృహ్యతాం శివే ॥

ఓ శివానీ ఈశ్వరుడి సంకల్పంతో వేలాది దారాలతో కూర్చి చక్కగా నేయబడినది, ప్రజ్వరిల్లుతున్న అగ్నిలాగా శుద్ధమైనది అయిన ఈ దివ్య వస్త్రాన్ని స్వీకరించు. **ఓం శ్రీదుర్గా దేవతాయైనమః వస్త్రం సమర్పయామి** అని నూతన వస్త్రాన్ని (చీరని రవికని) గాని, అక్షతలను గాని అమ్మవారికి సమర్పించండి.

8. అనులేపనం

మంత్రం : క్షుత్పిపాసామలాంజ్యేష్ఠా మలక్ష్మీం నాశయామ్యహం
అభూతి మసమృద్ధించ సర్వాన్నిర్ణుదమే గృహాత్॥

శ్లో॥ కస్తూరీకుంకుమోక్తం చ సుగన్ధిద్రుమచన్దనమ్ ।
సువాసితం జగన్మాతర్గృహ్యతామనులేపనమ్ ॥

ఓ పరాత్పరీ కస్తూరితో, కుంకుమతో కలిసిన పరిమళభరితమైన శ్రీచందనాన్ని నీకు అనులేపనంగా సమర్పిస్తున్నాను దయచేసి దీనిని గ్రహించు.

ఓం శ్రీదుర్గాదేవతాయై నమః అనులేపనం సమర్పయామి అని చందనాన్ని తీసుకుని అమ్మవారికి పూయండి.

9. గంధం

మంత్రం : గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీం
ఈశ్వరీగ్‌ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥

శ్లో॥ సుగన్ధమూలచూర్ణం చ సుగంధ ద్రవ సంయుతమ్ ।
సు పవిత్రం మంగళార్థం దేవి గంధం గృహాణమే ॥

ఓ జగన్మాతా వివిధ వృక్షాల వేర్లచూర్ణాలని మంచి గంధపు నీళ్ళతో కలిపి సుగంధభరితమైన గంధంగా నీకు అందిస్తున్నాం దయచేసి స్వీకరించు.

ఓం శ్రీదుర్గాదేవతాయై నమః శ్రీ గంధం సమర్పయామి అని అమ్మవారికి గంధాన్ని నీళ్ళతో తడిపి కొంచెం పూయండి.

10. మధుపర్కం

మాధ్వీకం రత్నపాత్రస్థం సుపవిత్రం సుమఙ్గలమ్ ।
మధుపర్కం మహాదేవి గృహ్యతాం ప్రీతిపూర్వకమ్ ॥

ఓ దుర్గమ్మా నీకోసం పరమపవిత్రమైన మంగళప్రదమైన మధుపర్కాన్ని రత్నపాత్రలో ఉంచి సమర్పిస్తున్నాం స్వీకరించు.

ఓం శ్రీదుర్గాదేవతాయైనమః మధుపర్కం సమర్పయామి అని అమ్మవారికి మధుపర్కాన్ని ఒక పాత్రలో వుంచి సమర్పించండి.

11. ఆభరణాలు

అమూల్యరత్నసారైశ్చ ఖచితం చేశ్వరేచ్ఛయా।
సర్వాఙ్గశోభనకరం భూషణం దేవి గృహ్యతామ్॥

ఓ దేవీ, అమూల్యమైన రత్నాలతో, పొదగబడి, నీదివ్య దేహాన్నంతా ప్రకాశవంతం చేసేలా, నీకు స్వర్ణాభరణాల్ని సమర్పిస్తున్నాం.

ఓం శ్రీ దుర్గాదేవతాయై నమః రత్నాభరణాని సమర్పయామి అని దుర్గాదేవిని వివిధ ఆభరణాలతో అలంకరించండి లేదా అక్షతలు సమర్పించండి.

12. పుష్పం

మంత్రం : మనసః కామమాకూతిం వాచస్సత్యమశీమహి
పశూనాగ్ం రూపమన్నస్య మయిశ్రీః శ్రయతాంయాశః ॥

శ్లో॥ సుగన్ధిపుష్పశ్రేష్ఠం చ పారిజాత తరూద్భవమ్ ।
నానాపుష్పాదిమాల్యాని గృహ్యతాం జగదమ్బికే ॥

ఓ జగదంబా నిన్ను అలంకరించటం కోసం ఒక పూలదండగా కూర్చిన పారిజాత, మాలతీ పుష్పాలని నీకు సభక్తికంగా సమర్పిస్తున్నాము.


ఓం శ్రీదుర్గాదేవతాయైనమః నానావిధ పరిమళ పుష్పాన్ సమర్పయామి అని పూలతో, ఎర్రని అక్షతలతో అమ్మవారిని దుర్గా అష్టోత్తర శతనామావళితోగాని, సహస్రనామావళితో గాని పూజించండి.

ఓం శ్రీ దుర్గాదేవ్యై నమః పుష్పైః పూజయామి

అథాంగపూజ

ఓం ఉమాయై నమః	పాదౌ పూజయామి
ఓం పార్వత్యై నమః	గుల్ఫౌ పూజయామి
ఓం జగన్మాత్రే నమః	జంఘే పూజయామి
ఓం సర్వమంగళాయై నమః	జానునీ పూజయామి
ఓం జగత్ప్రతిష్ఠాయై నమః	ఊరూం పూజయామి
ఓం మూలప్రకృతయే నమః	కటిం పూజయామి
ఓం శివాయై నమః	నాభిం పూజయామి
ఓం అంబికాయై నమః	ఉదరం పూజయామి

ఓం అన్నపూర్ణాయై నమః	హృదయం పూజయామి
ఓం కంబుకంఠ్యై నమః	కంఠం పూజయామి
ఓం వరప్రదాయై నమః	ముఖం పూజయామి
ఓం శివ సుందర్యై నమః	కర్ణద్వయం పూజయామి
ఓం సుస్వరూపాయై నమః	నాసికాద్వయం పూజయామి
ఓం రుద్రాణ్యై నమః	లలాటం పూజయామి
ఓం సర్వేశ్వర్యై నమః	శిరః పూజయామి
శ్రీ దుర్గాదేవ్యై నమః	సర్వాంగాణి పూజయామి





శ్రీ దుర్గా అష్టోత్తర శతనామావళిః

ఓం దుర్గాయై నమః
ఓం శివాయై నమః
ఓం మహాలక్ష్మ్యై నమః
ఓం మహాగౌర్యై నమః
ఓం చండికాయై నమః
ఓం సర్వజ్ఞాయై నమః
ఓం సర్వలోకేశాయై నమః
ఓం సర్వకర్మఫలప్రదాయై నమః
ఓం సర్వతీర్థమయాయై నమః
ఓం పుణ్యాయై నమః 10
ఓం దేవయోనయే నమః
ఓం అయోనిజాయై నమః
ఓం భూమిజాయై నమః
ఓం నిర్గుణాయై నమః
ఓం ఆధారశక్త్యై నమః
ఓం అనీశ్వర్యై నమః
ఓం నిర్గుణాయై నమః
ఓం నిరహంకారాయై నమః
ఓం సర్వగర్వవిమర్దిన్యై నమః
ఓం సర్వలోకప్రియాయై నమః 20
ఓం వాణ్యై నమః
ఓం సర్వవిద్యాధిదేవతాయై నమః
ఓం పార్వత్యై నమః
ఓం దేవమాత్రే నమః
ఓం వనీశాయై నమః
ఓం వింధ్యవాసిన్యై నమః
ఓం తేజోవత్యై నమః
ఓం మహామాత్రే నమః
ఓం కోటిసూర్యసమప్రభాయై నమః
ఓం దేవతాయై నమః 30
ఓం వహ్నిరూపాయై నమః
ఓం సతేజసే నమః
ఓం వర్ణరూపిణ్యై నమః
ఓం గుణాశ్రయాయై నమః
ఓం గుణమధ్యాయై నమః
ఓం గుణత్రయవివర్జితాయై నమః
ఓం కర్మజ్ఞానప్రదాయై నమః
ఓం కాంతాయై నమః
ఓం సర్వసంహారకారిణ్యై నమః
ఓం ధర్మజ్ఞానాయై నమః 40
ఓం ధర్మనిష్ఠాయై నమః
ఓం సర్వకర్మవివర్జితాయై నమః
ఓం కామాక్ష్యై నమః
ఓం కామసంహంర్త్యై నమః
ఓం కామక్రోధవివర్జితాయై నమః
ఓం శాంకర్యై నమః
ఓం శాంభవ్యై నమః
ఓం శాంతాయై నమః
ఓం చంద్రసూర్యాగ్నిలోచనాయై నమః
ఓం సుజయాయై నమః 50
ఓం జయ భూమిష్ఠాయై నమః
ఓం జాహ్నవ్యై నమః
ఓం జనపూజితాయై నమః
ఓం శాస్త్రాయై నమః
ఓం శాస్త్రమయాయై నమః
ఓం నిత్యాయై నమః

ఓం శుభాయై నమః
ఓం చంద్రార్థమస్తకాయై నమః
ఓం భారత్యై నమః
ఓం భ్రామర్యై నమః 60
ఓం కల్పాయై నమః
ఓం కరాళ్యై నమః
ఓం కృష్ణపింగళాయై నమః
ఓం బ్రాహ్మ్యై నమః
ఓం నారాయణ్యై నమః
ఓం రౌద్ర్యై నమః
ఓం చంద్రామృతపరివృతాయై నమః
ఓం జ్యేష్ఠాయై నమః
ఓం ఇందిరాయై నమః
ఓం మహామాయాయై నమః 70
ఓం జగత్సృష్ట్యధికారిణ్యై నమః
ఓం బ్రహ్మాండకోటిసంస్థానాయై నమః
ఓం కామిన్యై నమః
ఓం కమలాలయాయై నమః
ఓం కాత్యాయన్యై నమః
ఓం కాలాతీతాయై నమః
ఓం కాలసంహారకారిణ్యై నమః
ఓం యోగనిష్ఠాయై నమః
ఓం యోగగమ్యాయై నమః
ఓం యోగధ్యేయాయై నమః 80
ఓం తపస్విన్యై నమః
ఓం జ్ఞానరూపాయై నమః
ఓం నిరాకారాయై నమః
ఓం భక్తాభీష్టఫలప్రదాయై నమః
ఓం భూతాత్మికాయై నమః
ఓం భూతమాత్రే నమః
ఓం భూతేశాయై నమః
ఓం భూతధారిణ్యై నమః
ఓం స్వధానారీమధ్యగతాయై నమః
ఓం షడాధారాధివర్ధిన్యై నమః 90
ఓం మోహితాయై నమః
ఓం అంశుభవాయై నమః
ఓం శుభ్రాయై నమః
ఓం సూక్ష్మాయై నమః
ఓం మాత్రాయై నమః
ఓం నిరాలసాయై నమః
ఓం నిమ్నగాయై నమః
ఓం నీలసంకాశాయై నమః
ఓం నిత్యానందాయై నమః
ఓం హరాయై నమః 100
ఓం పరాయై నమః
ఓం సర్వజ్ఞానప్రదాయై నమః
ఓం ఆనందాయై నమః
ఓం సత్యాయై నమః
ఓం దుర్లభరూపిణ్యై నమః
ఓం సరస్వత్యై నమః
ఓం సర్వగతాయై నమః
ఓం సర్వాభీష్టప్రదాయిన్యై నమః 108

శ్రీ దుర్గా దేవ్యై నమః నానావిధ పరిమళపుష్పాక్షతాన్ సమర్పయామి
అష్టోత్తరశతనామపూజాం సమర్పయామి

13. ధూపం

మంత్రం కర్దమేన ప్రజాభూతామయి సంభవకర్దమ
శ్రియం వాసయమేకులే మాతరం పద్మమాలినీమ్ ॥

శ్లో॥ తరునిర్యాసచూర్ణం చ గన్ధవస్తు సమన్వితమ్ ।
హుతాశనశిఖాశుద్ధం ధూపం భో దేవి గృహ్యతామ్ ॥

ఓ దుర్గామాతా మంచిచెట్టువేర్ల చూర్ణాన్ని, అగరుచందనంవంటి సుగంధ ద్రవ్యాలతో కలిపి, ఆ పొడిని నిప్పుకణికలమీద జల్లి నీకు పరిమళభరితమైన ధూపాన్ని సమర్పిస్తున్నాం.

ఓం శ్రీ దుర్గాదేవతాయైనమః ధూపం సమర్పయామి అని అమ్మవారి ముందు ధూపం వేయండి.

14. దీపం

మంత్రం : ఆపస్స్ర జంతుస్నిగ్ధాని, చిక్లీత వసమేగృహే
నిచ దేవీం మాతరం శ్రియం వాసయమేకులే॥

శ్లో॥ దివ్యరత్న విశేషం చ సాన్ద్రధ్వాన్త నివారకమ్ ।
సుపవిత్రం ప్రదీపం చ గృహ్యతాం పరమేశ్వరి ॥

ఓ పరమేశ్వరీ, ఘోరమైన అజ్ఞానమనే అంధకారాన్ని పోగొట్టి వెలుగుని ప్రసాదించే, పరమపవిత్రమైన ఈ రత్నదీపాన్ని నీకు సమర్పిస్తున్నాం.

ఓం శ్రీదుర్గాదేవతాయైనమః దీపం సమర్పయామి అని ఒక ప్రమిదలో అమ్మవారి ముందు దీపం వెలిగించండి.

15. నైవేద్యం

మంత్రం : ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం, పింగళాం పద్మమాలినీం
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ॥

శ్లో॥ దివ్యం సిద్ధాన్నం పరమాన్నం పిష్టకం పాయసాదికమ్ ।
మృష్టాన్నం లడ్డూకఫలం నైవేద్యం గృహ్యతాం శివే! ॥

ఓ శివానీదేవీ, దివ్యమైన సిద్ధాన్నాలు (పులిహోర, దధ్యోదనం, కట్టెపొంగలి, చక్రపొంగలి వంటివి) పిష్టకాలు (పిండితో చేసిన పదార్థాలు చక్రాలు, జంతికలు, అప్పడాలు, వడియాలు, బూరెలు, గారెలు లాంటివి) పాయసాలు, లడ్డులు, ఇంకా ఇతర ఆహారపదార్థాలు, వివిధ రకాల ఫలాలు నీకు నైవేద్యంగా తీసుకొచ్చాము. వీటిని దయచేసి స్వీకరించవలసిందిగా కోరుతున్నాం.

ఓం శ్రీదుర్గాదేవతాయైనమః నైవేద్యం సమర్పయామి

అని చెబుతూ మధురమైన పదార్థాలనన్నింటినీ అమ్మవారి ముందు వుంచి ఉద్ధరిణతో నీళ్ళు తీసుకొని ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా అని చెప్పి నివేదన చెయ్యండి.

16. తాంబూలం

మంత్రం : ఆర్ద్రాం యఃకరిణీం యష్టిం, సువర్ణాం హేమమాలినీం
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం, జాతవేదో మమావహ॥

శ్లో॥ గువాకపర్ణచూర్ణం చ కర్పూరాదిసువాసితమ్ ।
సర్వభోగవరం రమ్యం తామ్బూలం దేవి గృహ్యతామ్ ॥

ఓ జగన్మాతా పరమశ్రేష్ఠమైన వక్కలు, మంచి తమలపాకులు, సున్నం, ఇతర సుగంధద్రవ్యాలు కలిసిన ఈ దివ్య తాంబూలాన్ని నీకందిస్తున్నాం.

ఓం శ్రీదుర్గాదేవతాయైనమః తాంబూలం సమర్పయామి అని అమ్మవారికి సుగంధద్రవ్యాలు వేసిన తాంబూలాన్ని సమర్పించండి.

17. నీరాజనమ్

మంత్రం : తా మ్మ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీం యస్యాం హిరణ్యం
ప్రభూతంగావో దాస్యోశ్వాన్ విందేయం పురుషానహమ్॥

శ్లో॥ కదళీగర్భ సంభూతం కర్పూరం తు ప్రదీపితమ్ ।
ఆరార్తికమహం కుర్వే పశ్యమాం వరదా భవ ॥

ఓ దుర్గామాతా దివ్యమైన కర్పూర నీరాజనాన్ని నీకు సమర్పిస్తున్నాను. దయచేసి దానిని స్వీకరించి మాకు శుభాలను ప్రసాదించు.

ఓం శ్రీ దుర్గాదేవతాయై నమః కర్పూర నీరాజనం సమర్పయామి అని అమ్మవారికి కర్పూరాన్ని వెలిగించి సమర్పించండి.

నీరాజనం తరువాత కొద్దిగా నీళ్లు ఉద్ధరిణతో తీసుకుని నీరాజనం పాత్రమీద చల్లాలి.

18. మంత్ర పుష్పమ్

మంత్రం : *యశ్శుచిః ప్రయతో భూత్వా జుహుయా దాజ్యమన్వహమ్*
శ్రియః పంచదశర్చంచ శ్రీకామ స్సతతం జపేత్

శ్లో॥ **పుష్పాంజలి గృహాణేదమిష్ట సౌభాగ్యదాయిని ।**
శృతి స్మృతిపురాణాది సర్వవిద్యా స్వరూపిణి ॥

వేదాల, స్మృతుల సకల పురాణాల, సకల విద్యల స్వరూపిణివైన ఓ దుర్గాదేవి నీకు దివ్యమైన పుష్పాలతో మంత్రపుష్పాన్ని సమర్పిస్తున్నాను.

ఓం శ్రీదుర్గాదేవతాయైనమః మంత్రపుష్పం సమర్పయామి అని అమ్మవారికి పూలు, అక్షతలతో మంత్రపుష్పాన్ని సమర్పించండి.

19. శయ్య

శ్లో॥ **రత్నసాగరాణాకీర్ణం దివ్యం పర్యఙ్క ముత్తమమ్।**
సూక్ష్మవస్త్రైశ్చ సంస్యూతం దేవీ తల్పం ప్రగృహ్యతామ్॥

ఓ దుర్గమ్మా నీవు చక్కగా పవళించడానికి, రత్నాలు కూర్చబడి మంచిపట్టు వస్త్రాలని పరచిన ఒక శయ్యని (మంచం) నీకు సమర్పిస్తున్నాం. నీవు హాయిగా ఈ శయ్యమీద శయనించు.

ఓం శ్రీదుర్గాయైనమః శయ్యాం సమర్పయామి అని ఒక ఉద్ధరిణతో నీళ్ళు అక్షతలు తీసుకొని అమ్మవారిముందు వదలండి.

20. ప్రదక్షిణం

ఇలా బ్రహ్మవైవర్త పురాణంలో చెప్పిన విధంగా ఈ షోడశోపచార పూజల్ని చేసిన తరువాత, ఒక్కసారి దుర్గాదేవికి నమస్కరించి ఈ శ్లోకాన్ని పఠిస్తూ మూడుసార్లు ప్రదక్షిణలు చేయండి.

శ్లో॥ యాని కాని చ పాపాని జన్మాంతరకృతాని చ ।
తాని తాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదేపదే ॥

శ్లో॥ అన్యథా శరణంనాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష పరమేశ్వరీ ॥

ఇలా మూడుసార్లు ఆత్మప్రదక్షిణ నమస్కారాలు చేసిన తరువాత మనం ఇప్పటిదాకా చేసిన, పూజలోగానీ, భక్తిలోగానీ, క్రియలోగానీ ఏదైనా తెలిసీ తెలియనిలోపాలు జరిగి వుండచ్చు. కాబట్టి, అలాంటి దోషాలనించి మనల్ని కాపాడమని మరోసారి ఈవిధంగా దుర్గమ్మని ప్రార్థించండి.

శ్లో॥ యస్యస్మృత్యా చ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే మహేశ్వరీమ్ ।

శ్లో॥ మంత్రహీనం, క్రియాహీనం, భక్తిహీనం మహేశ్వరి
యత్పూజితం మయాదేవీ పరిపూర్ణం తదస్తుతే ॥

అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచారపూజయా, భగవతీ శ్రీదుర్గాదేవతా సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు.

ఏతత్ఫలం శ్రీదుర్గాంబా దేవతార్పణమస్తు, తత్సత్ బ్రహ్మార్పణమస్తు అని కుడిచేతిలోకి నీళ్ళని తీసుకొని పాత్రలోకి వదిలిపెట్టండి. చివరికి, **"శ్రీదుర్గాంబ దేవతా ప్రసాదం శిరసా గృహ్ణామి"** అని చెప్పి అమ్మవారికి నమస్కరించటంతో దుర్గాదేవి షోడశోపచార పూజావిధానం పరిసమాప్తం అవుతుంది. ఇలా పూజ అయిన తరువాత అమ్మవారికి నివేదన చేసిన ప్రసాదాన్ని ముందుగా మీరు, మీ కుటుంబ సభ్యులు స్వీకరించి, ఆ తరువాత చుట్టు ప్రక్కల వాళ్ళకి కూడా పెట్టండి. మీకు వీలైతే నలుగురికీ భోజనాలు పెట్టుకోండి. అలాగే ముత్తైదువులకి చీర, రవిక, పసుపు, కుంకుమ ఇచ్చి వారి ఆశీర్వాదాన్ని కూడా పొందితే మంచిది. ఈ విధంగా దుర్గమ్మ భక్తులైన ప్రతిఒక్కరూ కుల వర్ణ విచక్షణ లేకుండా పురాణోక్తమైన ఈ పూజావిధానం ప్రకారం దుర్గాదేవిని శరన్నవరాత్రులలోనే కాక శుభప్రదమైన రోజుల్లో కూడా స్వయంగా పూజించుకొని తద్వారా ఆదేవి అనుగ్రహంతో ఆయురారోగ్య ఐశ్వర్యాల్ని పొందండి.

శ్రీ బాలా త్రిపురసుందరీ అష్టోత్తర శతనామావళి

ప్రతి నామమునకు ముందు "ఓం" అనియు, చివర "నమః"ను కలిపి చదువుకొనవలెను

ఓం కళ్యాణ్యై నమః
త్రిపురాయై
బాలాయై
మాయాయై
త్రిపురసుందర్యై
సుందర్యై
సౌభాగ్యవత్యై
క్లీంకార్యై
సర్వమంగళాయై
హ్రీంకార్యై 10
స్కందజనన్యై
పరాయై
పంచదశాక్షర్యై
త్రైలోక్యై
మోహనాధీశాయై
సర్వేశాయై
సర్వరూపిణ్యై
సర్వసంక్షోభిణ్యై
పూర్ణాయై
నవముద్రేశ్వర్యై 20
శివాయై
అనంగకుసుమాయై
ఖ్యాతాయై
అనంగాయై
భువనేశ్వర్యై
జప్యాయై
స్తవ్యాయై
శృత్యై
నిత్యాయై
నిత్యక్లిన్నాయై 30
అమృతోద్భవాయై
మోహిన్యై
పరమాయై
ఆనందదాయై
కామేశ్యై
తరుణాయై
కళాయై
కళావత్యై
భగవత్యై
పద్మరాగకిరీటిన్యై 40
సౌగంధిన్యై
సరిద్వేణ్యై
మంత్రిణ్యై
మంత్రరూపిణ్యై
తత్త్వత్రయ్యై
తత్త్వమయ్యై
సిద్ధాయై
త్రిపురవాసిన్యై
శ్రియై
మత్యై 50
మహాదేవ్యై
కౌళిన్యై
పరదేవతాయై
కైవల్యరేఖాయై
వశిన్యై
సర్వేశ్వర్యై
సర్వమాతృకాయై
విష్ణుస్వరూపిణ్యై
దేవమాత్రే
సర్వసంపత్ప్రదాయిన్యై 60
కింకర్యై
మాత్రే
గీర్వాణ్యై
సురాపానానుమోదిన్యై
ఆధారాయై
హితపత్నికాయై
స్వాధిష్ఠానసమాశ్రయాయై
అనాహతాబ్జనిలయాయై
మణిపూరసమాశ్రయాయై
ఆజ్ఞాయై 70
పద్మాసనాసీనాయై
విశుద్ధస్థల సంస్థితాయై
అష్టత్రింశత్కళామూర్త్యై
సుషుమ్నాయై
చారుమధ్యమాయై
యోగీశ్వర్యై
మునిధ్యేయాయై
పరబ్రహ్మస్వరూపిణ్యై
చతుర్భుజాయై
చంద్రచూడాయై 80
పురాణాగమరూపిణ్యై
ఓంకారాదయే
మహావిద్యాయై
మహాపంచప్రణవరూపిణ్యై
భూతేశ్వర్యై
భూతమయ్యై
పంచాశద్వర్ణరూపిణ్యై
షోడశన్యాసమహా భూషాయై
కామాక్ష్యై
దశమాతృకాయై 90
ఆధారశక్త్యై
తరుణ్యై
లక్ష్మ్యై
త్రిపురభైరవ్యై
శాంభవ్యై
సచ్చిదానందాయై
సచ్చిదానందరూపిణ్యై
మంగళదాయిన్యై
మాన్యాయై
సర్వమాంగళ్యకారిణ్యై 100
యోగలక్ష్మ్యై
భోగలక్ష్మ్యై
రాజ్యలక్ష్మ్యై
త్రికోణగాయై
సర్వసౌభాగ్య సంపన్నాయై
సర్వసంపత్తిదాయిన్యై
నవకోణ పురావాసాయై
బిందుత్రయ సమన్వితాయై 108

శ్రీ లలితా అష్టోత్తర శతనామావళి

ప్రతి నామమునకు ముందు "ఓం" అనియు, చివర "నమః"ను కలిపి చదువుకొనవలెను

ఓం శివాయై నమః
భవాన్యై
కళ్యాణ్యై
గౌర్యై
కాళ్యై
శివప్రియాయై
కాత్యాయిన్యై
మహాదేవ్యై
దుర్గార్యాయై
చండికాయై 10
భవాయై
చంద్రచూడాయై
చంద్రముఖ్యై
చంద్రమండలవాసిన్యై
చంద్రహాసకరాయై
చంద్రహాసిన్యై
చంద్రకోటిభాయై
చిద్రూపాయై
చిత్కళాయై
నిత్యాయై 20
నిర్మలాయై
నిష్కళాయై
కళాయై
భవ్యాయై
భవప్రియాయై
భవ్యరూపిణ్యై
కులభాషిణ్యై
కవిప్రియాయై
కామకళాయై
కామదాయై 30
కామరూపిణ్యై
కారుణ్యసాగరాయై
కాళ్యై
సంసారార్ణవతారికాయై
దూర్వాభాయై
దుష్టభయదాయై
దుర్జయాయై
దురితపహాయై
లలితాయై
రాజ్యదాయై 40
సిద్ధాయై
సిద్ధిదాయిన్యై
శర్మదాయై
శాంత్యై
అవ్యక్తదాయై
శంఖకుండల మంత్రాయై
శారదాయై
శాంకర్యై
సాధ్వ్యై 50
శ్యామలాయై
కోమలాకృత్యై
పుష్టిణ్యై
పుష్పబాణాభాయై
కమలాయై
కమలాసనాయై
పంచబాణస్తుతాయై
పంచవర్ణ రూపిణ్యై
సరస్వత్యై
పంచమ్యై 60
పరమాయై
లక్ష్యై
పావన్యై
పాపహారిణ్యై
సర్వజ్ఞాయై
వృషభారూఢాయై
సర్వలోకైక శంకర్యై
సర్వస్వతంత్రాయై
సర్వేశ్యై
సర్వమంగళకారిణ్యై 70
నిరవద్యాయై
నీరదాభాయై
నిర్మలాయై
నిశ్చయాత్మికాయై
నిర్మదాయై
నియతాచారాయై
నిష్కామాయై
నిగమాలయాయై
అనాదిబోధాయై
బ్రహ్మణ్యై 80
కౌమార్యై
గురురూపిణ్యై
వైష్ణవ్యై
సమయాచారాయై
కౌళిన్యై
కులదేవతాయై
సామగాన ప్రియాయై
సర్వవేద రూపాయై
సరస్వత్యై
అంతర్యాగ ప్రియనందాయై 90
బహిర్యాగ పరార్చితాయై
వీణాగాన రసానందాయై
అర్ధోన్మీలితలోచనాయై
దివ్యచందన దిగ్ధాంగ్యై
సర్వసామ్రాజ్యరూపిణ్యై
తరంగీకృత సాపాంగా వీక్షారక్షిత సజ్జనాయై
సుధాపాన సముద్వేలాయై
హేలామోహిత ధూర్జట్యై
మతంగముని సంపూజ్యాయై
మతంగకులభూషణాయై 100
మకుటాంగదమంజీరాయై
మేఖలాదామ భూషితాయై
ఊర్మికా కింకిణీ రత్న కంకణాది పరివృతాయై
మల్లికామాలతీ కుందా మందారాంచిత మస్తకాయై
తాంబూల కబళో దంచత్ కపోల తలశోభిన్యై
త్రిమూర్తి రూపాయై
త్రైలోక్యమోహనతనుప్రభాయై
శ్రీమత్చక్రాదినగరీసామ్రాజ్య శ్రీ స్వరూపిణ్యై 108

శ్రీ గాయత్రీ అష్టోత్తర శతనామావళి

ప్రతి నామమునకు ముందు "ఓం" అనియు, చివర "నమః"ను కలిపి చదువుకొనవలెను

ఓం శ్రీ గాయత్ర్యై నమః
జగన్మాత్రే
పరబ్రహ్మస్వరూపిణ్యై
పరమార్థప్రదాయై
జప్యాయై
బ్రహ్మతేజోవివర్ధిన్యై
బ్రహ్మాస్త్ర రూపిణ్యై
భవ్యాయై
త్రికాలధ్యేయరూపిణ్యై
త్రిమూర్తిరూపాయై 10
సర్వజ్ఞాయై
వేదమాత్రే
మనోన్మన్యై
బాలికాయై
తరుణ్యై
వృద్ధాయై
సూర్యమండలవాసిన్యై
మందేహదానవధ్వంసకారిణ్యై
సర్వకారణాయై
హంసారూఢాయై 20
వృషారూఢాయై
గరుడారోహిణ్యై
శుభాయై షట్కుక్ష్యై
త్రిపదాయ
శుద్ధాయై
పంచశీర్షాయై
త్రిలోచనాయై
త్రివేదరూపాయై
త్రివిధాయై 30
త్రివర్గఫలదాయిన్యై
దశహస్తాయై
చంద్రవర్ణాయై
విశ్వామిత్రవరప్రదాయై
దశాయుధధరాయై
నిత్యాయై
సంతుష్టాయై
బ్రహ్మపూజితాయై
ఆదిశక్త్యై
మహావిద్యాయై 40
సుషుమ్నాఖ్యాయై
సరస్వత్యై
చతుర్వింశత్యక్షరాఢ్యాయై
సావిత్ర్యై
సత్యవత్సలాయై
సంధ్యాయై
రాత్ర్యై
ప్రభాతాఖ్యాయై
సాంఖ్యాయనకులోద్భవాయై
సర్వేశ్వర్యై 50
సర్వవిద్యాయై
సర్వమంత్రాద్యై
అవ్యయాయై
శుద్ధవస్త్రాయై
శుద్ధవిద్యాయై
శుక్లమాల్యానులేపనాయై
సురసింధుసమాయై
సౌమ్యాయై
బ్రహ్మలోకనివాసిన్యై
ప్రణవప్రతిపాద్యార్థాయై 60
ప్రణతోద్ధరణక్షమాయై
జలాంజలిసుసంతుష్టాయై
జలగర్భాయై
జలప్రియాయై
స్వాహాయై
స్వధాయై
సుధాసంస్థాయై
శ్రౌషడ్వౌ షడ్వషట్క్రియాయై
సురభ్యై
షోడశకలాయై 70
మునిబృందనిషేవితాయై
యజ్ఞప్రియాయై
యజ్ఞమూర్త్యై
స్రుక్స్రువాజ్యస్వరూపిణ్యై
అక్షమాలాధరాయై
అక్షమాలాసంస్థాయై
అక్షరాకృత్యై
మధుచ్ఛంద ఋషి ప్రీతాయై
స్వచ్ఛందాయై
ఛందసాంనిధ్యై 80
అంగుళీపర్వసంస్థానాయై
చతుర్వింశతిముద్రికాయై
బ్రహ్మమూర్త్యై
రుద్రశిఖాయై
సహస్రపరమాయై
అంబికాయై
విష్ణుహృదయాయై
అగ్నిముఖ్యై
శత్రుమధ్యాయై
శతావరాయై 90
సహస్రదళపద్మస్థాయై
హంసరూపాయై
నిరంజనాయై
చరాచరస్థాయై
చతురాయై
సూర్యకోటిసమప్రభాయై
పంచవర్ణముఖ్యై
ధాత్ర్యై
చంద్రకోటిశుచిస్మితాయై
మహామాయాయై 100
విచిత్రాంగ్యై
మాయాబీజనివాసిన్యై
సర్వయంత్రాత్మికాయై
సర్వతంత్రరూపాయై
జగద్ధితాయై
మర్యాదాపాలికాయై
మాన్యాయై
మహామంత్రఫలప్రదాయై 108

శ్రీ అన్నపూర్ణా అష్టోత్తర శతనామావళి

ప్రతి నామమునకు ముందు "ఓం" అనియు, చివర "నమః"ను కలిపి చదువుకొనవలెను

ఓం అన్నపూర్ణాయై నమః
శివాయై
దేవ్యై
భీమాయై
పుష్ట్యై
సరస్వత్యై
సర్వజ్ఞాయై
పార్వత్యై
దుర్గాయై
శర్వాణ్యై 10
శివవల్లభాయై
వేదవేద్యాయై
మహావిద్యాయై
విద్యాయై
ధాత్ర్యై
విశారదాయై
కుమార్యై
త్రిపురాయై
బాలాయై
లక్ష్మ్యై 20
శ్రియై
భయహారిణ్యై
భవాన్యై
విష్ణుజనన్యై
బ్రహ్మాదిజనన్యై
గణేశజనన్యై
శక్త్యై
కుమారజనన్యై
శుభాయై
భోగప్రదాయై 30
భగవత్యై
భక్తాభీష్టప్రదాయిన్యై
భవరోగహరాయై
భవ్యాయై
శుభ్రాయై
పరమమంగళాయై

భవాన్యై
చంచలాయై
గౌర్యై
చారుచంద్రకళాధరాయై 40
విశాలాక్ష్యై
విశ్వమాత్రే
విశ్వవంద్యాయై
విలాసిన్యై
ఆర్యాయై
కల్యాణనిలయాయై
రుద్రాణ్యై
కమలాసనాయై
శుభప్రదాయై
శుభావర్తాయై 50
వృత్తపీనపయోధరాయై
అంబాయై
సంహారమథిన్యై
మృడాన్యై
సర్వమంగళాయై
విష్ణుసంసేవితాయై
సిద్ధాయై
బ్రహ్మణ్యై
సురసేవితాయై 60
పరమానందదాయై
శాంత్యై
పరమానందరూపిణ్యై
పరమానందజనన్యై
పరానంద ప్రదాయిన్యై
పరోపకారనిరతాయై
పరమాయై
భక్తవత్సలాయై
పూర్ణచంద్రాభవదనాయై
పూర్ణచంద్రనిభాంశుకాయై 70
శుభలక్షణ సంపన్నాయై
శుభానందదాయై
గుణార్ణదాయై

శుభసౌభాగ్యనిలయాయై
శుభదాయై
రతిప్రియాయై
చండికాయై
చండమథన్యై
చండదర్పనివారిణ్యై
మార్తాండనయనాయై 80
సాధ్వ్యై
చంద్రాగ్నినయనాయై
సత్యై
పుండరీక హరాయై
పూర్ణాయై
పుణ్యదాయై
పుణ్యరూపిణ్యై
మాయాతీతాయై
శ్రేష్ఠమాయాయై
శ్రేష్ఠధర్మాత్మవందితాయై 90
అసృష్ట్యై
సంగరహితాయై
సృష్టిహేతుకవర్ధిన్యై
వృషారూఢాయై
శూలహస్తాయై
స్థితిసంహారకారిణ్యై
మందస్మితాయై
స్కందమాత్రే
శుద్ధచిత్తాయై
మునిస్తుతాయై 100
మహాభగవత్యై
దక్షాయై
దక్షాధ్వరవినాశిన్యై
సర్వార్థధాత్ర్యై
సావిత్ర్యై
సదాశివకుటుంబిన్యై
నిత్యసుందర సర్వాంగ్యై
సచ్చిదానందలక్షణాయై 108

శ్రీ సరస్వతీ అష్టోత్తర శతనామావళి

దుర్గ మాగమదుర్జ్ఞేయా దుర్గమశ్రుతి సమ్మతా ॥ 16
దుర్గమశ్రుతి మాన్యాచ దుర్గమశ్రుతి పూజితా ।
దుర్గమశ్రుతిసుప్రీతా దుర్గమశ్రుతి హర్షదా ॥ 17
దుర్గమశ్రుతి సంస్థానా దుర్గమశ్రుతి మానితా ।
దుర్గమాచార సన్తుష్టా దుర్గమాచారతోషితా ॥ 18
దుర్గమాచారనిర్వృత్తా దుర్గమాచారపూజితా ।
దుర్గమాచారకలితా దుర్గమ స్థానదాయినీ ॥ 19
దుర్గమప్రేమనిరతా దుర్గమద్రవిణప్రదా ।
దుర్గమామ్బుజ మధ్యస్థా దుర్గమామ్బుజవాసినీ ॥ 20

దుర్గ నాడీమార్గరతిః దుర్గ నాడీప్రచారిణీ ।
దుర్గ నాడీపద్మరతా దుర్గ నాద్యమ్బుజస్థితా ॥ 21
దుర్గ నాడీగతాయాతా దుర్గ నాడీకృతాస్పదా ।
దుర్గ నాడీరతరతా దుర్గ నాడీశ సంస్తుతా ॥ 22
దుర్గ నాడీశక్రోడస్థా దుర్గ నాద్యుత్థితోత్సుకా ।
దుర్గ నాడ్యారోహణాచ దుర్గ నాడీనిషేవితా ॥ 23
దరిస్థానా - దరిస్థానవాసినీ దనుజాన్తకృత్ ।
దరీకృత తపస్యాచ దరీకృత హరార్చనా ॥ 24
దరీజాపి తదిష్టాచ దరీకృత రతిప్రియా ।
దరీకృత హరార్హా చ దరీక్రీడిత పుత్రికా ॥ 25
దరీసందర్శనరతా దరీరోదిత వృశ్చికా ।
దరీగుప్తి కౌతుకాఢ్యా దరీభ్రమణ తత్పరా ॥ 26
దనుజాన్తకరీ దీనా దనుసన్తాన దారిణీ ।
దనుజధ్వంసినీ దూనా దనుజేన్ద్ర వినాశినీ ॥ 27
దానవధ్వంసినీ దేవీ దానవానాంభయఙ్కరీ ।
దానవీ దానవారాధ్యా దానవేన్ద్ర వరప్రదా ॥ 28
దానవేన్ద్ర నిహన్త్రీచ దానవద్వేషిణీసతీ ।
దానవారి ప్రేమరతా దానవారి ప్రపూజితా ॥ 29
దానవారి కృతార్చాచ దానవారి విభూతిదా ।
దానవారి మహానన్దా దానవారి రతిప్రియా ॥ 30
దానవారి దానరతా దానవారి కృతాస్పదా ।
దానవారి స్తుతిరతా దానవారి స్మృతిప్రియా ॥ 31
దానవార్యాహారరతా దానవారి ప్రబోధినీ ।
దానవారి ధృతప్రేమీ దుఃఖ శోకవిమోచినీ ॥ 32
దుఃఖ హన్త్రీ దుఃఖదాత్రీ దుఃఖ నిర్మూలకారిణీ ।
దుఃఖ నిర్మూలనకరీ దుఃఖ దారిద్ర్యనాశినీ ॥ 33

దుఃఖహరా దుఃఖనాశా దుఃఖగ్రామాదురాసదా ।
దుఃఖహీనా దుఃఖదూరా ద్రవిణాచారదాయినీ ॥ 34
ద్రవిణోత్సర్గ సంతుష్టా ద్రవిణత్యాగతోషితా ।
ద్రవిణస్పర్శసన్తుష్టా ద్రవిణస్పర్శమానదా ॥ 35
ద్రవిణస్పర్శహర్షాఢ్యా ద్రవిణస్పర్శతుష్టిదా ।
ద్రవిణస్పర్శనకరీ ద్రవిణస్పర్శనాతురా ॥ 36
ద్రవిణస్పర్శనోత్సాహ ద్రవిణస్పర్శసాధితా ।
ద్రవిణస్పర్శనమతా ద్రవిణస్పర్శపుత్రికా ॥ 37
ద్రవిణస్పర్శరక్షిణీ ద్రవిణస్తోమదాయినీ ।
ద్రవిణాకర్షణకరీ ద్రవిణౌఘ విసర్జనీ ॥ 38
ద్రవిణాచలదానాఢ్యా ద్రవిణాచల వాసినీ ।
దీనమాతా దీనబన్ధు ర్దీనవిఘ్న వినాశినీ ॥ 39
దీనసేవ్యా దీనసిద్ధా దీనసాధ్యా దిగమ్బరీ ।
దీనగేహ కృతానన్దా దీనగేహ విలాసినీ ॥ 40
దీనభావప్రేమరతా దీనభావ వినోదినీ ।
దీనమానవచేతస్థా దీనమానవహర్షదా ॥ 41
దీనదైన్య విఘాతేచ్ఛుర్దీన ద్రవిణదాయినీ ।
దీనసాధన సన్తుష్టా దీనదర్శన దాయినీ ॥ 42
దీనపుత్రాదిదాత్రీచ దీనసమ్యగ్విధాయినీ ।
దత్తాత్రేయ ధ్యానరతా దత్తాత్రేయ ప్రపూజితా ॥ 43
దత్తాత్రేయర్షి సంసిద్ధా దత్తాత్రేయ విభావితా ।
దత్తాత్రేయ కృతార్హా చ దత్తాత్రేయ ప్రసాదితా ॥ 44
దత్తాత్రేయ హర్షదాత్రీ దత్తాత్రేయ సుఖప్రదా ।
దత్తాత్రేయ స్తుతాచైవ దత్తాత్రేయ సదానుతా ॥ 45
దత్తాత్రేయ ప్రేమరతా దత్తాత్రేయానుమానితా ।
దత్తాత్రేయ సముద్గీతా దత్తాత్రేయ కుటుమ్బినీ ॥ 46

దత్తాత్రేయ ప్రాణతుల్యా దత్తాత్రేయ శరీరిణీ ।
దత్తాత్రేయ కృతానన్దా దత్తాత్రేయాంశ సంభవా ॥ 47
దత్తాత్రేయ విభూతిస్థా దత్తాత్రేయానుసారిణీ ।
దత్తాత్రేయ గీతిరతా దత్తాత్రేయ ధనప్రదా ॥ 48
దత్తాత్రేయ దుఃఖహరా దత్తాత్రేయ వరప్రదా ।
దత్తాత్రేయ జ్ఞానదాత్రీ దత్తాత్రేయ భయాపహా ॥ 49
దేవకన్యా దేవమాన్యా దేవదుఃఖ వినాశినీ ।
దేవసిద్ధా దేవపూజ్యా దేవేజ్యా దేవవన్దితా ॥ 50
దేవమాన్యా దేవధన్యా దేవవిఘ్న వినాశినీ ।
దేవరమ్యా దేవరతా దేవకౌతుక తత్పరా ॥ 51
దేవక్రీడా దేవవ్రీడా దేవవైరి వినాశినీ ।
దేవకామా దేవరామా దేవద్విష వినాశినీ ॥ 52
దేవదేవ ప్రియా దేవీ దేవదానవ వన్దితా ।
దేవదేవరతానన్దా దేవదేవ వరోత్సుకా ॥ 53
దేవదేవ ప్రేమరతా దేవదేవ ప్రియంవదా ।
దేవదేవ ప్రాణతుల్యా దేవదేవనితమ్బినీ ॥ 54
దేవదేవ హృతమనా దేవదేవ సుఖావహా ।
దేవదేవ క్రోడరతా దేవదేవ సుఖప్రదా ॥ 55
దేవదేవ మహానన్దా దేవదేవ ప్రచుమ్బితా ।
దేవదేవోప భుక్తాచ దేవదేవాను సేవితా ॥ 56
దేవదేవ గతప్రాణా దేవదేవ గతాత్మికా ।
దేవదేవ హర్షదాత్రీ దేవదేవ సుఖప్రదా ॥ 57
దేవదేవ మహానన్దా దేవదేవ విలాసినీ ।
దేవదేవ ధర్మపత్నీ దేవదేవ మనోగతా ॥ 58
దేవదేవ వధూర్దేవ దేవదేవార్చనప్రియా ।
దేవదేవాఙ్గనిలయాదేవదేవాఙ్గ శాయినీ ॥ 59

దేవదేవాఙ్గసుఖినీ దేవదేవాఙ్గవాసినీ ।
దేవదేవాఙ్గభూషాచ దేవదేవాఙ్గభూషణా ॥ 60
దేవదేవ ప్రియకరీ దేవదేవాప్రియాన్తకృత్ ।
దేవదేవ ప్రియప్రాణా దేవదేవ ప్రియాత్మికా ॥ 61
దేవదేవార్చకప్రాణా దేవదేవార్చకప్రియా ।
దేవదేవర్చకోత్సాహా దేవదేవార్చకప్రియా ॥ 62
దేవదేవార్చకావిఘ్నా దేవదేవప్రసూరపి ।
దేవదేవస్య జననీ దేవదేవ విధాయినీ ॥ 63
దేవదేవస్య రమణీ దేవదేవ హృదాశ్రయా ।
దేవదేవేష్టదేవీచ దేవతాప విపాతినీ ॥ 64
దేవతాభావసన్తుష్టా దేవతాభావతోషితా ।
దేవతాభావవరదా దేవతాభావసిద్ధిదా ॥ 65
దేవతాభావసంసిద్ధా దేవతాభావసమ్భవా ।
దేవతాభావసుఖినీ దేవతాభావవన్దితా ॥ 66
దేవతాభావసుప్రీతా దేవతాభావహర్షదా ।
దేవతావిఘ్నహన్త్రీచ దేవతాద్విషనాశినీ ॥ 67
దేవతాపూజితపదా దేవతాప్రేమతోషితా ।
దేవతాగారనిలయా దేవతాసౌఖ్యదాయినీ ॥ 68
దేవతానిజభావాచ దేవతాహృతమానసా ।
దేవతాకృత పాదార్చా దేవతాహృత భక్తికా ॥ 69
దేవతాగర్వమధ్యస్థా దేవతా దేవతాతనుః ।
దుం దుర్గాయైనమోనామ్నీ దుం ఫట్ మంత్రస్వరూపిణీ ॥ 70
దూం నమో మన్త్రరూపా చ దూం నమో మూర్తికాత్మికా ।
దూరదర్శిప్రియా దుష్టా దుష్టభూతనిషేవితా ॥ 71
దూరదర్శిప్రేమరతా దూరదర్శిప్రియంవదా ।
దూరదర్శిసిద్ధిదాత్రీ దూరదర్శిప్రతోషితా ॥ 72

దూరదర్శికణ్ఠసంస్థా దూరదర్శిప్రహర్షితా ।
దూరదర్శిగృహీతార్చా దూరదర్శిప్రతర్పితా ॥ 73
దూరదర్శిప్రాణతుల్యా దూరదర్శిసుఖప్రదా ।
దూరదర్శిభ్రాన్తిహరా దూరదర్శిహృదాస్పదా ॥ 74
దూరదర్శ్యరివిద్భావా దీర్ఘదర్శిప్రమోదినీ ।
దీర్ఘదర్శిప్రాణతుల్యా దీర్ఘదర్శివరప్రదా ॥ 75
దీర్ఘదర్శిహర్ష దాత్రీ దీర్ఘదర్శిప్రహర్షితా ।
దర్ఘీదర్శిమహానన్దా దీర్ఘదర్శిగృహాలయా ॥ 76
దీర్ఘదర్శిగృహీతార్చా దీర్ఘదర్శిహృతార్హణా ।
దయాదానవతీ దాత్రీ దయాలుర్దీనవత్సలా ॥ 77
దయార్ద్రాచ దయాశీలా దయాఢ్యాచ దయాత్మికా ।
దయామ్బుధి ర్దయాసారా దయాసాగర పారగా ॥ 78
దయాసిన్ధు ర్దయాభారా దయావత్కరుణాకరీ ।
దయావద్వత్సలా దేవీ దయాదానరతా సదా ॥ 79
దయావద్భక్తిసుఖినీ దయావత్పరితోషితా ।
దయావత్స్నేహనిరతా దయావత్ప్రతిపాదితా ॥ 80
దయావత్ప్రాణకర్త్రీచ దయావన్ముక్తిదాయినీ ।
దయావద్భావ సన్తుష్టా దయావత్పరితోషితా ॥ 81
దయావత్తారణపరా దయావత్సిద్ధిదాయినీ ।
ధయావత్పుత్రవద్భావా దయావత్పుత్రరూపిణీ ॥ 82
దయావద్దేహినిలయా దయాబన్ధుర్దయాశ్రయా ।
దయాళు వాత్సల్యకరీ దయాళు సిద్ధిదాయినీ ॥ 83
దయాళు శరణాసక్తా దయాళుర్దేహమన్దిరా ।
దయాళు భక్తిబావస్థా దయాళు ప్రాణరూపిణీ ॥ 84
దయాళు సుఖదా దమ్భా దయాళు ప్రేమవర్షిణీ ।
దయాళువశగా దీర్ఘా దీర్ఘాఙ్గీ దీర్ఘలోచనా ॥ 85

దీర్ఘనేత్రా దీర్ఘచక్షుర్దీర్ఘ బాహు లతాత్మికా ।
దీర్ఘ కేశీ దీర్ఘముఖీ దీర్ఘఘోణాచ దారుణా ॥ 86
దారుణాసురహన్త్రీ చ దారుణా సురదారిణీ ।
దారుణాహవకర్త్రీ చ దారుణాహవహర్షితా ॥ 87
దారుణాహవహోమాఢ్యా దారుణాచల వాసినీ ।
దారుణాచారనిరతా దారుణోత్సవ హర్షితా ॥ 88
దారుణోద్యత రూపా చ దారుణారి నివారిణీ ।
దారుణేక్షణ సంయుక్తా దోశ్చతుష్క విరాజితా ॥ 89
దశదోష్కా దశభుజా దశబాహు విరాజితా ।
దశాస్త్రదారిణీ దేవీ దశదిక్ఖ్యాత విక్రమా ॥ 90
దశరథార్చితపదా దాశరథి ప్రియాసదా ।
దాశరథి ప్రేమతుష్టా దాశరథి రతిప్రియా ॥ 91
దాశరథి ప్రియకరీదాశరథి ప్రియంవదా ।
దాశరథీష్టసన్దాత్రీ దాశరథీష్టదేవతా ॥ 92
దాశరథి ద్వేషినాశా దాశరథ్యానుకూల్యదా ।
దాశరథి ప్రియతమా దాశరథి ప్రపూజితా ॥ 93
దశాననారి సమ్పూజ్యా దశాననారి దేవతా ।
దశాననారి ప్రమదా దశాననారి జన్మభూః ॥ 94
దశాననారి రతిదా దశాననారి సేవితా ।
దశాననారి సుఖదా దశాననారి వైరిహృత్ ॥ 95
దశాననారీష్టదేవీ దశగ్రీవారివన్దితా ।
దశగ్రీవారి జననీ దశగ్రీవారిభావినీ ॥ 96
దశగ్రీవారి సహితా దశగ్రీవసభాజితా ।
దశగ్రీవారి రమణీ దశగ్రీవవధూరపి ॥ 97
దశగ్రీవనాశకర్త్రీ దశగ్రీవ వరప్రదా ।
దశగ్రీవ పురస్థా చ దశగ్రీవ వధోత్సుకా ॥ 98

దశగ్రీవ ప్రీతిదాత్రీ దశగ్రీవవినాశినీ ।
దశగ్రీవాహవకరీ దశగ్రీవానపాయినీ ॥ 99
దశగ్రీవా ప్రియాపన్నా దశగ్రీవాహృతా తథా ।
దశగ్రీవా హితకరీ దశగ్రీవేశ్వరప్రియా ॥ 100
దశగ్రీవేశ్వరప్రాణా దశగ్రీవవరప్రదా ।
దశగ్రీవేశ్వరరతా దశవర్షీయ కన్యకా ॥ 101
దశవర్షీయ బాలా చ దశవర్షీయ వాసినీ ।
దశ పాపహరా దమ్యా దశహస్త విభూషితా ॥ 102
దశశస్త్రలసద్దోష్కా దశదిక్పాలవన్దితా ।
దశావతార రూపా చ దశావతార రూపిణీ ॥ 103
దశవిద్యాభిన్న దేవీ దశప్రాణ స్వరూపిణీ ।
దశవిద్యా స్వరూపా చ దశవిద్యామయా తథా ॥ 104
దృక్స్వరూపా దృక్ప్రదాత్రీ ద్రుగ్రూపాదృక్ప్రకాశినీ ।
దిగన్తరా దిగన్తస్థా దిగమ్బర విలాసినీ ॥ 105
దిగమ్బర సమాజస్థా దిగమ్బర ప్రపూజితా ।
దిగమ్బర సహచరీ దిగమ్బర కృతాస్పదా ॥ 106
దిగమ్బర హృతాచిత్తా దిగమ్బర కథాప్రియా ।
దిగమ్బర గుణరతా దిగమ్బర స్వరూపిణీ ॥ 107
దిగమ్బర శిరోధార్యా దిగమ్బర హృతాశ్రయా ।
దిగమ్బర ప్రేమరతా దిగమ్బర రతాతురా ॥ 108
దిగమ్బరీ స్వరూపాచ దిగమ్బరీ గణార్చితా ।
దిగమ్బరీ గణప్రాణా దిగమ్బరీ గణప్రియా ॥ 109
దిగమ్బరీ గణారాధ్యా దిగమ్బర గణేశ్వరీ ।
దిగమ్బర గణస్పర్శా మదిరాపానవిహ్వలా ॥ 110
దిగమ్బరీ కోటివృతా దిగమ్బరీ గణావృతా ।
దురన్తా దుష్కృతిహరాదుర్ధ్యేయా దురతిక్రమా ॥ 111

దురన్త దానవద్వేష్ఠీ దురన్త దనుజాన్తకృత్ ।
దురన్తపాపహన్త్రీ చ దస్రనిస్తారకారిణీ ॥ 112
దస్రమానస సంస్థానా దస్రజ్ఞాన వివర్ధినీ ।
దస్రసమ్భోగజననీ దస్రసమ్భోగ దాయినీ ॥ 113
దస్రసమ్భోగ భవనా దస్రవిద్యా విధాయినీ ।
దస్రోద్వేగహరా దస్రజననీ దస్రసున్దరీ ॥ 114
దస్రభక్తివిధాజ్ఞానా దస్రద్విష్ట వినాశినీ ।
దస్రాపకారదమనీ దస్ర సిద్ధివిధాయినీ ॥ 115
దస్రతారా రాధితాచ దస్రమాతృ ప్రపూజితా ।
దస్రదైన్య హరాచైవ దస్రతాత నిషేవితా ॥ 116
దస్రపితృ శతజ్యోతిర్దస్ర కౌశలదాయినీ ।
దశశీర్షారి సహితా దశశీర్షారి కామినీ ॥ 117
దశశీర్షపురీదేవీ దశశీర్ష సభాజితా ।
దశశీర్షారి సుప్రీతా దశశీర్ష వధూప్రియా ॥ 118
దశశీర్ష శిరచ్ఛేత్రీ దశశీర్ష నితమ్బినీ ।
దశశీర్ష హరప్రాణా దశశీర్ష హరాత్మికా ॥ 119
దశశీర్ష హరారాధ్యా దశశీర్షారి వన్దితా ।
దశశీర్షారి సుఖదా దశశీర్షకపాలినీ ॥ 120
దశశీర్ష జ్ఞానదాత్రీ దశశీర్షారి దేహినీ ।
దశశీర్ష వధోపాత్త శ్రీరామచంద్ర రూపతా ॥ 121
దశశీర్ష రాష్ట్రదేవీ దశశీర్షారి సారిణీ ।
దశశీర్ష మాతృ తుష్టా దశశీర్ష వధూప్రియా ॥ 122
దశశీర్ష వధూప్రాణా దశశీర్ష వధూరతా ।
దైత్యగురురతాసాధ్వీ దైత్యగురు ప్రపూజితా ॥ 123
దైత్యగురూపదేష్టీ చ దైత్యగురునిషేవితా ।
దైత్యగురుగతప్రాణా దైత్యగురుతాప నాశినీ ॥ 124

దురన్త దుఃఖశమనీ దురన్త దమనీతమీ ।
దురన్త శోకశమనీ దురన్త రోగనాశినీ ॥ 125
దురన్త వైరిదమనీ దురన్త దైత్యనాశినీ ।
దురన్త కలుషఘ్నీ చ దుష్కృతి స్తోమనాశినీ ॥ 126
దురాశయా దూరాధారా దుర్జయా దుష్టకామినీ ।
దర్శనీయా చ దృశ్యా చ దృష్ట్వా చ దృష్టిగోచరా ॥ 127
దూతీయాగప్రియా దూతీ దూతీయాగ కరప్రియా ।
దూతీయాగకరానన్దా దూతీయాగ సుఖప్రదా ॥ 128
దూతీయాగకరాయాతా దూతీయాగ ప్రమోదినీ ।
దుర్వాస పూజితాచైవ దుర్వాసోముని భావితా ॥ 129
దుర్వాసోర్చితపాదా చ దుర్వాసోముని భావితా ।
దుర్వాసోముని వన్ద్యా చ దుర్వాసోముని దేవతా ॥ 130
దుర్వాసోముని మాతా చ దుర్వాసోముని సిద్ధిదా ।
దుర్వాసోముని భావస్థా దుర్వాసోముని సేవితా ॥ 131
దుర్వాసోముని చిత్తస్థా దుర్వాసోముని మండితా ।
దుర్వాసో మునిసంచారా దుర్వాసో హృదయంగమా ॥ 132
దుర్వాసో హృదయారాధ్యా దుర్వాసో హృత్సరోజగా ।
దుర్వాసస్తా పసారాధ్యా దుర్వాసస్తాపసాశ్రయా ॥ 133
దుర్వాసస్తాపసరతా దుర్వాసస్తాపసేశ్వరీ ।
దుర్వాసోముని కన్యా చ దుర్వాసోఽద్భుత సిద్ధిదా ॥ 134
దరరాత్రీ దరహరా దరయుక్తా దరాపహా ।
దరఘ్నీ దరహన్త్రీ చ దరయుక్తా దరాశ్రయా ॥ 135
దరస్మేరా దరాపాఙ్గీ దయాదాత్రీ దయాశ్రయా ।
దస్రపూజ్యా దస్రమాతా దస్రదేవీ దరోన్మదా ॥ 136
దస్రసిద్ధా దస్రసంస్థా దస్రతాపవిమోచినీ ।
దస్రక్షోభహరానిత్యా దస్రలోక గతాత్మికా ॥ 137

దైత్యగుర్వఙ్గనావన్ద్యా దైత్యగురుఙ్గనాప్రియా ।
దైత్యగుర్వఙ్గనాసిద్ధా దైత్యగుర్వఙ్గనోత్సుకా ॥ 138
దైత్య గురుప్రియతమా దైత్యగురు నిషేవితా ।
దేవగురు ప్రసూరూపా దేవగురు కృతార్హణా ॥ 139
దేవగురు ప్రేమయుతా దేవగుర్వనుమానితా ।
దేవగురు ప్రభావజ్ఞా దేవగురు సుఖప్రదా ॥ 140
దేవగురు జ్ఞానదాత్రీ దేవగురు ప్రమోదినీ ।
దైత్యస్త్రీగణ సంపూజ్యా దైత్యస్త్రీగణ పూజితా ॥ 141
దైత్యస్త్రీగణరూపా చ దైత్యస్త్రీచిత్త హారిణీ ।
దేవస్త్రీగణ పూజ్యా చ దేవస్త్రీగణ వన్దితా ॥ 142
దేవస్త్రీగణ చిత్తాస్థా దేవస్త్రీగణ భూషితా ।
దేవస్త్రీగణ సంసిద్ధా దేవస్త్రీగణ తోషితా ॥ 143
దేవస్త్రీగణ హస్తస్థ చారు చామరవీజితా ।
దేవస్త్రీగణ హస్తస్థచారుగన్ధ విలేపితా ॥ 144
దేవాఙ్గనాధృతాదర్శ దృష్ట్యర్థముఖచన్ద్రమా ।
దేవాఙ్గనోత్సృష్ట నాగవల్లీదళ కృతోత్సుకా ॥ 145
దేవస్త్రీగణ హస్తస్థ ధూపాఘ్రాణ వినోదినీ ।
దేవస్త్రీగణ హస్తస్థ దీపమాలా విలోకనా ॥ 146
దేవనారీ కరగతవాసకాసవపాయినీ ।
దేవనారీ కఙ్కతికాకృతకేశ నిమార్జనా ॥ 147
దేవనారీ సేవ్యగాత్రా దేవనారీ కృతోత్సుకా ।
దేవనారీ విరచిత పుష్పమాలా విరాజితా ॥ 148
దేవనారీ విచిత్రాఙ్గీ దేవస్త్రీదత్తభోజనా ।
దేవస్త్రీగణ గీతా చ దేవస్త్రీగీతసోత్సుకా ॥ 149
దేవస్త్రీ నృత్య సుఖినీ దేవస్త్రీ నృత్యదర్శినీ ।
దేవస్త్రీయోజితలసద్రత్నపాదుపదాంబుజా ॥ 150

దేవస్త్రీగణ విస్తీర్ణ చారుతల్ప నిషేదుషీ ।
దేవనారీ చారుకరా కలితాంఘ్ర్యాది దేహికా ॥ 151
దేవనారీ కరవ్యగ్ర తాలవృన్త మరుత్సఖా ।
దేవనారీ వేణువీణానాద సోత్కణ్ఠమానసా ॥ 152
దేవకోటి స్తుతినుతా దేవకోటి కృతార్హణా ।
దేవకోటి గీతగుణా దేవకోటి కృతస్తుతిః ॥ 153
దన్తదాష్ట్యోద్వేగఫలా దేవకోలాహలాకులా ।
ద్వేషరాగ పరిత్యక్తా ద్వేషరాగ వివర్జితా ॥ 154
దామపూజ్యా దామభూషా దామోదర విలాసినీ ।
దామోదర ప్రేమరతా దామోదర భగిన్యసి ॥ 155
దామోదర ప్రసూర్దామోదరపత్నీ పతివ్రతా ।
దామోదరా భిన్నదేహా దామోదర రతిప్రియా ॥ 156
దామోదరాభిన్నతను ర్దామోదర కృతస్పదా ।
దామోదర కృతప్రాణా దామోదర గతాత్మికా ॥ 157
దామోదర కౌతుకాఢ్యా దామోదర కలాకలా ।
దామోదరాలిఙ్గితాంగీ దామోదర కుతూహలా ॥ 158
దామోదర కృతాహ్లాదా దామోదర సుచుమ్బితా ।
దామోదర సుతాకృష్టా దామోదర సుఖప్రదా ॥ 159
దామోదర సహాఢ్యా చ దామోదర సహాయినీ ।
దామోదర గుణజ్ఞా చ దామోదరవరప్రదా ॥ 160
దామోదరానుకూలా చ దామోదర నితమ్బినీ ।
దామోదర జలక్రీడాకుశలా దర్శనప్రియా ॥ 161
దామోదర జలక్రీడాత్యక్త స్వజన సౌహృదా ।
దామోదర లసద్రాసకేళి కౌతుకినీ తథా ॥ 162
దామోదర భ్రాతృకా చ దామోదర పరాయణా ।
దామోదరధరా దామోదర వైరినివాసినీ ॥ 163

దామోదరోపజాయా చ దామోదర నిమన్త్రితా ।
దామోదర పరాభూతా దామోదర పరాజితా ॥ 164
దామోదర సమాక్రాన్తా దామోదర హతాశుభా ।
దామోదరోత్సవరతా దామోదరోత్సవసహా ॥ 165
దామోదరస్తన్యదాత్రీ దామోదర గవేషితా ।
దమయన్తీ సిద్ధిదాత్రీ దమయన్తీ ప్రసాదితా ॥ 166
దమయన్తీష్ట దేవీ చ దమయన్తీ స్వరూపిణీ ।
దమయన్తీ కృతార్చా చ దమనర్షి విభావితా ॥ 167
దమనర్షి ప్రాణతుల్యా దమనర్షి స్వరూపిణీ ।
దమనర్షి స్వరూపా చ దమ్భ పూరితవిగ్రహా ॥ 168
దమ్భహన్త్రీ దమ్భదాత్రీ దమ్భలోక విమోహినీ ।
దమ్భ శీలా దమ్భహరా దమ్భవత్పరిమర్దినీ ॥ 169
దమ్భ రూపాదమ్భకరీ దమ్భ సన్తానధారిణీ ।
దత్త మోక్షా దత్తధనా దత్తారోగ్యా చ దామ్భికా ॥ 170
దత్తపుత్రా దత్తదారా దత్తహారా చ దారికా ।
దత్తభోగా దత్తశోకా దత్తహస్త్యాది వాహనా ॥ 171
దత్తమతిర్దత్త భార్యా దత్తశాస్త్రావ బోధికా ।
దత్తపానా దత్తదానా దత్తదారిద్ర్యనాశినీ ॥ 172
దత్త సౌధావనీవాసా దత్త స్వర్గా చ దాసదా ।
దాస్యతుష్టా దాస్యహరా దాసదాసీ శతప్రదా ॥ 173
దారరూపా దారవాసా దారవాసిహృదాస్పదా ।
దారవాసిజనారాధ్యా దారవాసిజనప్రియా ॥ 174
దారవాసివినిర్ణీతా దారవాసిసమర్చితా ।
దారవాస్యా హృతప్రాణా దారవాస్యారి నాశినీ ॥ 175
దారవాసి విఘ్నహరా దారవాసి విముక్తిదా ।
దారాగ్ని రూపిణీ దారా దారకార్యరినాశినీ ॥ 176

దమ్పతీదమ్పతీష్టాచ దమ్పతీ ప్రాణరూపికా ।
దమ్పతి స్నేహనిరతా దామ్పత్య సాధనప్రియా ॥ 177
దామ్పత్యసుఖసేవా చ దామ్పత్య సుఖదాయినీ ।
దామ్పత్యాచారనిరతా దామ్పత్యామోదమోదితా ॥ 178
దామ్పత్యామోదసుఖినీ దామ్పత్యాహ్లాదకారిణీ ।
దామ్పతీష్ట పాదపద్మా దామ్పత్య ప్రేమరూపిణీ ॥ 179
దామ్పత్యాభోగభవనా దాడిమీఫలభోజినీ ।
దాడిమీ ఫలసన్తుష్టా దాడిమీఫల మానసా ॥ 180
దాడిమీ వృక్షసంస్థానా దాడిమీ వృక్షవాసినీ ।
దాడిమీ వృక్షరూపా చ దాడిమీ వనవాసినీ ॥ 181
దాడిమీ ఫలసామ్యోరుపయోధర హృదాయుతా ।
దక్షిణా దక్షిణారూపా దక్షిణారూపధారిణీ ॥ 182
దక్షకన్యా దక్షపుత్రీ దక్షమాతా చ దక్షసూః ।
దక్షగోత్రా దక్షసుతా దక్షయజ్ఞవినాశినీ ॥ 183
దక్షయజ్ఞ నాశకర్త్రీ దక్షయజ్ఞాన్తకారిణీ ।
దక్షప్రసూతిర్దక్షేజ్యా దక్షవంశైక పావనీ ॥ 184
దక్షాత్మజా దక్షసూనుర్దక్షజా దక్షజాతికా ।
దక్షజన్మా దక్షజనుర్దక్షదేహ సముద్భవా ॥ 185
దక్షజనిర్దక్షయాగధ్వంసినీ దక్షకన్యకా ।
దక్షిణాచారనిరతా దక్షిణాచార తుష్టిదా ॥ 186
దక్షిణాచార సంసిద్ధా దక్షిణాచార భావితా ।
దక్షిణాచార సుఖినీ దక్షిణాచార సాధితా ॥ 187
దక్షిణాచార మోక్షాప్తి ర్దక్షిణాచార వన్దితా ।
దక్షిణాచార శరణా దక్షిణాచార హర్షితా ॥ 188
ద్వారపాలప్రియా ద్వారవాసినీ ద్వారసంస్థితా ।
ద్వారరూపా ద్వారసంస్థా ద్వారదేశ నివాసినీ ॥ 189

ద్వారకారీ ద్వారధాత్రీ దోషమాత్ర వివర్జితా ।
దోషకరా దోషహరా దోషరాశి వినాశినీ ॥ 190
దోషాకర విభూషాఢ్యా దోషాకర కపాలినీ ।
దోషాకర సహస్రాభా దోషాకర సమాననా ॥ 191
దోషాకరముఖీదివ్యా దోషాకర కరాగ్రజా ।
దోషాకర సమజ్యోతి ర్దోషాకర సుశీతలా ॥ 192
దోషాకరశ్రేణిర్దోష సదృశాపాఙ్గ వీక్షణా ।
దోషాకరేష్టదేవీ చ దోషాకర నిషేవితా ॥ 193
దోషాకర ప్రాణరూపా దోషాకర మరీచికా ।
దోషాకరోల్లసత్ఫాలా దోషాకర సుహర్షిణీ ॥ 194
దోషాకర శిరోభూషా దోషాకర వధూప్రియా ।
దోషాకర వధూప్రాణా దోషాకర వధూర్మతా ॥ 195
దోషాకర వధూప్రీతా దోషాకర వధూరపి ।
దోషాపూజ్యా తథా దోషా పూజితా దోషహారిణీ ॥ 196
దోషాజపమహానన్దా దోషాజప పరాయణా ।
దోషాపురశ్చారరతా దోషాపూజక పుత్రికా ॥ 197
దోషాపూజక వాత్సల్యకారిణీ జగదామ్బికా ।
దోషాపూజక వైరిఘ్నీ దోషాపూజక విఘ్నహృత్ ॥ 198
దోషాపూజక సన్తుష్టా దోషాపూజక ముక్తిదా ।
దమప్రసూన సమ్పూజ్యా దమపుష్ప ప్రియాసదా ॥ 199
దుర్యోధన ప్రపూజ్యా చ దుశ్శాసన సమర్చితా ।
దణ్డపాణిప్రియా దణ్డపాణి మాతాదయానిధిః ॥ 200
దణ్డపాణి సమారాధ్యా దణ్డపాణి ప్రపూజితా ।
దణ్డపాణి గృహాసక్తా దణ్డపాణి ప్రియంవదా ॥ 201
దణ్డపాణి ప్రియమాతా దణ్డపాణి మనోహరా ।
దణ్డపాణి హృతప్రాణా దణ్డపాణి సుసిద్ధిదా ॥ 202

దణ్డపాణి పరామృష్టా దణ్డపాణి ప్రహర్షితా ।
దణ్డపాణి విఘ్నహరా దణ్డపాణి శిరోధృతా ॥ 203
దణ్డపాణి ప్రాప్తచర్చా దణ్డపాణ్యున్ముఖీసదా ।
దణ్డపాణి ప్రాప్తపదా దణ్డపాణి పరాఙ్ముఖీ ॥ 204
దణ్డహస్తా దణ్డపాణి ర్దణ్డబాహు దరాన్తకృత్ ।
దణ్డదోష్కా దణ్డకరా దణ్డచిత్త కృతాస్పదా ॥ 205
దణ్డివిద్యా దణ్డమాతా దణ్డిఖణ్డక నాశినీ ।
దణ్డిప్రియా దణ్డిపూజ్యా దణ్డిసన్తోషదాయినీ ॥ 206
దస్యుపూజ్యా దస్యురతా దస్యుద్రవిణదాయినీ ।
దస్యువర్గ కృతార్హా చ దస్యువర్గ వినాశినీ ॥ 207
దస్యునిర్ణాశినీ దస్యుకుల నిర్ణాశినీ తథా ।
దస్యుప్రియకరీ దస్యునృత్య దర్శనతత్పరా ॥ 208
దుష్టదణ్డకరీ దుష్టవర్గ విద్రావిణీ తథా ।
దుష్టవర్గ నిగ్రహార్హా దూషకప్రాణనాశినీ ॥ 209
దూషకోత్తాపజననీ దూషకారిష్ట కారిణీ ।
దూషక ద్వేషణకరీ దాహికా దహనాత్మికా ॥ 210
దారుకారీనిహన్త్రీ చ దారుకేశ్వర పూజితా ।
దారుకేశ్వర మాతా చ దారుకేశ్వర వన్దితా ॥ 211
దర్భహస్తా దర్భయుతా దర్భకర్మ వివర్జితా ।
దర్భమయీ దర్భతనుర్దర్భసర్వ స్వరూపిణీ ॥ 212
దర్భకర్మా చారరతా దర్భహస్త కృతార్హణా ।
దర్భానుకూలా దార్భార్యా దర్వీపాత్రానుదామినీ ॥ 213
దమఘోష ప్రపూజ్యా చ దమఘోష వరప్రదా ।
దమఘోష సమారాధ్యా దావాగ్నిరూపిణీ తథా ॥ 214
దావాగ్ని రూపా దావాగ్ని నిర్ణాశిత మహాబలా ।
దన్తదంష్ట్రా సురకలా దన్తచర్చిత హస్తికా ॥ 215

దన్తదంష్ట్రస్యన్దనా చ దన్తనిర్నాశితాసురా ।
దధిపూజ్యాదధిప్రీతా దధీచి వరదాయినీ ॥ 216
దధీచీష్ట దేవతా చ దధీచిమోక్ష దాయినీ ।
దధీచి దైన్యహన్త్రీ చ దధీచి దరధారిణీ ॥ 217
దధీచి భక్తిసుఖినీ దధీచిమునిసేవితా ।
దధీచి జ్ఞానదాత్రీ చ దధీచి గుణదాయినీ ॥ 218
దధీచి కులసమ్భూషా దధీచి భుక్తిముక్తిదా ।
దధీచి కులదేవీ చ దధీచి కులదేవతా ॥ 219
దధీచి కులగమ్యా చ దధీచి కులపూజితా ।
దధీచి సుఖదాత్రీ చ దధీచి దీనహారిణీ ॥ 220
దధీచి దుఃఖహన్త్రీ చ దధీచి కులసున్దరీ ।
దధీచి కులసంభూతా దధీచి కులపాలినీ ॥ 221
దధీచి దానగమ్యా చ దధీచి దానదేవతా ।
దధీచి దానసన్తుష్టా దధీచి దానమానినీ ॥ 222
దధీచి జయసమ్ప్రీతా దధీచి జపమానసా ।
దధీచి జపపూజాఢ్యా దధీచి జపమాలికా ॥ 223
దధీచి జపసన్తుష్టా దధీచి జపతోషిణీ ।
దధీచి తాపసారాధ్యా దధీచి శుభదాయినీ ॥ 224
దూర్వా దూర్వాదళశ్యామా దూర్వాదళ సమద్యుతిః ।
నామ్నాం సహస్రందుర్గాయా దాదీనామితి కీర్తితమ్ ॥ 225

ఫలశ్రుతి :-

యః పఠే త్సాధకాధీశః సర్వసిద్ధిర్ల భేత్తుసః ।
ప్రాతర్మధ్యాహ్నకాలేచ సంధ్యాయాం నియతః శుచిః ॥
శతావర్తనమే తస్య పురశ్చరణముచ్యతే ।
స్తుతిసారో నిగదితః కిమ్భూయః శ్రోతుమిచ్ఛసి ।
ఇతి శ్రీ కులార్ణవే దకారాది దుర్గా స్తోత్రమ్ సమాప్తమ్॥

శ్రీ దుర్గా సప్తశతి సంక్షిప్త చరిత్ర

సృష్టి స్థితి లయకారిణైన దుర్గాదేవి చరిత్రను, ఆమె ధరించిన వివిధ రూపాలలోని అంతర్యాన్ని తెలియచేసే పురాణాల్లో మార్కండేయ పురాణం ఒకటి. ఈ పురాణంలో అంతర్భాగంగా 700 శ్లోకాలలో దేవీ మహాత్మ్యం గురించి ఆమె ప్రభావం గురించి సవివరంగా చెప్పబడింది. ఈ 700 శ్లోకాల్నే సప్తశతి అని అంటారు. దేవీ మహిమను తెలిపేది కాబట్టి దీనిని, దేవీ సప్తశతి అని, దుర్గా సప్తశతి అని వ్యవహరిస్తారు. పేర్లు వేరైనా విషయం ఒక్కటే. ఈ సప్తశతిలో మహామాయ అయిన ఆది ప్రకృతి-మహాకాళీ, మహాలక్ష్మి, మహాసరస్వతీ స్వరూపాల్ని ధరించి, తామస, రాజస, సాత్త్విక ప్రవృత్తులతో, ప్రవర్తిస్తుంది. ఇందులోని ప్రథమ చరిత్రలో మహాకాళీ స్వరూపంతో మధుకైటభుల సంహారానికి తోడ్పడటం, మధ్యమ చరిత్రలో మహాలక్ష్మి స్వరూపంతో మహిషాసురుణ్ణి తానే వధించటం, అలాగే ఉత్తర చరిత్రలో శుంభ నిశుంభుల్ని మహాసరస్వతిగా పరిమార్చటం గురించి వివరంగా వర్ణించబడింది.

శ్లో॥ బన్ధూక కుసుమాభాసాం పంచముండాధి వాసినీమ్॥
స్ఫురచ్చంద్ర కలారత్న మకుటాం ముండమాలినీం॥
త్రినేత్రాం రక్తవసనాం పీనోన్నత ఘటస్తనీమ్
పుస్తకంచాక్ష మాలాం చ వరం చా భయం క్రమాత్
దధతీం సంస్మరేన్నిత్యముత్తరామ్నాయ మానితామ్॥

శ్లో॥ యా చణ్డీ మధుకైటభాది దలనీ, యా మాహిషోన్మూలినీ
యా ధూమ్రేక్షణ చణ్డముణ్డ మథనీ యా రక్త బీజాశనీ
శక్తిః శుంభ నిశుంభ దైత్య దలనీ యా సిద్ధిధాత్రీ పరా
సా దేవీ నవకోటి మూర్తి సహితా మాం పాతు విశ్వేశరీ॥

అనే శ్రీ చండీ ధ్యానంతో ఈ సప్తశతి ప్రారంభం అవుతుంది. ఇక చండీ సప్తశతి అన్నా దుర్గా సప్తశతి అన్నా ఒక్కటే అని ఈ పురాణంలో మార్కండేయ మహర్షి చేత చెప్పబడిన దేవీ కవచ స్తోత్రం మనికి తెలియజేస్తుంది. ఈ కవచం....

శ్లో॥ అస్తి గుహ్య తమం విప్ర సర్వభూతోపకారకమ్ ।
దేవ్యాస్తు కవచం పుణ్యం తచ్ఛృణుష్వ మహామునే ॥

శ్లో॥ ప్రథమం శైలపుత్రీతి ద్వితీయం బ్రహ్మచారిణీ ।
తృతీయం చంద్రఘంటేతి కూష్మాండేతి చతుర్థకమ్ ॥

శ్లో॥ పంచమం స్కంధ మాతేతి షష్ఠం కాత్యాయనీతథా ।
సప్తమః కాలరాత్రిశ్చ మహాగౌరీతిచాష్టమమ్ ॥

శ్లో॥ నవమం సిద్ధిదాత్రీ చ నవదుర్గాః ప్రకీర్తితాః ।
ఉక్తాన్యేతాని నామాని బ్రహ్మణైవ మహాత్మనా ॥

శ్లో॥ అగ్నినా దహ్య మానాస్తు శత్రుమధ్యగతా రణే ।
విషమే దుర్గమేచైవ భయార్తాః శరణాం గతాః ॥

అని నవదుర్గలు గురించి ఆ దేవతల ప్రభావం గురించి తెలియజేస్తూ ప్రారంభమవుతుంది. ఈ కవచస్తోత్రంలో సకల శక్తి స్వరూపిణి. బహురూపా అయిన దుర్గాదేవి చాముండా, వారాహీ, ఐంద్రీ, వైష్ణవీ, మహావీర్యా, శివదూతీ, మాహేశ్వరీ, వారుణీ, మృగవాహినీ, కౌబేరీ, శూలధారిణీ, బ్రహ్మణీ జయా, విజయా, అజితా, అపరాజితా, ద్యోతినీ, ఉమా, మాలధారీ, యశస్వినీ, త్రినేత్రా, యమఘంటా, చండికా, శంఖినీ, ద్వారవాసినీ, కాళికా, శంకరీ, సుగంధా, చర్చికా, అమృతబాలా, సరస్వతీ, చిత్రఘంటా, మహామాయా, కామాక్షీ, సర్వమంగళా, భద్రకాళీ, ధనుర్ధరీ, నీలగ్రీవా, నలకూబరీ, ఖడ్గినీ, వజ్రధారిణీ, దండినీ, అంబికా, శూలేశ్వరీ, నరేశ్వరీ, మహాదేవీ, లలితా, శూలధారిణీ, కామినీ, గుహ్యేశ్వరీ, దుర్గా, గుహ్యవాహినీ, భగవతీ, మేఘవాహనా, మహాబలా, మాధవనాయికా, నారసింహీ, కౌశికీ, శ్రీధరీ, పాతాళవాసినీ, దంష్ట్రకరాళీ, ఊర్ధ్వకేశినీ, యోగీశ్వరీ, పార్వతీ, కాళరాత్రి, ముకుటేశ్వరీ, పద్మావతీ, చూడామణీ, జ్వాలాముఖి, అభేద్యా, బ్రహ్మణీ, ఛత్రేశ్వరీ, ధర్మధారిణీ, వజ్రహస్తా, కళ్యాణశోభనా, యోగినీ, నారాయణీ, మహాలక్ష్మీ, భైరవీ, ధనేశ్వరీ, క్షేమంకరీ, జయంతీ... అని వివిధ నామాలతో కీర్తించబడింది.

మహామహిమోపేతమైన ఈ సప్తశతిలో దుర్గాదేవి మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతీ అనే త్రిశక్తి స్వరూపిణిగా మనకి కనిపిస్తుంది. ఈ మూడు శక్తులైన కాళి, లక్ష్మీ, సరస్వతులు, త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల భార్యలు కారు. ఆది ప్రకృతి దుర్గాదేవి అంశావతారాలు.


శ్రీ మహాకాళీ


శ్రీ మహాలక్ష్మీ


శ్రీ మహాసరస్వతీ

శ్రీ మహాకాళీ చరిత్ర :

దుర్గా సప్తశతిలోని ప్రథమచరిత్రలో దుర్గాదేవి మహాకాళీ స్వరూపంతో మధు కైటభులనే రాక్షసుల్ని సంహరించడటంలో యోగమాయరూపంలో, విష్ణుమూర్తికి సహాయం చేసినట్టు చెప్పబడింది.

మహాకాళీ స్తుతి

శ్లో॥ ఖడ్గం చక్రగదేషు చాపపరిఘా శూలం భుశుణ్డీం శిరః ।
శఙ్ఖం సన్దధతీం కరైస్త్రినయనాం సర్వాఙ్గ భూషావృతామ్ ।
యా హన్తుం మధుకైటభౌ జలజ భూస్తుష్టావ సుప్తే హరౌ ।
నీలాశ్మ ద్యుతిమాస్య పాద దశకాం సేవే మహాకాళికాం ॥

ఖడ్గం, చక్రం, గదా, బాణం, ధనుస్సు, పరిఘ, శూలం, భుశుండీ, మనిషి తల, శంఖం అనే పది ఆయుధాల్ని పది చేతుల్లో ధరించి, మూడుకళ్ళతో, స్వర్ణాభరణాలతో నిండివున్న శరీరంతో, శోభిస్తున్న మహాకాళీదేవి, విష్ణుమూర్తి యోగనిద్రలో వున్నప్పుడు మధుకైటభ రాక్షసుల్ని వధించటానికి బ్రహ్మదేవుడి చేత స్తుతించబడింది.

ఈ విధంగా ఇంద్రనీలమణి వంటి శరీరకాంతి కలిగింది, పదిముఖాలు, పదిపాదాలు కలిగింది అయిన మహాకాళీదేవికి నమస్కారాలు సమర్పిస్తూ ఈ చరిత్ర ప్రారంభం అవుతుంది.

పూర్వం కల్పాంతంలో ప్రళయం వచ్చి ఈ జగత్తంతా ఏకమైపోయి జలమయంగా తయారైంది. ఆ జలంలో స్థితికారకుడైన శ్రీ మహావిష్ణువు శేషపాన్పు మీద యోగనిద్రలో వుండగా, ఆ సమయంలో ఒక సంఘటన జరిగింది. నిద్రలో వున్న ఆ విష్ణుమూర్తి చెవిలోని గుబిలి నుంచి ఘోరమైన రూపం కలిగిన మధు-కైటభుడు అనే ఇద్దరు రాక్షసులు పుట్టారు. వాళ్ళు పుట్టిన వెంటనే, అక్కడ కనిపించిన బ్రహ్మదేవుణ్ణి చంపటానికి ప్రయత్నించారు.

వారిని చూసి భయపడిన బ్రహ్మదేవుడు, విష్ణువు నాభి నుంచి పుట్టిన కమలంలోకి వెళ్ళి కూర్చున్నాడు. ఇక ఆ రాక్షసుల బారి నుంచి తనని కాపాడేది ఆ విష్ణుమూర్తే అని భావించిన బ్రహ్మ ఆయన యోగనిద్రలో వున్నాడని గ్రహించాడు. వెంటనే ఆయన్ని నిద్ర లేపటానికి ఆయన కళ్ళలో నిద్రా రూపంలో వున్న యోగమాయని ఏకాగ్రచిత్తంతో

శ్లో॥ విశ్వేశ్వరీం జగద్ధాత్రీం స్థితి సంహారకారిణీమ్
నిద్రాం భగవతీం విష్ణోరతులాం తేజసః ప్రభుః॥

అని ప్రార్థించాడు. అంతేకాక "ఓ తల్లీ సకలలోకపాలకురాలవైన నీ ప్రభావం వల్ల, ఈ జగత్తుని సృష్టించి నిర్వహించి, లయం చేయగలిగిన విష్ణుమూర్తి కూడా నిద్రావశమైనాడు. త్రిమూర్తులమైన మమ్మల్ని సృష్టించిన నీకు నమస్కరిస్తున్నాను. మహా భయంకరులైన ఈ మధుకైటభుల్ని నీ శక్తితో సమ్మోహితుల్ని చెయ్యి, ఈ విష్ణుమూర్తిని త్వరగా మేల్కొలిపి ఆ రాక్షసుల్ని సంహరించేలా అనుగ్రహించు," అని వేడుకున్నాడు.

ఆ విధంగా బ్రహ్మ చేత స్తుతించబడిన తామసశక్తి స్వరూపిణైన మహాకాళీదేవి, వెంటనే నిద్రలో వున్న మహావిష్ణువు నేత్రాల నుంచి, నాసిక నుంచి, బాహువుల నుంచి, హృదయం నుంచి, వక్షస్థలం నుంచి బైటకి వచ్చి బ్రహ్మదేవుడికి దర్శనమిచ్చింది. అలా యోగమాయ ప్రభావం వదలటంతో నిద్ర నుంచి మేల్కొన్న విష్ణువు; తన నాభి కమలంలో వున్న బ్రహ్మదేవుణ్ణి, మధుకైటభులు మింగివేయటానికి ప్రయత్నించే దృశ్యాన్ని చూసాడు, అంతే కోపంతో ఆయన కళ్ళు ఎర్రబడ్డాయి; పైకి లేచి మహావేగంతో ఆ రాక్షసులిద్దరితో బాహుయుద్ధాన్ని ప్రారంభించాడు. అలా ఐదువేల సంవత్సరాలు గడిచాయి. వారి మధ్య యుద్ధం జరుగుతూనే వుంది.

అప్పుడొక విచిత్రం జరిగింది. యోగమాయా ప్రభావంతో మదగర్వితులైన ఆ మధుకైటభులిద్దరూ, ఒకసారి యుద్ధాన్ని ఆపి "ఓ విష్ణూ! మేం నీ పరిస్థితికి జాలి పడుతున్నాం, మమ్మల్ని ఎలాగూ నీవు గెలవలేవు, నీకొక వరాన్ని అనుగ్రహిస్తున్నాం, ఏం కావాలో కోరుకో!" అని అవివేకంగా పలికారు. ఇదే తగిన సమయం అని భావించిన విష్ణుమూర్తి "ఓ రాక్షసులారా నేను మిమ్మల్ని కోరే వరం ఒక్కటే. నా చేతిలో మీరిద్దరూ మరణించాలి. ఇదే నా కోరిక" అని చెప్పాడు.

అలా మహామాయ చేత వచించబడ్డ ఆ మధుకైటభులు ఇక తమ చావు తప్పదని గ్రహించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి విష్ణుమూర్తితో ఇలా అన్నారు. "ఓ విష్ణూ నీ కోరికను మన్నిస్తున్నాం. ఈ జగత్తంతా జలమయంగా కనిపిస్తోంది. ఇందులో భూమి ఎక్కడ నీళ్ళలో మునిగివుండదో ఆ స్థలంలో మమ్మల్ని చంపు" అని మెలిక పెట్టారు. అప్పుడు జగన్నాటక సూత్రధారైన విష్ణుమూర్తి అలాగే అని వారిద్దర్నీ తన కటిప్రదేశం (తొడల మీద) కూర్చోబెట్టుకొని వారి తలల్ని తన సుదర్శన చక్రంతో నరికేశాడు.

ఈ విధంగా మహామాయా స్వరూపిణైన మహాకాళీదేవి బ్రహ్మదేవుణ్ణి రక్షించి మధుకైటభ విధ్వంసినిగా ప్రసిద్ధి పొందింది.

శ్రీ మహాలక్ష్మీ చరిత్ర :

ఇక మధ్యమ చరిత్రలో దుర్గాదేవి మహాలక్ష్మీ స్వరూపంతో మహిషాసురుడనే రాక్షసుణ్ణి స్వయంగా సంహరించిన వృత్తాంతం చెప్పబడింది.

మహాలక్ష్మీ స్తుతి

శ్లో॥ అక్షస్రక్పరశుం గదేషు కులిశం పద్మంధనుః కుణ్డికాం
దణ్డంశక్తి మసిం చ చర్మ జలజం ఘణ్టాం సురాభాజనమ్
శూలం పాశ సుదర్శనే చ దధతీం హస్తైః ప్రవాళప్రభామ్
సేవే సైరిభ మర్ధినీమిహ మహాలక్ష్మీం సరోజస్థితామ్॥

1. అక్షమాల 2. గండ్రగొడ్డలి 3. గద 4. బాణం 5. వజ్రాయుధం 6. కమలం 7.ధనస్సు 8. కలశం 9. దండం 10. శక్తి 11. ఖడ్గం 12. డాలు 13. శంఖం 14.ఘంట 15. మద్యపాత్ర 16. శూలం 17. పాశం 18. సుదర్శనచక్రం అనే పద్దెనిమిది ఆయుధాల్ని పద్దెనిమిది చేతుల్లో ధరించినది, పగడపు వర్ణం కలిగింది,

తామరపువ్వు మీద ఆసీనురాలైనది, మహిషాసుర సంహారిణీ అయిన మహాలక్ష్మీదేవికి నమస్కరిస్తూ ఈ చరిత్ర ప్రారంభమౌతుంది.

పూర్వం దేవతలకి దానవులకి ఘోరమైన యుద్ధం జరిగింది. వంద సంవత్సరాల పాటు జరిగిన ఆ యుద్ధంలో దేవతలంతా ఓడిపోగా అసురులు జయించారు. ఆ అసురుల నాయకుడైన మహిషాసురుడు ఇంద్రుణ్ణి తొలగించి అతని సింహాసనాన్ని ఆక్రమించాడు.

అలా ఓడిపోయిన దేవత లంతా దైన్యంతో బ్రహ్మదేవుణ్ణి తీసుకొని శివకేశవుల దగ్గరకెళ్ళి వారికి జరిగిందంతా చెప్పారు. అది విన్న శివకేశవులకి తీవ్రమైన కోపం వచ్చింది. వెంటనే వారి ముఖం నుంచి ఒక దివ్యతేజస్సు ఉద్భవించింది. వెంటనే బ్రహ్మ ఇంద్రాది దేవతల శరీరాల నుంచి కూడా వారి దివ్యతేజస్సులు బైటకివచ్చాయి. అలా అందరి తేజస్సులన్నీ కలిసిన ఆ మహాతేజస్సు ముల్లోకాలు వ్యాపించిన ప్రకాశంతో ఒక స్త్రీ రూపాన్ని ధరించింది. ఈ విధంగా సకల దేవతల తేజస్సుల నుంచి ఉద్భవించిన ఆ దేవికి, దేవతలంతా తమ తమ ఆయుధాల్ని ప్రసాదించగా, హిమవంతుడు ఆమెకి సింహ వాహనాన్ని ఇచ్చాడు.

ఆ విధంగా బహు ఆయుధ, బహు ఆభరణ సంశోభిత అయిన ఆ దేవి మహోత్సాహంతో ఉచ్ఛ స్వరంతో సింహనాదం చేసింది. ఆ నాదాన్ని విని చలించిపోయిన అసురులంతా భయంతో మహిషాసురుణ్ణి చేరారు. "ఏమిటీ భయంకర ధ్వని! ఇది ఎక్కడినించి వచ్చింది? ఎవరు చేశారు" అని తన అనుచరుల్ని తీసుకొని ఆ శబ్దం వచ్చిన వైపుకి వెళ్ళాడు మహిషాసురుడు.

అంతే ఒక్కసారి అతని కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి. దివ్యమైన కాంతితో ముల్లోకాలు వ్యాపించిన శరీరంతో, **"దశ భుజసహస్రేణ సమన్తాద్వ్యాప్య సంస్థితామ్"** వేయి చేతులతో దిక్కులంతా ఆక్రమించిన, సింహవాహినైన ఒక మహాశక్తి స్వరూపం అతనికి దర్శనమిచ్చింది.

కొంతసేపటికి ఆ దేవీ ప్రభావం నుంచి తేరుకున్న మహిషాసురుడు, దేవితో యుద్ధాన్ని ప్రకటించాడు. దేవికి దైత్యులకు మధ్య ఘోరమైన సంగ్రామం ప్రారంభమైంది. చిక్షురుడు, చామరుడు, ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, పరివారితుడు, బిడాలుడు అనే మహిషాసురుడి మిత్ర రాక్షసులంతా మహిషుడికి

అండగా తమ తమ సైన్యాలతో దేవి మీద యుద్ధానికి వచ్చారు. యుద్ధం భయంకరంగా సాగుతోంది. సకల శత్రుభయంకరి అయిన ఆ దేవి మహాక్రోధంతో, ఆ రాక్షస సైన్యాన్నంతా నాశనం చేసింది. అది చూసి ఆ సైన్యాధిపతులంతా కోపంతో దేవిని చంపబోగా, సకలదేవతా స్వరూపిణి దుర్గాదేవి ఆ సైన్యాధిపతులందర్నీ ఘోరంగా వధించింది. ఇలా తన సైన్యం అంతా నాశనమవుతుంటే చూడలేక మహిషాసురుడు చివరికి తనే స్వయంగా యుద్ధరంగంలోకి ప్రవేశించాడు. తన భీకరమైన మహిషరూపంతో దేవీ సైన్యాన్నంతా చెల్లాచెదురు చేశాడు. ఇంతలో తన మీదకి వస్తున్న దేవీ వాహనమైన సింహాన్ని చంపటానికి పరుగెత్తాడు. ఆ తరువాత కోపంతో మహిషాసురుడు భూమిని గిట్టలతో రాసి, తన కొమ్ములతో పర్వతాలన్నిటినీ ఎగరేశాడు. భయంకరంగా గుండెలు అవిసేలా రంకెలు వేస్తూ దేవి చండికను వధించటానికి ముందుకువచ్చాడు.

అది చూసిన దుర్గాదేవి వెంటనే తన పాశంతో మహిషుణ్ణి బంధించింది. ఇంతలో మహిషుడు సింహ రూపాన్ని ధరించాడు. దేవి తన ఖడ్గంతో ఆ సింహం తలని నరికింది. ఆ తరువాత మహిషుడు ఒక మనిషి రూపాన్ని ధరించాడు. దుర్గ అతన్ని తన బాణంతో పడగొట్టింది. వెంటనే ఒక పెద్ద ఏనుగు రూపాన్ని ధరించిన మహిషుడు తన తొండంతో దేవీ వాహనమైన సింహాన్ని పట్టుకోబోగా, దేవి ఆ ఏనుగు తొండాన్ని కూడా నరికేసింది.

చివరికి మహిషుడు తన నిజరూపాన్ని ధరించి దేవిని చంపటానికి ప్రయత్నించగా ఆ దుర్గాదేవి ఎగిరి ఆ రాక్షసుడి మీద వాలి, పాదాలతో అతన్ని తొక్కిపట్టి, శూలంతో ఒక పోటు పొడిచింది. అప్పుడు దేవీ పాదాలకింద ఇరుక్కున్న మహిషుడు, మహిష ముఖాన్ని ధరించి నిజస్వరూపంతో, శక్తినంతా కూడదీసుకొని దేవిని ఎదిరించసాగాడు. అంత మహాలక్ష్మి స్వరూపిణైన ఆ చండీదేవి తన మహాఖడ్గంతో అతని శిరస్సుని ఖండించింది.

అలా దేవిచేతిలో మహిషారుడు వధించబడటం చూసి దేవతా గణాలన్నీ ఆనందంతో ఎగురుతూ, చిందులు వేస్తూ ఆ దేవిని పలువిధాలుగా కీర్తించారు. అలాగే ఇంద్రాది దేవతలంతా ఆర్తత్రాణ పరాయణైన ఆ దుర్గాదేవిని...

శ్లో॥ మేధా ఽ సి దేవి విదితాఖిలశాస్త్ర సారా ।
దుర్గాసి భవసాగర నౌకసంజ్ఞా ।
శ్రీః కైటభారి హృదయైక కృతాధివాసా ।
గౌరీత్వమేవ శశిమౌళి కృతప్రతిష్ఠా॥

"ఓ జననీ నీవు సర్వశాస్త్రాల్నీ గ్రహించగలిగే మేధా (బుద్ధి) స్వరూపిణివి. దాటటానికి వీలులేని సంసార సాగరాన్ని దాటించి, అవతలి ఒడ్డుకు చేర్చే నావవైన దుర్గాదేవివి, అంతేకాదు. విష్ణువు హృదయంలో నిత్యం కొలువుండే లక్ష్మీదేవివి, పరమేశ్వరుడిలో అర్ధనారీశ్వరీ రూపంతో నిలిచిన గౌరీదేవివి కూడా నీవే తల్లీ," అని సవినయంగా సభక్తికంగా ప్రార్థించారు.

వారి ప్రార్థన విని సంతోషించిన దేవి "మీరు ఎప్పుడు కోరితే అప్పుడు ప్రత్యక్షమై మీ కష్టాల్ని తీరుస్తానని" చెప్పి అంతర్థానమైంది...

ఆ విధంగా... దుష్టుడైన మహిషాసురుణ్ణి వధించి లోకాలన్నిటికీ మేలు చేసిన సకలదేవతా తేజోద్భవి అయిన ఆ మహాలక్ష్మీస్వరూపిణి, మహిషాసురమర్ధినిగా లోకంలో ప్రసిద్ధి చెందింది.

శ్రీ మహాసరస్వతీ చరిత్ర :

దుర్గాసప్తశతిలో ఉత్తరచరిత్ర చివరిది. ఇందులో శుంభ నిశుంభులనే రాక్షసుల్ని అతని పరివారాన్ని దుర్గాదేవి సాత్త్విక శక్తి అయిన మహాసరస్వతి రూపాన్ని ధరించి, వధించటం అనే వృత్తాంతం చెప్పబడింది.

మహాసరస్వతీ స్తుతి

శ్లో॥ ఘణ్టాశూలహలాని శఙ్ఖ ముసలే చక్రం ధనుః సాయకం
హస్తా బ్జైర్దధతీం ఘనాన్త విలసచ్ఛీతాంశుతుల్యప్రభామ్।
గౌరీదేహ సముద్భవాం త్రిజగతామాధారభూతాం మహా
పూర్వామత్ర సరస్వతీమనుభజే శుమ్భాది దైత్యార్దినీమ్॥

తన ఎనిమిది చేతుల్లో ఘంట, శూలం, నాగలి, శంఖం, రోకలి, చక్రం, ధనుస్సు, బాణం ధరించేది. మబ్బుల అంచున ప్రకాశించే చంద్రుడితో సమానమైన కాంతి కలిగింది. గౌరీదేవి శరీరంనుంచి పుట్టింది. మూడులోకాలకీ ఆధారభూతమైంది.

శుంభనిశుంభాది దానవుల్ని వధించినది, అయిన మహాసరస్వతీ దేవిని స్తుతిస్తూ ఈ ఉత్తరచరిత్ర ప్రారంభమౌతుంది.

పూర్వకాలంలో శుంభ నిశుంభులనే రాక్షసులు వరగర్వంతో ఇంద్రుడి ఇంద్రపదవిని, దేవతల హవిర్భాగాల్ని హరించారు. అలాగే దిక్పాలకులందర్నీ ఓడించి వారి అధికారాలన్నీ కూడా హస్తగతం చేసుకున్నారు. ఇలా ఆ అసురులచేత తమ రాజ్యాధికారాలన్నీ కోల్పోయిన దేవతలంతా, గతంలో మహిషాసురవధానంతరం "మహాలక్ష్మీ స్వరూపిణి తమకి పిలిచినప్పుడు వస్తాను" అని వరం ఇచ్చిన సంగతి గుర్తుతెచ్చుకుని, హిమవత్పర్వతానికి వెళ్ళి ఆ అపరాజితాదేవిని స్మరించారు. విష్ణుమాయారూపిణైన ఆ మహాసరస్వతీ రూపిణిని...

"కష్టాల్ని దాటించే సారస్వతరూపిణీ, సర్వకార్యాల్ని నెరవేర్చే శక్తిరూపిణీ, వివేకజ్ఞానం కలిగినది, కృష్ణ (నల్లని) వర్ణం; ధూమ (పొగ) వర్ణం వంటి శరీరం కలిగినది అయిన దుర్గాదేవికి ఎల్లప్పుడు మేము నమస్కరిస్తాం" అని ఆ దేవిని పరిపరివిధాలుగా ప్రార్థించసాగారు. ఇంతలో పార్వతీదేవి గంగాజలంలో స్నానం చెయ్యటానికి అక్కడికి వచ్చి, ఈ దేవతలంతా స్తుతించేది ఎవర్ని ? అని మనసులో అనుకుంది. ఇంతలో ఆ గౌరీదేవి శరీరకోశం నుంచి ఒక దేవత ఉద్భవించి, ఆమెతో "అమ్మా శుంభ నిశుంభులచేత యుద్ధంలో పరాజయాన్ని పొందిన దేవతలంతా నీ శరీరంలో వున్న నన్ను గురించే ప్రార్థన చేస్తున్నారని" చెప్పింది.

అలా పార్వతిశరీరం నుంచి ఉద్భవించిన కౌశికీశక్తి నల్లని వర్ణంతో ప్రకాశిస్తూ, కాళికా అనే పేరుతో హిమాలయంలో నివసించసాగింది.

ఇదిలావుండగా ఒకరోజు అపురూప లావణ్యంతో ప్రకాశిస్తూ ఆ హిమాలయాల్లో సంచరిస్తున్న ఆ కౌశికీశక్తిని శుంభనిశుంభుల భృత్యులైన చండ ప్రచండులు చూశారు. వెంటనే తమ ప్రభువైన శుంభుడి దగ్గరకెళ్ళి "ఓరాజా, హిమాలయాల్లో ఒక అపురూప సౌందర్య రాశి సంచరిస్తోంది. జగదేకమోహినైన ఆదేవి నీకు తగినది" అని చెప్పారు. అలావారి మాటలు విన్న శుంభుడు ఉత్సాహంతో సుగ్రీవుడనే వాడిని దేవి వద్దకి దూతగా పంపించగా, ఆ సుగ్రీవుడు దేవి దగ్గరకొచ్చి, ఆమెతో "త్రిలోకసుందరీ నీవెవరో నాకు తెలీదు, మా రాక్షస ప్రభువులైన శుంభుల వారు మహాపరాక్రమ వంతులు. ఈ ముల్లోకాల్ని జయించి ఇంద్ర పదవిని చేపట్టారు.

అటువంటి మా సార్వభౌముడు నీతో ఇలా చెప్పమన్నారు." "ఓ దేవీ మేము నిన్ను స్త్రీలందరిలోకీ వున్నతమైన స్త్రీగా భావిస్తున్నాం, అమితమైన నా ఐశ్వర్యాన్నంతా నీవే అనుభవించు, నీవు నన్నుగానీ, నాతమ్ముడైన నిశుంభుణ్ణిగానీ సేవించు. నన్ను నీవు పెళ్ళాడితే మహాసంపదలు నీకు లభిస్తాయి. అందుకే నీవు నా భార్యవి అవ్వాలని కోరుతున్నా"నని చెప్పాడు. అలా ఆ సుగ్రీవుడి మాటలు విని,

ఈ జగత్తునంతా భరించే శరణాగత పరాయణి, శుభంకరి అయిన దుర్గాదేవి మనసులో ఆ దూత మాటలకి నవ్వుకొని, గంభీరంగా అతడితో ఇలా బదులు చెప్పటం ప్రారంభించింది.

"ఓ సుగ్రీవా నువ్వు నిజమే చెప్పావు. శుంభనిశుంభులిద్దరూ పరాక్రమవంతులే కానీ నాకొక నియమం వుంది. యుద్ధంలో నన్ను ఎవరైతే ఓడిస్తారో, నా బలానికి సమానమైన బలంతో ఎవరుంటారో, అతడే నాకు భర్త అవటానికి అర్హుడౌతాడు" అని చెప్పింది. అలా దేవిమాటలు విన్న సుగ్రీవుడు, ఆమె చెప్పిన మాటల్ని, నియమాన్ని, తిరిగివచ్చి శుంభ నిశుంభులకి వినిపించాడు. అది విని తీవ్రంగా కోపంగా వచ్చిన శుంభుడు, ధూమ్రలోచనుడనే రాక్షసుణ్ణి పిలిచి, దేవిని తీసుకురమ్మని హిమాలయాలకి పంపించాడు.

ఎంతో ఉత్సాహంతో దేవిని బలాత్కారంగా తీసుకెళ్దామని సైన్యంతో వచ్చిన ధూమ్రలోచనుణ్ణి, దుర్గాదేవి 'హుం' అని గర్జించి భస్మం చేసింది. ఆ తరువాత దేవీ వాహనమైన సింహం తనుకూడా గర్జిస్తూ మిగిలిన అసురసైన్యం మీదపడి వారిని వధించింది. వారి మరణవార్త విని చలించిపోయిన శుంభుడు, చండముండులనే రాక్షసుల్ని ఆ అంబికని పట్టుకోవటానికి నియమించాడు. మహావేగంతో ఆ చండముండులిద్దరూ దేవితో యుద్ధానికి తరలివచ్చారు.

వచ్చిన అసుర సైన్యాన్ని చూసిన అంబిక మిక్కిలికోపంతో వారివైపు చూసింది. అంతలో "ఆమెనొసటి నుంచి ఘోరమైన ముఖంతో పెద్దనాలుకతో, ఖడ్గం పాశం వంటి ఆయుధాలు ధరించి, విచిత్రమైన పుర్రెల బెత్తాన్ని ధరించి, పుర్రెల్ని ఆభరణాలుగా ధరించిన కాళికాశక్తి వెలువడింది." ఆ కాళికాశక్తి పెద్దగా నోరుతెరిచి భయంకరమైన నాలుకని చాచి ఆ రాక్షసులందర్నీ మింగేసింది. అది చూచిన చండముండు లిద్దరూ ఆ కాళిని చంపటానికి ముందుకి రాగా, ఆశక్తి వాళ్ళిద్దర్నీ సంహరించి వారితలల్ని

తీసుకెళ్ళి ఆ దుర్గాదేవికి సమర్పించింది. అది చూసి సంతోషించిన దేవి, "ఓ కాళీ నువ్వు చండ ముండుల్ని సంహరించిన కారణంగా నేటి నుంచి చాముండా అనే పేరుతో లోకంలో ప్రసిద్ధి చెందుతావని వరం ఇచ్చింది."

ఈవిధంగా చండ ముండులు కూడా యుద్ధంలో మరణించటంతో ఆవేశం తెచ్చుకున్న అసురనాథుడైన శుంభుడు, మహాసైన్యంతో యుద్ధానికి వచ్చాడు. శుంభుణ్ణి చూసిన ఆ దేవి తన ధనస్సు అల్లెత్రాడుని ఒక్కసారి మీటింది. భయంకరమైన ఆ ధ్వనికి ముల్లోకాలూ గడగడలాడాయి. అదే సమయంలో కాళికాదేవి కూడా (చాముండా) తన నోటిని తెరిచి హుంకారాన్ని మహాధ్వనితో చేసింది. అది విని రోషావేశపరులైన అసురసైన్యమంతా దేవిని, సింహాన్ని, కాళిని, నాలుగుదిక్కులనుంచీ చుట్టుముట్టారు.

ఆ దృశ్యాన్ని చూసిన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు, కుమారస్వామి, ఇంద్రుల శరీరాలనుంచి, బ్రాహ్మీ, మహేశ్వరీ, కౌమారీ, వైష్ణవి, వారాహి, నారసింహీ, ఐంద్రీ అనే సప్తమాతృకలు వెలువడ్డారు. ఈ శక్తులన్నీ తమతమ వాహనాలు అధిరోహించి దేవికి యుద్ధంలో సాయంగా వచ్చారు. వారిని చూసిన దుర్గా (చండీ) దేవి అతిభయంకరమైన నాదాన్ని చేసింది. ఓటమెరుగని ఆ పార్వతీదేవి తన భర్త అయిన శివుడిని పిలిచి, "ప్రభూ! శుంభనిశుంభుల దగ్గరికి నా దూతగా వెళ్ళి వారితో దేవతలందరికీ వారి స్థానాల్ని వారికిచ్చి, పాతాళానికి పారిపోయి మీ ప్రాణాలు కాపాడుకోండి" అని నా మాటగా చెప్పు అని పంపించింది. శివుణ్ణే దూతగా చేసుకొంది కాబట్టి నాటినుంచి ఆమె శివదూతి అని పిలువబడింది.

అలా శివుడి ద్వారా మహాసరస్వతి మాటల్ని విన్న ఆ దైత్యులు మరింత కోపంతో దేవిని, దేవతాసైన్యాన్ని నాశనం చేయాలని, మరింత తీవ్రంగా యుద్ధం చేయసాగారు. ఇంతలో దేవతల శరీరాలనుంచి పుట్టిన సప్తమాతృకలంతా కలసి కదన రంగంలో అనేకవేలమంది రాక్షసుల్ని పరిమార్చారు. అది చూసిన రక్త బీజుడనే రాక్షసుడు మహాక్రోధంతో ఆ సప్తమాతృకల్ని తన గదతో తాడించాడు. అప్పుడా శక్తులన్నీ ఒక్కటై రక్తబీజుణ్ణి గాయపరిచాయి. అప్పుడు అతని శరీరం నుంచి కారిన ప్రతిరక్తపు బొట్టునుంచి ఒక్కో రక్తబీజుడు పుట్టుకురాసాగాడు. ఇది చూసి కంగారుపడిన దేవతలంతా మహాసరస్వతికి ఈ విషయాన్ని తెలుపగా, ఆమె వారిని భయపడద్దని

చెప్పి కాళీ (చాముండా) దేవిని పిలిచి "ఓకాళీ, నువ్వు నీ విశాలమైన నోరు తెరుచుకొని నీ నాలుకతో నేలమీద పడబోయే రక్తపుచుక్కల్నీ నాకేసేయ్, అప్పుడు రక్తబీజులు పుట్టే అవకాశం వుండదు. చివరికి రక్త క్షయంతో ఆ అసురుడు మరణిస్తాడని చెప్పి, దేవి ఒకేసారి తన శూలంతో, వజ్రాయుధంతో, ఖడ్గంతో, ఈటెల్తో ఆరక్తబీజుణ్ణి గాయపరచగా, అతని గాయాలనుంచి కారే రక్తాన్ని వెంటనే కాళికా (చాముండా) దేవి తాగేయటంతో, క్షీణించిన రక్తబీజుడు చివరికి తన ప్రాణాలు కోల్పోయాడు.

రక్తబీజుడి మరణవార్త విన్న శుంభనిశుంభులిద్దరూ, తీవ్రమైన కోపంతో, ఆవేశంతో, ఆ సప్తమాతృకల్ని, చాముండాని, మహాసరస్వతిని నాశనం చేయాలని పెద్దసైన్యాన్ని తీసుకొని యుద్ధరంగానికి స్వయంగా వచ్చారు. కదనరంగంలో దేవీ – శుంభనిశుంభుల మధ్య ఘోరమైన సంగ్రామం ఆరంభమైంది. శుంభుడి తమ్ముడైన నిశుంభుడు అనేక రకాల ఆయుధాలు ప్రయోగించగా, దేవి వాటన్నిటినీ ముక్కలు చేసింది. వెంటనే ఆ రాక్షసుడు పదివేల చేతులతో, చక్రాయుధాలతో మహాసరస్వతి శరీరాన్ని కప్పేశాడు. అప్పుడేం జరిగిందంటే...

దుస్సహమైన దుఃఖాల్ని తొలగించే ఆ దుర్గాభగవతీదేవి కోపంతో ఆ చక్రాల్ని తన బాణాలతో ఛేదించింది. చివరికి నిశుంభుడు శూలాన్ని ధరించి దేవిని వధించటానికి రాగా, అంతకన్నా వేగంతో ఆదేవి తనశూలంతో ఆ నిశుంభుణ్ణి పొడిచింది. అంత ఆ నిశుంభుడి శరీరం నుంచి మరోపురుషుడు బైటికి రాగా అతన్ని కూడా తన కత్తితో నరికివేసింది. అలా నిశుంభుడు ఘోరంగా దేవిచేతిలో మరణించాడు. ప్రాణసమానుడైన తన తమ్ముడు దేవిచేతిలో దుర్మరణం పొందాడన్న వార్తవిన్న శుంభుడు కోపంతో ఓదుర్గా..

శ్లో॥ బలావలేపదుష్టే త్వం మా దుర్గే గర్వమావహ ।
అన్యాసాం బలమాశ్రిత్య యుద్ధ్యసే యాతి మానినీ ॥

బలగర్వంతో నీవు విర్రవీగకు, నువ్వు ఎంతో గొప్పదానివనుకున్నాను. కానీ నువ్వు ఇతరుల బలంమీద ఆధారపడి యుద్ధం చేస్తున్నావు ఇది అన్యాయం అని పలికాడు. ఆ దైత్యుడి మాటలువిన్న దేవి "ఓ దైత్యుడా నేను ఎప్పుడూ ఒంటరిదాన్నే ఈ శక్తులన్నీ నాలోంచే వచ్చాయి. కావాలంటే చూడు వీటన్నిటినీ నాలోనే కలిపేసుకుంటాను" అని చెప్పగా, వెంటనే సప్తమాతృకలు, కాళికాదేవి అందరూ దేవిలో లీనమైపోయారు.

దేవీ శుంభుల మధ్య మరల యుద్ధం ప్రారంభమైంది. ఎన్నో శస్త్రాస్త్రాలు పరస్పరం ప్రయోగించుకున్నారు. ద్వంద్వయుద్ధం కూడా చేశారు. ఆ శుంభుడు దేవిని పట్టుకొని ఆకాశంలోకి ఎగరగా, దుర్గాదేవి ఆకాశంలో ఆ దైత్యుడితో బాహుయుద్ధం చేసింది. అలా వారిమధ్య చాలాకాలం బాహుయుద్ధం కొనసాగింది. చివరికి దేవి శుంభుణ్ణి ఎత్తి భూమిమీదకి విసిరేసింది. భూమ్మీద పడ్డ శుంభుడు తేరుకొని తన పిడికిలి ఎత్తి దుర్గను చంపటానికి పైకి లేవబోగా, దేవి వెంటనే ఒక శూలంతో అతడి వక్షఃస్థలంలో ఒక్కపోటు బలంగా పొడిచింది. ఆ శూలం చేసిన గాయంవల్ల కొంతసేపటికి శుంభుడు గిలగిలలాడుతూ మరణించాడు. ఆ దృశ్యాన్ని చూసిన దేవతలంతా ఆనందతాండవం చేశారు. గంధర్వులు గీతాల్ని పాడారు. అప్సరసలు నాట్యాన్ని చేశారు.

ఈవిధంగా శుంభ నిశుంభ నిషూదినిగా ఖ్యాతిపొందిన దుర్గా (చండీ) దేవి అక్కడున్న దేవతలతో ఇలా పలికింది. “ఓ దేవతలారా.... వైవస్వతమన్వంతరంలో ఇరవై ఎనిమిదో యుగంలో మరో ఇద్దరు శుంభ నిశుంభులనే రాక్షసులు పుడతారు. అప్పుడు నేను గోపకులంలో యశోదాదేవి గర్భాన జన్మించి వింధ్యాద్రిమీద కొలువుండి ఆ రాక్షసుల్ని పరిమారుస్తాను” అప్పుడు నన్ను వింధ్యవాసినీ అని అంటారు. ఆ తరువాత విప్రచిత్తి వంశానికి చెందిన రాక్షసుల్ని నా దంతాలతో భక్షిస్తాను. అప్పుడు నా పళ్ళు రక్తంతో ఎర్రనిరంగుని పొందుతాయి. ఆ నారూపాన్ని చూసి అందరూ నన్ను రక్తదంతికా అని కీర్తిస్తారు.

మరికొంత కాలానికి భూమ్మీద నూరు సంవత్సరాలు వర్షాలు పడక తీవ్ర దుర్భిక్షం సంభవిస్తుంది. అప్పుడు మునులచేత, బ్రాహ్మణులచేత నేను ప్రార్థించబడి వారిని నా నూరుకళ్ళతో చూసి అను గ్రహిస్తాను. అప్పుడు నన్ను వారంతా శతాక్షీ అని కీర్తిస్తారు. ఓ దేవతలారా ఆ సమయంలో నేను నా శరీరం మీద అనేక రకాల కాయగూరల్ని, ధరించి మనుషుల ఆకలిని తీరుస్తాను, అప్పుడు నన్ను శాకంభరి అని పిలుస్తారు. అదే కాలంలో దుర్గముడనే రాక్షసుణ్ణి నేను వధించి లోకాలన్నిటినీ కాపాడుతాను.

శ్లో॥ తత్రైవచ వధిష్యామి దుర్గమాఖ్యం మహాసురమ్ ।
దుర్గాదేవీతి విఖ్యాతం తన్మే నామభవిష్యతి ॥

అందుచేత నాకు దుర్గాదేవి అనే ప్రసిద్ధమైన పేరు లోకంలో కలుగుతుంది. ఆ తరువాత హిమాలయాల్లో తపస్సు చేసుకొనే మునుల్ని బాధించే రాక్షసుల్ని నేను వధిస్తాను. అప్పుడు నన్ను 'భీమాదేవి' అని వ్యవహరిస్తారు. మరికొంతకాలం తరువాత అరుణుడు అనే రాక్షసుడు వర గర్వంతో ముల్లోకవాసులందర్నీ బాధపెడుతుండగా నేను భ్రమర (తుమ్మెద) రూపాన్ని ధరించి వాడిని వధిస్తాను. అప్పుడు నన్నంతా 'భ్రామరీ' అని కీర్తిస్తారు. "ఓ దేవతలారా మీకు ఎప్పుడు కష్టం కలిగినా నన్ను స్మరించండి మిమ్మల్ని నేను ఆదుకుంటాను." అలాగే ఎవరైతే నిశ్చలమైన మనస్సుతో ఈ నా స్తోత్రాన్ని (సప్తశతీ స్తోత్రాన్ని) పారాయణచేస్తారో వారికోరికలన్నీ నేను నిస్సంశయంగా తీరుస్తాను. అష్టమీ, చతుర్దశీ, నవమీ తిథుల్లో భక్తితో నా మహత్త్వం గురించిన కథను ఎవరు వింటారో వారికి కొంచెం కూడా పాపంగానీ, దారిద్ర్యంగానీ, వియోగంగానీ సంభవించవు.

శ్లో॥ "శరత్కాలే మహాపూజా క్రియతే యాచవార్షికీ ।
తస్యాం మమైతన్మాహాత్మ్యం శృత్వా భక్తి సమన్వితః ॥

ప్రతి సంవత్సరం శరన్నవరాత్రుల్లో (దసరా నవరాత్రులు) నా మహాపూజ జరిగేటప్పుడు నా మహత్యాన్ని భక్తితో వినేవాళ్ళు, పారాయణ చేసేవాళ్ళు, నాఅనుగ్రహం వల్ల సర్వవిపత్తులనుంచి, వేదనలనుంచి విముక్తి పొంది ధనధాన్యాది సకల సంపదలు పొందుతారు." అని దుర్గాదేవి (చండీ) వారందరికీ చెప్పి అంతర్ధానమైంది.

ఇది మార్కండేయ మహాపురాణాంతర్గతమై దేవీ సప్తశతి అనే 700 శ్లోకాల సారాంశం. ఈ సప్తశతిలో ఆది ప్రకృతి స్వరూపిణైన దుర్గాదేవి, తన దుర్గానామంతోనే కాక ఇంకా వివిధ నామాలతో వ్యవహరించబడింది. దీనివల్ల మనకి చండి అన్నా, దుర్గా అన్నా ఒక్కటే అని, రెండిటికీ భేదం లేనే లేదని స్పష్టంగా తెలుస్తుంది.



శ్రీ దుర్గా దేవి సంక్షిప్త చరిత్ర

1. దుర్గమాసుర సంహారిణి శ్రీ శతాక్షీ దేవి చరిత్ర :

పూర్వం హిరణ్యాక్షుడనే రాక్షసవంశంలో రురువు అనే రాక్షసుడు పుట్టాడు. ఆ రురువుకి చాలాకాలం తరువాత దుర్గముడు అనే కొడుకు జన్మించాడు. అమిత బలపరాక్రమవంతుడుగా పేరుగాంచిన ఆ దుర్గముడు చిన్నప్పట్నించీ దేవతలందరి మీద తీవ్రమైన ద్వేషాన్ని కలిగి ఉండేవాడు. అది రానురాను పెద్దదైంది. ఎలాగైనా దేవతల దర్పం అణచాలి, వారిని సంపూర్ణంగా నాశనం చేయాలి అని నిత్యం భావించేవాడు. ఒకరోజు ఆ దుర్గముడికి ఒక దుష్టమైన ఆలోచన వచ్చింది.

దేవతల అభివృద్ధికీ, ఐశ్వర్యానికి మూలం వారివద్ద వున్న వేదాలే కదా ! మానవులు, ఋషులు, మునులు అంతా ఆ వేదాల్ని నిత్యం పఠించటం వల్లనే కదా! వారు శక్తివంతులౌతున్నారు. నేను ఆవేదాల్ని వారి నుంచి దూరం చేసి నా దగ్గరే వుంచుకున్నట్లైతే, దేవతలంతా బలహీనులౌతారు కదా ! అని ఆలోచించి, వెంటనే తపస్సు చేయటానికి హిమాలయ పర్వత ప్రాంతాలకి బయలుదేరాడు. పవిత్ర హిమాలయ పర్వతం మీద కేవలం గాలిని మాత్రమే ఆహారంగా స్వీకరిస్తూ, బ్రహ్మదేవుడి గురించి వేయి సంవత్సరాలు ఘోరమైన తపస్సు చేశాడు.

అత్యంత ఉగ్రమైన దుర్గమాసురుడి తపోశక్తికి లోకాలన్నీ అల్లాడిపోయాయి. అప్పుడు బ్రహ్మదేవుడు వెంటనే సత్యలోకంనుంచి వచ్చి దుర్గమాసురుడి ముందు ప్రత్యక్షమయ్యాడు. “ఓయి దుర్గమాసురా అత్యంత కష్టతరమైన నీ తపోదీక్షకి నేను సంతోషించాను. నీకు కావలసిన వరం అనుగ్రహిస్తాను కోరుకో" అని పలికాడు. అంత బ్రహ్మదేవుడి మధురమైన స్వరాన్ని విన్న దుర్గముడు తన తపస్సు చాలించి, లేచి నిల్చుని ఆ చతుర్ముఖుణ్ణి మనసారా పూజించి “అయ్యా, సృష్టికర్తా, జగత్పితా, వేదాలన్నీ తమ సొంతం అనే గర్వంతో దేవతలంతా వున్నారు. దయచేసి ఆ వేదాల్ని నాకు ప్రసాదిస్తే నేను దేవతల గర్వం అణుస్తాను. నీవు నా మీద దయుంచి నాకీ వరాన్ని ప్రసాదించు” అని కోరాడు. “తథాస్తు అలాగే జరుగుగాక” అని దుర్గముడికి వరాన్ని ప్రసాదించి బ్రహ్మదేవుడు సత్యలోకానికి వెళ్ళిపోయాడు. అలా వేదాలన్నిటినీ దుర్గమాసురుడు స్వాధీనం చేసుకున్నాడు.

ఎప్పుడైతే వేదాలన్నీ దుర్గముడి స్వాధీనంలోకి వచ్చాయో, ఆరోజు నుంచి బ్రాహ్మణులంతా వేదమంత్రాల్ని మర్చిపోయారు. నిత్యానుష్టానాలు, జపాలు, తపాలు, హెూమాలు వంటి కార్యక్రమాలన్నీ స్తంభించిపోయాయి. లోకంలో పెద్ద కల్లోలం పుట్టింది. భూలోకంలో బ్రాహ్మణులు, ఋషులు, అంతా కలిసి "ఏమిటీ విధి వైపరీత్యం మనకేమీ గుర్తుకురావటం లేదు, వేదాలే గనక లేకపోతే మనమేం చేయగలం, ఏమీ చేయలేం." అని తమలోతాము బాధపడసాగారు. ఈవిధమైన పరిస్థితిలో, భూలోకంలో బ్రాహ్మణులు, ఋషులు, మునులు చేసే యజ్ఞయాగాది క్రతువులన్నీ నిలిచిపోవటం వల్ల, హవిర్భాగాలు లభించక, దేవలోకంలోని దేవతలంతా నీరసించి పోయారు. దేవతల్ని ఓడించటానికి ఇదే సమయమని భావించిన దుర్గమాసురుడు, రెట్టించిన ఉత్సాహంతో స్వర్గలోకం మీదకి దండెత్తాడు. మత్తగజాల్లాంటి శరీరాలతో అత్యంత బలిష్టంగా వున్న ఆ దుర్గముడి రాక్షససైన్యాన్ని ఎదుర్కోలేక, దేవతలంతా తలోదిక్కుకి పారిపోయారు. ఆ దుష్టరాక్షస సైన్యం తమని ఎక్కడ నాశనం చేస్తారో అని భయంతో అడవుల్లో, కొండగుహల్లో, పర్వతశిఖరాల్లో, రహస్యంగా దాక్కుని, దుర్గముడి నుంచి తమని రక్షించమని ఆ ఆదిపరాశక్తిని ప్రార్థించసాగారు.

దుర్గమాసురుడి దాడివల్ల లోకాలన్నీ అతలాకుతలమైపోగా, బ్రాహ్మణులు ఆచరించే నిత్యాగ్ని హెూత్రాలు, యజ్ఞయాగాది క్రతువులన్నీ ఆగిపోవటం వల్ల వానలు కురవటం లేదు. వానలు లేకపోవటం చేత నేలలన్నీ ఎండి బీటలు వారిపోయాయి. బావులు, చెఱువులు, నదులు, అన్నీ నీరు లేక ఇంకిపోయాయి. లెక్కలేనన్ని పశువులు, మనుషులు చచ్చిపోయారు. ఇలాంటి కష్టనష్టాలతో నూరేళ్ళు గడిచాయి.

అప్పుడు కళ్ళు తెరుచుకున్న దేవతలు బ్రాహ్మణులు మునులు అంతా హిమాలయాలకి వెళ్ళి ఆ ఆదిపరాశక్తిని భక్తితో ప్రార్థించారు. ఆ జగన్మాతని తమ కష్టాలునుంచి రక్షించమని ఇలా అతిదీనంగా వేడుకున్నారు.

"అమ్మా!, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకీ మమ్మల్ని కనికరించు తల్లీ ! మా మీద కోపం చూపించకు. మేమంతా నీ బిడ్డలం. నువ్వు తప్ప మాకు వేరే దిక్కులేదు. దుర్గమాసురుడి అకృత్యాలకు బలైన మమ్మల్ని కాపాడు." అని దేవతలు ప్రార్థించగా, బ్రాహ్మణులంతా "అమ్మా మానవులమైన మేము జీవించటానికి కారణం

నీరు. ఆ నీళ్ళు లేకపోతే భూమ్మీద ఆహారమే లభించదు కదా ! తల్లీ ఇక మేమెలా జీవించగలం? మమ్మల్ని దయచేసి రక్షించు." అని ఈవిధంగా ఈ జగదంబికను స్తుతించారు.

ఓ తల్లీ మాకు ప్రసన్నురాలవవ్వు. అనంతకోటి బ్రహ్మాండ నాయకీ నీకు మాశతాధిక నమస్కారాలు సమర్పిస్తున్నాం. నీవు వేద వేదాంతాలు తెలిసిన దానవు చిద్రూపిణివి. భువనేశ్వరివి, వేదాలు, ఆగమాదిశాస్త్రాలు అన్ని విషయాల్ని తోసిపుచ్చి, ఏ ఆది పరాశక్తిని ముఖ్యంగా భావిస్తాయో, అటువంటి సర్వకారణ స్వరూపిణివైన నీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాం. దయచేసి నీ దివ్య స్వరూపాన్ని మాకు దర్శింపచేయి. అని అందరూ ఆమెని ప్రార్థించారు. వారందరి దీనాలాపాలు విని కరిగిపోయిన ఆదిశక్తి వారిముందు ప్రత్యక్షం అయ్యింది. బహునేత్ర సమన్విత అయిన ఆ దేవి స్వరూపం ఏవిధంగా వుందంటే !

నల్లని కాటుక కొండలాంటి శరీరంతో, నల్లని కమలాలవంటి నేత్రాలతో ఉన్నతమైన స్తనద్వయంతో ప్రకాశిస్తున్న ఆ దేవి, తన చేతుల్లో కమలం, బాణం, కాయగూరలు, ఫలాలు, పూలు, చిగురుటాకులు ధరించింది. ఆ తల్లి చేతుల్లో ధరించిన పదార్థాలన్నీ జనులందరి ఆకలి దప్పికల్ని పోగొట్టేవి. అందంగా, లావణ్యంగా, కోటి సూర్య సమప్రభలతో వెలుగుతున్న, దయారసతరంగిణి అయిన ఆ జగజ్జనని, తన చేతిలో చాపాన్ని ధరించి, శరీరమంతా అనంతమైన నేత్రాలతో (కళ్ళతో) వారికి దర్శనమిచ్చింది.

ఇలా ప్రత్యక్షమైన దేవి శరీరమంతా వున్న అన్ని నేత్రాల నుంచి నీరు వర్షధారలుగా, తొమ్మిది రోజులపాటు భూమ్మీద కురిసింది. దయాస్వరూపిణి అయిన ఆ దేవి దాహార్తులైన ప్రజల్ని చూసి, తన కన్నీటిని వర్షంలా కురిపించి, లోకాలన్నింటినీ సంతృప్తి పరచగా, ఆమె కన్నీటి వర్షంతో తడిసిన భూమి మీద మరల ఓషధులు, ఆహారపు ధాన్యాలు అన్నీ మొలకెత్తాయి. నదులన్నీ తిరిగి ప్రవహించాయి. లోకాలన్నీ సస్యశ్యామలమయ్యాయి. ఈవైభవాన్ని చూసి మరింత ఆనందంతో సకలదేవతలంతా ఆ జగన్మాతను మరింత భక్తితో...

"ఓ వేదాంత వేద్యా! బ్రహ్మ స్వరూపిణీ, దివ్య మాయాశక్తితో లోకాలనన్నింటినీ సృష్టించే జననీ, నీకు మా నమస్కారాలు తల్లీ. భక్తుల పాలిటి కల్పతరువైన తల్లీ!

మమ్మల్ని రక్షించటానికి, మాకందరికీ సుఖశాంతులు ప్రసాదించటానికి నువ్వు నూరు కళ్ళతో ప్రకాశిస్తూ మాకు ఆనందాన్ని కలిగిస్తున్నావు." కాబట్టి నేటి నుంచి నీవు 'శతాక్షీ' అని లోకంలో అందరిచేత పూజలందుకుంటావు అని ప్రార్థించి, "అమ్మా ! బ్రహ్మ వర గర్వంతో దుర్గమాసురుడు మా వేదాల్ని అపహరించి మమ్మల్ని స్వర్గంనుంచి తరిమేశాడు. అందువల్ల మేమంతా శక్తిహీనులమయ్యాము. నువ్వు ఆ దుష్ట రాక్షసుణ్ణి సంహరించి మా వేదాలు మాకిప్పించు ఇదే మేము చేసుకొనే విన్నపం" అని అడిగారు. అలా దేవతల వేదన విని చలించిపోయిన శతాక్షీదేవి వారందరికీ అభయాన్నిచ్చింది. ఆహారంలేక కృశించిన వారందరికీ ఆహారాన్ని ప్రసాదించింది. భూలోకంలో పశు వులకి మేతని, మానవులకి వివిధ శాకాల్ని, (కాయగూరల్ని) అనుగ్రహిం చింది. ఇలా వివిధ శాకాల్ని (కూరల్ని) ప్రసాదించటం వల్ల దేవి "శాకంభరి" అనే పేరుతో కూడా కీర్తించబడింది. ఈవిధంగా వివిధ దేవతల, సకలజనుల ఆవేదనల్ని గ్రహించిన శతాక్షీదేవి, దుర్గమాసురుడి మీద తీవ్రమైన ఆగ్రహంతో అతణ్ణి వధించటానికి యుద్ధ సన్నద్ధురాలైంది.

ఇదిలా వుండగా అక్కడ లోకాలన్నీ ఆక్రమించుకున్న దుర్గమాసురుడు, దేవతలంతా ఒక్కటిగా కలిసి తనమీదకి యుద్ధానికి రాబోతున్నారని, ఒక మహాశక్తి స్వరూపిణి వారికి నాయకురాలని చారుల (గూఢచారుల) ద్వారా విన్నాడు. వెంటనే మహోద్రేకంతో వేయి అక్షౌహిణుల సైన్యాన్ని సమకూర్చుకొని దేవతలమీదకి యుద్ధానికి బయలుదేరాడు.

దేవతలకి, దానవులకి మధ్య యుద్ధం ప్రారంభమైంది. దుర్గమాసురుడు కోపంగా దేవతా గణాలందరిమీద అనేక వేల బాణాలు ప్రయోగించాడు. ఆ దెబ్బకు తాళలేని దేవతలంతా హాహాకారాలు చేస్తూ అమ్మా భవానీ, శతాక్షీ, శాకంభరీ! మమ్మల్ని రక్షించు రక్షించు అని అరిచారు. వారి ఆర్తనాదాలు విన్న శతాక్షి దేవి దేవతలందరి చుట్టూ రక్షణగా ఒక తేజోమయమైన చక్రాన్ని సృష్టించింది. ఇక దుర్గముడి ఆయుధాలేవీ దేవతలని బాధించలేకపోయాయి.

అప్పుడు శతాక్షీదేవి దిక్కులు పిక్కటిల్లేలా సింహనాదాన్ని చేసి అసురలందరి మీద ఆయుధాలు ప్రయోగించసాగింది. అలా మహోత్సాహంతో వీర విజృంభణ చేస్తున్న శతాక్షి శరీరం నుంచి అత్యంత వేగంగా కాళికా, తారిణీ, బాలా, త్రిపుర,

భైరవి, రమా, బగళా, మాతంగీ, త్రిపురసుందరి, కామాక్షీ, తులజాదేవి, జంభినీ, మోహినీ, ఛిన్నమస్తా, గుహ్యకాళీ, దశసహస్రబాహుక, అనే షోడశ (16) మహాశక్తులు, ఇంకా అనేక ఇతర శక్తులు ఉద్భవించాయి. ఈ శక్తులన్నీ కలిసి దుర్గమాసురుడి నూరు అక్షౌహిణుల సైన్యాన్ని నిముషంలో సర్వనాశనం చేశాయి. ఈ దృశ్యాన్ని చూసిన దేవతలంతా విజయోత్సాహంతో జయజయధ్వానాలు చేసారు.

ఇక లాభం లేదని గ్రహించిన దుర్గమాసురుడు తన శక్తినంతా కూడదీసుకొని తానే స్వయంగా దేవీశరీరం నుంచి ఉద్భవించిన శక్తులతో పోరాటాన్ని ప్రారంభించాడు. అలా వారి మధ్య పదిరోజులు భీకరంగా యుద్ధం సాగింది. పదకొండో రోజున దుర్గముడు బ్రహ్మ వరగర్వంతో రెట్టించిన ఉత్సాహంతో, రక్త (ఎర్ర) మాల్యాంబరాల్ని ధరించి, రక్తగంధాన్ని పూసుకొని, ఉన్నతరథాన్ని అధిరోహించి, యుద్ధ రంగానికి వచ్చాడు. అమోఘమైన శస్త్రాల్ని ప్రయోగించి దేవి శరీరం నుంచి ఉద్భవించిన శక్తులన్నింటినీ ఓడించాడు. ఆ తరువాత విజయోత్సాహంతో తన రథాన్ని దేవి రథం ముందుకి పోనిచ్చాడు. దేవీ-దుర్గముల మధ్య ద్వంద్వ యుద్ధం ప్రారంభమైంది.

దేవతలు, రాక్షసులు అంతా కళ్ళప్పగించి ఆ దారుణ సమరాన్ని భయంభయంగా చూస్తున్నారు. దుర్గముడు దేవి మీదకి అనేక దివ్యాయుధాల్ని వరసగా ప్రయోగించాడు. అప్పుడు శతాక్షీదేవి ఆ ఆయుధాలన్నిటీ నాశనం చేసి, పదిహేను బాణాల్ని సంధించి, నాలుగు బాణాలతో వాడి రథానికున్న నాలుగు గుర్రాల్ని, ఒక బాణంతో రథసారథిని, రెండుబాణాలతో దుర్గముడి రెండు కళ్ళని, మరోరెండు బాణాలతో అతడి రెండు భుజాల్ని, ఒక బాణంతో వాడి డొక్కని, ఐదు బాణాలతో వాడి గుండెను ఖండించింది. వెంటనే దుర్గమాసురుడు రక్తం కక్కుకొని దేవి ముందు పడి మరణించాడు. వెంటనే అతడి శరీరంలో నుంచి ఒక కాంతిపుంజం బైటకొచ్చి శతాక్షీదేవి శరీరంలో కలిసి లీనమైపోయింది.

ఈ దృశ్యాన్ని తిలకించిన దేవతలంతా హర్షధ్వానాలు చేసారు. ఆవిధంగా దుర్గమాసురుడి సంహారంతో అన్ని లోకాల్లో ఆనందం వెల్లివిరిసింది. యుద్ధంలో చావగా మిగిలిన అసురులంతా తలోదిక్కుకి ప్రాణాలరచేతిలో పెట్టుకొని పారిపోయారు. దుర్గముడి వధతో కష్టాలనుంచి కోలుకున్న బ్రహ్మ, విష్ణు, మహేశాది దేవతలంతా ముక్తకంఠంతో "ఓ పరమేశ్వరీ, శాంకంభరీ, శతాక్షీ, శివానీ, భవానీ,

సర్వోపనిషత్తులచేత కీర్తించబడే జ్ఞాన ప్రసూనాంబా, జయమంగళ స్వరూపా, మహామాయా, దుర్గమాసుర సంహారిణీ నీకు మా వందనం అభివందనం. అనంతకోటి బ్రహ్మాండ జననీ, నీవు పరమదయా స్వరూపిణివి కాబట్టే పామరులమైన మామీద దయచూపించి మాకోసం కన్నీరుకార్చావు." అని ఆ దేవిని పరిపరివిధాలుగా స్తుతించి సంతృప్తురాల్ని చేశారు.

వారి స్తోత్రాలకి ఆనందించిన శతాక్షీదేవి దుర్గమాసురుడి చెరలోవున్న వేదాల్ని తీసుకొచ్చి బ్రాహ్మణులకందించి వారితో "ఓ బ్రాహ్మణులారా ఈ వేదాలు దివ్యమైన నా శరీరం వంటివి. వీటిని అతిపవిత్రంగా పరిరక్షించుకోండి. నన్ను నిరంతరం మనసులో స్మరిస్తూ వేదాధ్యయనం కొనసాగించండి. దివ్యమైన నా చరిత్రని నిత్యం పారాయణచేసి మీ కష్టాల నుంచి విముక్తిని పొందండి. ఎవరైతే నా దివ్యచరిత్రని భక్తితో పారాయణ చేస్తారో వారి కోరికలన్నీ నేను తీరుస్తాను అని పలికింది.

శ్లో॥ పఠనీయం మయై తద్ధిమాహాత్మ్యం సర్వదోత్తమమ్ ।
తేనతుష్టా భవిష్యామి హరిష్యామి తథా౽పదః ॥

శ్లో॥ దుర్గమాసుర హంత్రీత్వాందుర్గేతి మమ నామ యః ।
గృహ్ణాతి చ శతాక్షీతి మాయాంభిత్వా వ్రజ త్యసౌ ॥

అంతేకాదు ఈ దుష్టుడైన దుర్గమాసురుణ్ణి సంహరించిన కారణంగా నేను దుర్గా అని పిలువబడతాను. సమస్త లోకాల దుర్గతుల్ని నాశనం చేసి సద్గతుల్ని కలిగించే, ఈ నా దుర్గానామాన్ని, శతాక్షి అనే నా దివ్య స్వరూపాన్ని ఎవరైతే నిత్యం స్మరిస్తూ, జపిస్తూ వుంటారో, వారంతా నాచేత సృష్టించబడిన మాయని దాటి చివరికి నాదివ్య పదసాన్నిధ్యానికి చేరుకుంటారు. అని పలికి చిరునవ్వులు చిందిస్తూ అదృశ్యమైంది. ఇలా కృతయుగంలో ప్రథమంగా దుర్గమాసుర సంహారిణిగా శతనేత్ర సమన్విత అయిన దుర్గాదేవి ఉద్భవించింది. ఇదీ దుర్గాదేవి చరిత్ర.



నవదుర్గలు

శ్లో॥ రుద్రాచండా శచీశైవా చండీక్రూరానుచండికా ।
నవమీచోగ్రచండా చ నవదుర్గాః ప్రకీర్తితాః ॥

రుద్ర – చండ – శచి – శైవ – చండి – క్రూర – అనుక్రూర – చండిక –ఉగ్రచండి అనే ఈ తొమ్మిది రూపాలు నవదుర్గా స్వరూపాలుగా కారణాగమంలో, అగ్నిపురాణంలో చెప్పబడ్డాయి. కాగా చండీ సప్తశతిలో చెప్పిన నవదుర్గా స్వరూపాలు ఈ విధంగా ఉంటాయి.

శ్లో॥ ప్రథమం శైలపుత్రీతి ద్వితీయం బ్రహ్మచారిణి
తృతీయం చంద్రఘంటేతి కూష్మాండీతి చతుర్థకం
పంచమం స్కంధమాతేతి షష్ఠం కాత్యాయనీతి చ
సప్తమం కాళరాత్రీతి మహాగౌరీతిచాష్టమం
నవమం సిద్ధిదాప్రోక్తా నవదుర్గాః ప్రకీర్తితాః ॥

1. శైలపుత్రి 2. బ్రహ్మచారిణి 3. చండఘంట 4. కూష్మాండదుర్గా 5.స్కంధమాత 6. కాత్యాయనీ 7. కాళరాత్రి 8. మహాగౌరీ 9. సిద్ధిదాయినీదుర్గా అనే పేర్లతో నవదుర్గా స్వరూపాలు పేర్కొనబడ్డాయి. ఈ దుర్గా స్వరూపాలన్నీ ఆది ప్రకృతి స్వరూపిణి అయిన దుర్గ, వివిధ కాలాల్లో దుష్ట శిక్షణ చేసే సందర్భాల్లో ధరించిన రూపభేదాలే తప్ప వేరొకటికాదు. రూపాలువేరైనా నామాలు వేరైనా, మూలప్రకృతి స్వరూపం ఒక్కటే అదే అద్వైతం ఆ అద్వైత స్వరూపిణే దుర్గతి నాశని అయిన దుర్గాదేవి.

నవదుర్గల రూపాలు

దుష్టదనుజ సంహారిణీదేవి శ్రీ దుర్గాదేవి. ఆ తల్లి లోక క్షేమాన్ని ఆశించి తనని కొలిచేభక్తుల్ని కాపాడటానికి నవదుర్గారూపాల్ని ధరించింది. 'దివ్యతేజస్సుతో వెలుగొందే ఆ నవదుర్గారూపాలు ఎలా వుంటాయో తెల్సుకొని ఆమెని ఆరాధిస్తేనే, ఆ తల్లి అనుగ్రహాన్ని మనం సంపూర్ణంగా పొందగలం.

1. శ్రీ శైలపుత్రీ దుర్గాదేవి

శ్లో॥ వందేవాంఛిత లాభాయ చంద్రార్థకృతశేఖరామ్ ।
వృషారూఢాం శూలధరాం శైలపుత్రీం యశస్వినీమ్ ॥

భావం : తన శిరస్సు మీద అలంకారంగా బాలచంద్రరేఖని ధరించిన వృషభ (ఎద్దు) వాహనం మీద కూర్చుని, త్రిశూలాన్ని ఆయుధంగా ధరించిన, కీర్తిమంతురాలైన శైలపుత్రీదుర్గాదేవికి నేను భక్తితో నమస్కరిస్తున్నాను.

2. శ్రీ బ్రహ్మచారిణీ దుర్గాదేవి

శ్లో॥ దధానా కరపద్మాభ్యా మక్షమాలా కమండలం
దేవీ ప్రసీదతు మయి బ్రహ్మచారిణ్యనుత్తమా ॥

భావం : ఒక చేత అక్షమాలని (జపమాల), మరోచేతిలో కమండలాన్ని ధరించిన ఉత్తమురాలైన శ్రీ బ్రహ్మచారిణీదేవీ నాకు ప్రసన్నురాలివవ్వు తల్లీ.

3. శ్రీ చండఖండ దుర్గాదేవి

శ్లో॥ అండజ ప్రవరారూఢా చండకోపార్భటీయుతా
ప్రసాదం తనుతాం మహ్యాం చండఖండేతివిశ్రుతా ॥

భావం : గరుడవాహనాన్ని అధిరోహించి (ఎక్కిన) నది. ప్రచండమైన కోపంతో ప్రకాశించేది అయిన చండఖండ దుర్గాదేవి నన్ను అనుగ్రహించుగాక.

4. శ్రీ కూష్మాండ దుర్గాదేవి

శ్లో॥ సురాసంపూర్ణ కలశం రుధిరప్లుతమేవ చ
దధానాహస్త పద్మాభ్యాం కూష్మాండా శుభదాస్తుమే ॥

భావం : మద్యం (సుర)తో నిండిన కలశాన్ని ఒక చేతిలో, రక్తంతో నిండిన కలశాన్ని మరోచేతిలో ధరించిన శ్రీకూష్మాండ దుర్గాదేవి మాకు శుభాల్ని కలిగించుగాక...

5. శ్రీ స్కంధ దుర్గాదేవి

శ్లో॥ సింహాసనగతానిత్యం పద్మాంచిత కరద్వయా
శుభదాస్తు సదాదేవీ స్కంధమాతా యశస్వినీ ॥

భావం : తన రెండు చేతుల్లో పద్మాల్ని ధరించి, నిత్యం సింహవాహనాన్ని అధిష్టించి, శ్రీ కుమారస్వామి (స్కంధుడు)కి తల్లిగా జగత్ప్రసిద్ధురాలైన శ్రీస్కంధమాతాదేవి నిత్యం మాకు శుభాల్ని అనుగ్రహించుగాక.

6. శ్రీ కాత్యాయనీ దుర్గాదేవి

శ్లో॥ **చంద్రహాసోజ్జ్వల కరా శార్దూల వర వాహనా**
కాత్యాయనీ శుభం దద్యాద్దేవీ దానవఘాతినీ ॥

భావం : పులి (శార్దూలం) వాహనాన్ని ఎక్కి చంద్రహాసఖడ్గాన్ని చేతిలో ధరించి దివ్యమైన తేజస్సుతో, ధగద్దగాయమానంగా ప్రకాశిస్తూ, దానవుల్ని (రాక్షసుల్ని) సంహరించే శ్రీ కాత్యాయనీదేవి మమ్మల్ని కాపాడుగాక.

7. శ్రీ కాళరాత్రి దుర్గాదేవి

శ్లో॥ **కరాళరూపా కాలాబ్జ సమానాకృతి విగ్రహా**
కాళరాత్రిః శుభందద్యా ద్దేవీ చండాట్టహాసినీ ॥

భావం : నల్లకలవలాంటి నల్లనైన, భయంకరమైన శరీరకాంతితో వికటాట్టహాసాల్ని (పెడబొబ్బలు పెడుతూనవ్వటం) చేస్తూ ఉండే శ్రీ కాళరాత్రి దుర్గాదేవీ మాకు శుభాన్ని ప్రసాదించుగాక.

8. శ్రీ మహాగౌరీ దుర్గాదేవి

శ్లో॥ **శ్వేతహస్తిసమారూఢా శ్వేతాంబరధరా శుచిః**
మహాగౌరీ శుభందద్యాన్మహాదేవ ప్రమోదదా ॥

భావం : స్వచ్ఛమైన తెల్లని వస్త్రాల్ని ధరించి, తెల్లని ఏనుగుని అధిరోహించి (ఎక్కి) పరమపవిత్రంగా, తనభర్త అయిన పరమేశ్వరుడికి, నిత్యం సంతోషాన్ని చేకూర్చే శ్రీ మహాగౌరీదేవీ మాకు శుభాన్ని ప్రసాదించుగాక.

9. శ్రీ సిద్ధిదాయినీ దుర్గాదేవి

శ్లో॥ **సిద్ధగన్ధర్వ యక్షాద్యైః రసురైః రమరైరపి**
సేవ్యమానా సదా భూయాత్సిద్ధిదా సిద్ధిదాయినీ ॥

భావం : సిద్ధులచేత, గంధర్వులచేత, యక్షులచేత, రాక్షసులచేత దేవతలచేత, సర్వజీవకోటిచేత సేవించబడుతున్న ఓ సిద్ధిదాయినీ దుర్గా, తల్లీ మాకు అన్ని సిద్ధుల్ని ప్రసాదించమ్మా !



1. శ్రీ శైలపుత్రీ దేవి

నవదుర్గలలో మొదటి రూపం శ్రీ శైలపుత్రీ దేవి. పర్వత రాజు హిమవంతుడి కుమార్తెగా జన్మించింది కాబట్టి శైలపుత్రీ అనే పేరు అమ్మవారికి వచ్చింది. వృషభాన్ని (ఎద్దుని) ఎక్కి కుడిచేతిలో త్రిశూలాన్ని ఎడమచేతిలో పద్మాన్ని ధరించి ఈ దేవి దర్శనమిస్తుంది.

పూర్వ జన్మలో ఈ దేవి దక్ష ప్రజాపతి కూతురు సతీదేవిగా జన్మించింది. ఆ జన్మలో శివుడిని భార్యగా పొందిన ఈమె ఒకనాడు తన తండ్రి చేసే యాగానికి తనకు ఆహ్వానం లేకపోయినప్పటికీ వెళ్ళింది. అక్కడ తండ్రిచేత, బంధువుల చేత అవమానించబడి తనకు తానే యోగాగ్నిని సృష్టించుకుని ఆహుతైపోయింది. ఆ తరువాత జన్మలో హిమవంతుడనే పర్వతరాజుకి కూతురుగా జన్మించి, పార్వతి, హైమవతి అనే పేరుతో విఖ్యాతి చెంది, తపస్సు ద్వారా శివుడ్ని మెప్పించి రెండో జన్మలో కూడా పరమేశ్వరుడినే భర్తగా పొందింది.

దేవీ నవరాత్రులలో మొదటిరోజు నవదుర్గ రూపాలలో మొదటి రూపమైన శ్రీ శైలపుత్రీ దుర్గాదేవిని ఉపాసించాలి. ఈ దేవి ఉపాసన వల్ల సాధకుడికి సకల సుఖాలు, సంపదలు, కోరుకున్నవన్నీ లభిస్తాయి.



2. శ్రీ బ్రహ్మచారిణీ దేవి

ఆది దుర్గాదేవి ధరించిన నవశక్తి రూపాల్లో రెండవరూపం శ్రీ బ్రహ్మచారిణీ దుర్గాదేవి. ఇక్కడ బ్రహ్మ అంటే తపస్సు అని అర్థం చేసుకోవాలి. బ్రహ్మచారిణీ అంటే తపస్సు ఆచరించేది అని, తెల్లని నార వస్త్రాలతో ఒక చేతిలో జపమాలని మరొక చేతిలో కమండలాన్ని ధరించి, తపస్వినిగా ఈ దేవి దర్శనమిస్తుంది.

హిమవంతుడి కూతురుగా జన్మించిన పార్వతీదేవి పరమేశ్వరుడినే భర్తగా పొందాలని కఠినమైన తపస్సుని ఆచరించసాగింది. అన్నాహారాలు మాని ఎంతోకాలం తపస్సుచేసి చేసి, చివరకి ఆకుల్ని కూడా తినటం మానేసింది. అందుకే ఆమెకి అపర్ణ అనే పేరు వచ్చింది. అలా ఘోర తపస్సుని బ్రహ్మచర్య దీక్షతో ఆచరించి పరమేశ్వరుడి అనుగ్రహాన్ని పొంది చివరకు ఆయన్ని వివాహం చేసుకుంది.

ఆది దుర్గాదేవి రెండో రూపమైన శ్రీ బ్రహ్మచారిణీ దేవిని దేవీ నవరాత్రులలో రెండోరోజు ఉపాసించాలి. ఈ దేవి ఉపాసన వల్ల సాధకుడికి భక్తి జ్ఞాన, తపోసాధన, ధృఢ దీక్ష, పట్టుదల వంటి సుగుణాలు కలుగుతాయి.



3. శ్రీ చంద్ర ఘంటాదేవి

దుర్గాదేవి నవరూపాల్లో మూడవ రూపం శ్రీ చంద్ర ఘంటాదేవి. ఈ దేవి తల మీద ఘంటాకారంతో అర్ధచంద్రుడున్నాడు కనుక ఈమెని చంద్రఘంటా అంటారు. మరొక భావంలో చండఖండా అని కూడా వ్యవహరిస్తారు. ఈ దేవి దశ భుజాలతో వివిధ ఆయుధాలు ధరించి పులి వాహనం మీద కూర్చుని భీకరంగా దర్శనమిస్తుంది. ఈమెనే చండ ఖండా అనగా తీవ్రమైన కోపంతో చండీ రూపంలో చండాసురుణ్ణి ఖండించినది అని కూడా భావిస్తారు.

చంద్ర ఘంటాదేవి చిత్రాలలో పులివాహనం మీద కూర్చున్నట్లు కనిపిస్తుంది. అయితే ధ్యాన శ్లోకాన్ని అనుసరించి ఈ దేవి వాహనం అండజ ప్రవరం అంటే గరుత్మంతుడు మీద కూర్చున్నది అని భావించాలి. ఈ దేవి ఉపాసన వల్ల సాధకుడికి మూడో నేత్రం తెరుచుకుంటుంది. ధైర్యసాహసాలు అలవడతాయి. ఈమె ఉగ్రంగా ఉంటుంది కాబట్టి ఈ దేవతోపాసన చేసే వాడి దగ్గరకి ఎలాంటి భూతప్రేతాలు, పిశాచాలు, అభిచార కర్మలు, క్షుద్ర ప్రయోగాలు రావు.

దేవీ నవరాత్రులలో మూడవరోజు చంద్రఘంటాదేవిని ఉపాసించాలి. ఈ దేవి ఉపాసన వలన సాధకుడికి ధైర్యసాహసాలు, శరీరశక్తి అభివృద్ధి చెందుతాయి.



4. శ్రీ కూష్మాండ దేవి

దుర్గాదేవి ధరించిన నవదుర్గా రూపాల్లో నాలుగో రూపం శ్రీ కూష్మాండ దుర్గాదేవి. కూష్మాండం అంటే గుమ్మడి కాయ. ఈ కాయతో బలిని సమర్పిస్తే దేవి ఎంతో సంతోషిస్తుంది. కూష్మాండ బలిప్రీత కనుకే ఈమెని కూష్మాండ దుర్గా అంటారు. ఈ దేవి తన చిరునవ్వుతోనే ఈ అండాల్ని (లోకాన్ని) సృష్టించిందట. సూర్య మండలం మధ్యలో నివసించే ఈ తల్లి రూపం శతకోటి సూర్యుల తేజస్సుతో వెలిగిపోతూ ఉంటుంది.

ఈ దేవి కూడా పులివాహనాన్ని అధిరోహించి అష్టభుజాలతో దర్శనమిస్తుంది. ఈ దేవి చేతుల్లో కమలం, ధనుస్సు, బాణం, కమండలం, చక్రం, గద, జపమాల, కుంభం (కుండ) ఉంటాయి. ఈ దేవిని ఉపాసించే సాధకుడికి సర్వసిద్ధులనీ ఆ తల్లి ప్రసాదిస్తుంది. అంతేకాదు, సకల సుఖ శాంతుల్ని ప్రసాదిస్తుంది.

నవరాత్రి ఉత్సవాలలో నాల్గవరోజు శ్రీ కూష్మాండ దుర్గాదేవిని ఉపాసించాలి. ఈ దేవి ఉపాసన వలన రోగనివారణ, దుఃఖ నివారణ కలిగి ఆయురారోగ్య ఐశ్వర్యాలు వృద్ధి చెందుతాయి. కనుక సాధకులు కొలిచినంతనే వరాలిచ్చే కూష్మాండ దుర్గను పూజించి తరించవచ్చు.



5. శ్రీ స్కంధ మాతా దేవి

ఆది ప్రకృతి దుర్గాదేవి ధరించిన అవతారాల్లో శ్రీ స్కంధ మాతా దేవిది ఐదో అవతారం. స్కందుడు అంటే కుమారస్వామి. జగన్మాత దుర్గాదేవి శైలపుత్రిగా జన్మనెత్తి, బ్రహ్మచారిణిగా తపస్సు చేసి, పరమేశ్వరుడిని భర్తగా పొందింది. ఆయన ద్వారా స్కంధుడైన కుమారస్వామికి జన్మనిచ్చింది. అందుకే ఆ తల్లిని స్కంధమాత అని అంటారు. బాలుడైన స్కంధుడు ఆరు ముఖాలతో సింహం మీద కూర్చున్న దేవి ఒడిలో కూర్చుని కనిపిస్తాడు. నాలుగు భుజాలతో అలరారే ఈ తల్లి తన రెండు చేతుల్లో శాంతి, ఐశ్వర్య చిహ్నాలైన కమలాలని ధరించి, ఒక చేత్తో స్కంధుడిని పట్టుకుని, మరొక చేత్తో అభయముద్రని ప్రదర్శిస్తూ దర్శనమిస్తుంది.

నవరాత్రుల్లో ఈ స్కంధ మాతా దేవిని ఉపాసించే సాధకుడికి ఆ తల్లి అనుగ్రహంతో కోరిన కోరికలన్నీ తీరుతాయి. ఈ దేవి ఉపాసన చేస్తే షట్‌శాస్త్ర పారంగతుడైన స్కంధుడిని కూడా ఉపాసించిన ఫలితం దక్కుతుంది. తనను ఉపాసించే సాధకుడి యోగక్షేమాలను ఈ స్కంధమాతా దేవి ఆ తల్లి ఒడిలో కూర్చున్న స్కంధుడు, ఎప్పుడూ చూస్తూ ఉంటారు.



6. శ్రీ కాత్యాయనీ దేవి

ఆది మాత శ్రీ దుర్గాదేవి కాత్యాయనీ దేవిగా తన ఆరవ అవతారాన్ని ప్రకటించింది. పూర్వం కతుడనే మహర్షికి కాత్యాయనుడు అనే కుమారుడుండేవాడట. ఆ కాత్యాయన మహర్షి ఎంతో కాలం తపస్సు చేసి జగన్మాతను కుమార్తెగా పొందాడు. కాత్యాయనుడికి కూతురుగా జన్మించినందువల్ల దేవికి కాత్యాయనీ అనే పేరు వచ్చిందట. మరొక కథనం ప్రకారం మహిషాసురుడి బాధలు తట్టుకోలేని దేవతలంతా తమ తమ తేజస్సుల నుంచి ఒక మహాశక్తిని సృష్టించగా, ఆ శక్తిని మొదటిసారి కాత్యాయన మహర్షి ఆరాధించటం వల్ల దేవికి కాత్యాయనీ అనే పేరు వచ్చిందంటారు.

ఈ దేవి ఎంతో గొప్పది. పూర్వం బృందావనంలో యమునా తీరంలో శ్రీ కృష్ణుడిని భర్తగా పొందాలనే కోరికతో ఎంతో మంది గోపికలు ఈ దేవినే ఆరాధించారు. చతుర్భుజాలతో సింహవాహినిగా దర్శనమిచ్చే ఈ దేవి బంగారం లాంటి శరీర కాంతితో మెరిసిపోతూ ఉంటుంది. కమలాన్ని, ఖడ్గాన్ని ధరించి మరో రెండు చేతులతో వరదాభయ ముద్రల్ని ప్రదర్శిస్తుంది. ఈ దేవి ఉపాసన వల్ల సాధకుడికి ధర్మార్థకామ మోక్షాలు కలుగుతాయి.



7. శ్రీ కాళరాత్రి దేవి

శ్రీ దుర్గమ్మ ధరించిన నవదుర్గ రూపాలలో ఏడవ రూపం శ్రీ కాళరాత్రీ దేవి. పేరుకు తగ్గట్టే ఈమె నల్లని శరీరంతో జుట్టు విరబోసుకుని, భయంకరమైన రూపంతో గాడిద వాహనం మీద కూర్చుని దర్శనమిస్తుంది.

ఈ దేవి రూపం భయంకరమైనప్పటికీ మనసు ఎంతో శాంతం. దుష్టుల్ని సంహరించే ఉగ్రరూపిణి ఈ దేవి. తనను ఉపాసించే సాధకులకి, ఎలాంటి శత్రుభయం లేకుండా చేస్తుంది. భూత ప్రేత పిశాచాలు ఈ దేవిని ఉపాసించే వాడిని చూసి పారిపోతాయి. ఆ సాధకుడికి జీవితంలో ఎటువంటి భయాలు కలగవు. నిర్భయుడుగా అన్నిట్లో విజయుడుగా ఆ సాధకుడు రూపొందుతాడు. కనుక ఈ దేవి రూపాన్ని చూసి భయపడకుండా సాధకులు ఈమెని దేవీ నవరాత్రులలో ఏడవరోజు ఉపాసించి అమిత ధైర్యవంతులు కావచ్చు.

దేవీ నవరాత్రులలో త్రికరణశుద్ధితో కాళరాత్రి స్వరూపాన్ని స్థిరంగా మనస్సులో నిలుపుకొని ఆ దేవిని ఉపాసించినట్లయితే ఐహికాముష్మిక ఫలాలు అపరిమిత ధైర్యసాహసాలు సాధకుడికి లభిస్తాయి.



8. శ్రీ మహాగౌరీ దేవి

మహాగౌరీ దేవి ఆది ప్రకృతి దుర్గాదేవి ధరించిన నవశక్తి రూపాల్లో ఎనిమిదవది. ఈ దేవి పూర్తిగా గౌరవర్ణంతో ఉంటుంది. వృషభాన్ని వాహనంగా చేసుకుని, తెల్లని వస్త్రాలు ధరించి, తన నాలుగు చేతుల్లో శూలాన్ని, ఢమరుకాన్ని ధరించి, వరద, అభయ ముద్రల్ని ప్రదర్శిస్తూ పరమశాంత స్వరూపిణిగా దర్శనమిస్తుంది.

పూర్వం ఈ దేవి పరమేశ్వరుణ్ణి భర్తగా పొందాలని బ్రహ్మచారిణిగా ఎంతో కఠినమైన తపస్సు చేసింది. తీవ్రమైన ఆ తపస్సు వేడికి ఆమె శరీరం అంతా నల్లగా మారిపోగా, ఆమె తపస్సుకి సంతోషించిన ఈశ్వరుడు ప్రత్యక్షమై గంగాజలంతో దేవి శరీరాన్ని తడిపాడు. వెంటనే దేవి శరీరం తెల్లగా విద్యుత్ కాంతితో మెరిసిపోయిందట. అప్పటినుంచీ దేవికి గౌరీ అనే పేరు స్థిరపడి పోయింది.

దేవీ నవరాత్రులలో ఎనిమిదవ రోజు శ్రీ మహాగౌరీదేవిని భక్తిశ్రద్ధలతో ఉపాసించాలి.

ఈ దేవి ఉపాసన వల్ల సాధకుడికి శాంతి చేకూరుతుంది. అలౌకికమైన శక్తులు లభిస్తాయి. ఎంత అసాధ్యమైన పనులైనా ఈమె దయతో నెరవేరుతాయి.




9. శ్రీ సిద్ధిదాత్రీ దేవి

దుర్గాదేవి ధరించిన నవశక్తుల రూపాల్లో తొమ్మిదో మహాశక్తి సిద్ధిదాత్రీ దేవి. పేరుకు తగ్గట్టే ఈ దేవి సిద్ధుల్ని ప్రసాదిస్తుంది. సిద్ధులు ఎనిమిది. వీటినే అష్టసిద్ధులంటారు. 1. అణిమా 2. మహిమా 3. గరిమా 4. లఘిమా 5. ప్రాప్తి 6.ప్రాకామ్యం 7. ఈశత్వం 8. వశిత్వం అనేవి. ఈ అష్టసిద్ధుల్ని ప్రసాదించే దేవి శ్రీ సిద్ధేశ్వరి. దేవీ పురాణం ప్రకారం శివుడు కూడా ఈ దేవినే ఉపాసించి సిద్ధేశ్వరుడైనాడని తెలుస్తోంది.

తన దివ్యహస్తాలలో శంఖచక్రాలని, గద, కమలాలని ధరించి పద్మాసనాసీనురాలిగా ఈ దేవి దర్శనమిస్తుంది. అష్ట సిద్ధి ప్రదాయిని అయిన ఈ దేవి చుట్టూ సిద్ధులు, గంధర్వులు, యక్షులు, రాక్షసులు, దేవతలు చేరి ఎప్పుడూ ఆమెని పూజిస్తూ, స్తుతిస్తూ ఉంటారు.

ఈ దేవిని ఉపాసించే సాధకుడికి అన్ని రకాల సిద్ధులు కలుగుతాయి. ప్రపంచంలో ఏ పనైనా చెయ్యగల సామర్థ్యం అతడికి లభిస్తుంది. జీవితం ముగిసాక ఆ సాధకుడు దేవీలోకాన్ని చేరతాడు. కనుక, సిద్ధికాముకులైన సాధకులు సిద్ధిదాత్రీ దేవిని ఉపాసించాలి.

శ్రీ దుర్గాదేవి దశాలంకారాలు



శరత్కాలంలో వచ్చే నవరాత్రులు సృష్టి స్థితిలయకారిణియైన జగన్మాతకు అత్యంత ప్రీతి పాత్రమైనవి. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు వచ్చే తొమ్మిది రోజులు శరన్నవరాత్రులుగా లోకంలో ప్రసిద్ధిపొందాయి.

దేశవ్యాప్తంగా ఎన్నో శక్తి దేవాలయాల్లో ఈ శరన్నవరాత్రులు ఎంతో ఘనంగా వైభవంగా జరుపబడతాయి. ఆంధ్రదేశంలో కూడా ఎన్నో దేవీ ఆలయాలు ఉన్నప్పటికీ, విజయవాడలో పవిత్ర కృష్ణాతీరంలో ఇంద్రకీలాద్రి మీద వెలసిన శ్రీ కనకదుర్గాదేవికి జరిపే నవరాత్రి మహోత్సవాలు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యాన్ని పొందాయి. ఈ నవరాత్రులలో బెజవాడ దుర్గమ్మకి వివిధ అలంకారాలు చేస్తారు. లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి తరించాలని విజయవాడకు వస్తారు.

ఇంద్రకీలాద్రిపై వెలసిన అమ్మలగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ అయిన దుర్గమ్మకి నవరాత్రులు+దశమి మొత్తం పదిరోజులలో పది అలంకారాలు చేస్తారు. అయితే తిథులలోని హెచ్చు తగ్గులు ప్రకారం ఒక్కో సంవత్సరం 9 అలంకారాలు, చాలా అరుదుగా 11 అలంకారాలు కూడా చేస్తారు.

కనక కవచధారిణి, కరుణారసరూపిణి, కనకాచల నివాసిని అయిన శ్రీకనకదుర్గమ్మ దశాలంకారాలని అందరూ దర్శించాలని, ఆ తల్లి కరుణా కటాక్షాలు పొందాలని ఆశిస్తూ శ్రీ కనకదుర్గాదేవి దశాలంకారాల విశేషాలని మీకందిస్తున్నాం.

శ్రీ కనకదుర్గాదేవి అలంకారం



విజయవాడ ఇంద్రకీలాద్రి మీద వెలసిన శ్రీ కనకదుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో మొదటి రోజు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు స్వర్ణకవచాలంకృత శ్రీ కనకదుర్గా దేవిగా దర్శనమిస్తుంది.

పూర్వం మహాలక్ష్మీ స్వరూపంతో మహిషాసురుడనే అసురుణ్ణి సంహరించిన దుర్గాదేవి, కీలుడనే యక్షుడు తన గురించి తపస్సు చేయగా అతని హృదయంలో కొలువుంటానని వరమిచ్చింది. అన్నమాట ప్రకారం కృతయుగంలో కీలుడు భూలోకంలో పవిత్ర కృష్ణానదీ తీరాన పర్వత రూపాన్ని ధరించగా, ఆ పర్వతం మీద మహిషమర్దినీ రూపంలో వెలసింది. అలా వెలసిన దుర్గాదేవి దివ్యమంగళరూపం ధగధగాయమానంగా కోటి సూర్యులకాంతితో మెరిసిపోతుండటం చూసి దేవతలంతా దుర్గాదేవిని కనకదుర్గా కనకదుర్గా అని పిలిచారట. అప్పటి నుండి దుర్గాదేవి కనకదుర్గా దేవిగా ప్రఖ్యాతి పొందింది.

ఈ విధంగా కనక వర్ణ ప్రభలతో ఆవిర్భవించిన కనకదుర్గాదేవిని స్మరిస్తూ దసరా ఉత్సవాలలో మొదటిరోజు ఇక్కడి మూలశక్తి అయిన దుర్గాదేవిని స్వర్ణకవచాలంకృత శ్రీ కనకదుర్గాదేవిగా అలంకరిస్తారు. తారాకాంతి తిరస్కారి నాసాభరణ భాసురా అన్నరీతిలో నక్షత్ర కాంతులను మించిన కాంతితో ప్రకాశించే ముక్కెర ధరించి, పచ్చని పసిడివర్ణపు ముఖంతో చిరునవ్వులు చిందిస్తూ, దర్శించినంతనే దరిద్రాలని పోగొట్టి ఐశ్వర్యాన్ని ప్రసాదించే శ్రీ కనకదుర్గాదేవిని దర్శించి తరించండి.

ఓం శ్రీ కనకదుర్గా దేవతాయై నమః

శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అలంకారం



దేవీశరన్నవరాత్రి మహోత్సవాలలో రెండవరోజైన ఆశ్వయుజ శుద్ధ విదియనాడు శ్రీదుర్గాదేవి బాలాత్రిపురసుందరీదేవిగా దర్శనమిస్తుంది. పూర్వం హేమకీర్తి రత్నావళి అనే దంపతులకి శ్రీదుర్గాదేవి బాలాత్రిపురసుందరీ రూపంలో దర్శనమిచ్చి, వారికి సత్సంతానాన్ని అనుగ్రహించిందని బ్రహ్మాండపురాణంలో చెప్పబడింది. త్రిపురాత్రయంలో శ్రీబాలాదేవి మొదటిది. శ్రీ బాలాదేవి మంత్రం సమస్తదేవీ మంత్రాల్లోకెల్లా గొప్పది. అందుకే శ్రీ విద్యోపాసకులకి మొదటిగా శ్రీబాలా మంత్రాన్నే ఉపదేశిస్తారు.

మహాత్రిపురసుందరి అయిన ఆదిపరాశక్తి కొలువుండే పవిత్ర శ్రీచక్రంలో మొదటి ఆమ్నాయంలో వుండే మొదటి దేవత శ్రీ బాలాదేవి. ముందుగా మనం శ్రీ బాలాదేవి అనుగ్రహాన్ని పొందితేనే ఆ ఆదిపరాశక్తి అనుగ్రహాన్ని పొందగలం అందుకే శ్రీదుర్గాదేవిని శ్రీ బాలాత్రిపుర సుందరీదేవిగా అలంకరిస్తారు.

అమ్మవారి ఆలయంలో శంకరాచార్యులవారు ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి పూజలు చేయాలంటే శ్రీ బాలాదేవి అనుగ్రహం కావాలి. ఇది కేవలం అర్చనలు చేసేవారికే కాదు చేయించుకునే వాళ్ళకు కూడా బాలాదేవి అనుగ్రహం వుండాలి. ముందుగా మనం శ్రీ బాలాదేవిని పూజిస్తే ఆదిపరాశక్తి అయిన శ్రీ దుర్గాదేవి ఎంతో సంతోషిస్తుంది. కాబట్టి ఎర్రనివర్ణంతో చేతిలో జపమాలని, పుస్తకాన్ని ధరించి నిత్యకళ్యాణ శోభలతో ప్రకాశిస్తున్న శ్రీబాలాత్రిపుర సుందరీదేవిని దర్శించి తరించండి.

ఓం శ్రీ బాలాత్రిపురసుందరీ దేవతాయై నమః

శ్రీ లలితాత్రిపుర సుందరీదేవి అలంకారం



దేవీశరన్నవరాత్రి మహోత్సవాలలో మూడవరోజు ఆశ్వయుజ శుద్ధ తదియనాడు శ్రీదుర్గాదేవి లలితా త్రిపురసుందరీ దేవిగా దర్శనమిస్తుంది. త్రిపురాత్రయంలో శ్రీలలితా త్రిపురసుందరీదేవి రెండవది. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకంటే ముందు నుంచీ వున్న దేవి ఈ లలితా త్రిపురసుందరి. శ్రీచక్ర నివాసినిగా పంచదశాక్షరీ మహామంత్రాధిదేవతగా తనని కొలిచే ఉపాసకుల్ని నిరంతరం రక్షించే కరుణామూర్తిగా, ఈ దేవి ప్రసిద్ధిపొందింది.

పూర్వం ఇక్కడి దుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి వామాచార పద్ధతిలో బలులు సమర్పిస్తూ పూజలు జరిగేవట. ఆకాలంలో ఈ ఆలయాన్ని సందర్శించిన శంకరాచార్యులవారు ఇక్కడి వామాచార పద్ధతిని తొలగించి దక్షిణాచార పద్ధతిలో నిత్యం అమ్మవారికి పూజలు జరిగేలా ఏర్పాటుచేసి తమదివ్యశక్తితో ఈ ఆలయంలో ఒక శ్రీచక్రాన్ని ప్రతిష్ఠించారు. శ్రీ శంకరాచార్యులవారి ఆదేశం ప్రకారం ఆనాటి నుంచి ఈనాటి వరకు అమ్మవారి ఆలయంలో దుర్గాసహస్రనామ అష్టోత్తరాలు కాకుండా శ్రీలలితా అష్టోత్తర, సహస్రనామాలతోనే పూజలు జరుగుతున్నాయి. తచ్చిహ్నంగానే శ్రీదుర్గాదేవిని శ్రీలలితా త్రిపురసుందరీదేవిగా అలంకరిస్తారు.

లక్ష్మీదేవి సరస్వతీదేవి రెండువైపులా నిల్చొని వింజామరలు వీస్తుండగా చిరునవ్వులు చిందిస్తూ చేతిలో చెరకుగడను ధరించి శివుడి వక్షస్థలం మీద కూర్చుని వరదాభయ మూర్తిగా ప్రకాశించే శ్రీలలితాత్రిపుర సుందరీదేవిని దర్శించండి తరించండి.

ఓం శ్రీ లలితాత్రిపురసుందరీ దేవతాయై నమః

శ్రీ గాయత్రీ దేవి అలంకారం



దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో నాల్గోరోజు ఆశ్వయుజ శుద్ధ చవితి నాడు శ్రీ దుర్గాదేవి గాయత్రీ దేవిగా మనకు దర్శనమిస్తుంది. సకలమంత్రాలకీ మూలమైనదిగా, వేదమాతగా ప్రసిద్ధిపొందిన గాయత్రీదేవి సంధ్యావందన అధిష్ఠాన దేవత "నగాయత్ర్యాః పరోమంత్రః న మాతుః పరదైవతామ్" గాయత్రిని మించిన మంత్రం లేదు, తల్లిని మించిన దైవంలేదు అని ఈ గాయత్రీమంత్రం ఎంతో గొప్పదిగా లోకంలో ప్రసిద్ధిపొందింది.

"గాయతాం రయతీతి గాయత్రి" అంటే తన దివ్యగుణ గణాల్ని గానం చేసేవారిని రక్షించేది గాయత్రి అని, ఆ దేవి గురించి పురాణాలు చెబుతాయి. ఈ గాయత్రీమాత గొప్పదనం ఎంతటిదంటే లోకంలో ఉండే సమస్తదేవతా మంత్రాలకీ గాయత్రీమంత్రంతో అనుబంధం వుంది. అందుకే ప్రతిమంత్రానికి, గాయత్రిని చేర్చి, రుద్రగాయత్రి, విష్ణుగాయత్రి, లక్ష్మీగాయత్రి అని గాయత్రీ మంత్రాన్ని కలిపి చెప్తారు. దేవతలందరికీ గాయత్రీ మంత్రంతోనే నైవేద్యాన్ని సమర్పిస్తారు. ఆదిపరాశక్తి ధరించిన పంచప్రకృతి రూపాలలో నాలుగోరూపం శ్రీగాయత్రీదేవి తచ్ఛిహ్నంగా దుర్గాదేవిని శ్రీగాయత్రీ మాతగా అలంకరిస్తారు.

ముక్త విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ ఐదుముఖాలతో వరదాభయ హస్తాలతో కమలాస నాసీనురాలిగా కొలువుదీరిన శ్రీగాయత్రీ దేవిని దర్శించండి తరించండి.

ఓం శ్రీ గాయత్రీ దేవతాయై నమః

శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారం



దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో ఐదోరోజు ఆశ్వయుజ శుద్ధ పంచమినాడు శ్రీ దుర్గాదేవి అన్నపూర్ణాదేవిగా మనకు దర్శనమిస్తుంది. అన్నం పరబ్రహ్మ స్వరూపం. సర్వజీవులకు ఆధారం. అటువంటి అన్నాన్ని ప్రసాదించేది అన్నపూర్ణ.

నిత్యాన్నదానేశ్వరిగా నిటాలాక్ష ప్రాణేశ్వరిగా ఆ అన్నపూర్ణాదేవి మనకే కాక సృష్టిలోని సకల జీవరాసులకు అన్నాన్ని (ఆహారాన్ని) ప్రసాదిస్తుంది. తద్వారా ఈ జీవకోటి అంతరించిపోకుండా కాపాడుతుంది. ఆది నాథుడైన విశ్వేశ్వరుడి ప్రియపత్ని అన్నపూర్ణాదేవి. ఈమెనే కాశీ అన్నపూర్ణ అని కూడా పిలుస్తారు. అన్ని దానాలలోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని శాస్త్రాలు పురాణాలు చెప్తాయి.

లోకంలో అన్నార్తులైన వారందరినీ సాక్షాత్తు శివస్వరూపులుగా మనం భావించాలి. అలా ఎప్పుడైతే మనం భావిస్తామో అప్పుడు మనమంతా అన్నపూర్ణాదేవి స్వరూపమే అవుతాం. ఆ అన్నార్తుల ఆకలి తీర్చే అన్నపూర్ణలమవుతాం.

అమ్మవారికి అన్నాన్ని ప్రసాదించటం అంటే ఎంతో ఇష్టం. అందుకే మనం కూడా ఆ అన్నపూర్ణాదేవిలాగా అన్నార్తులందరికీ అన్నాన్ని అందించటానికి ముందుకువస్తే ఆ తల్లి అనుగ్రహానికి పాత్రులమవుతాం.

అన్నపూర్ణాదేవి అలంకారంలోని పరమార్థం ఇదే సాక్షాత్తు తన భర్త అయిన విశ్వేశ్వరుడికే అన్నాన్ని భిక్షగా ప్రసాదిస్తున్న రూపంలో అన్నపూర్ణగా దర్శనమిచ్చే శ్రీదుర్గామాతను దర్శించండి తరించండి.

ఓం శ్రీ అన్నపూర్ణాదేవతాయై నమః

శ్రీ సరస్వతీ దేవి అలంకారం



దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో ఆరవరోజు ఆశ్వయుజ శుద్ధ షష్టిరోజు దుర్గామాత శ్రీ సరస్వతీ దేవిగా మనకు దర్శనమిస్తుంది. ఇక్కడ తిథికన్నా నక్షత్రం ముఖ్యం మూలానక్షత్రం శ్రీ అమ్మవారి జన్మ నక్షత్రం కనుక మూలానక్షత్రం ఉన్న రోజునే శ్రీ సరస్వతీ దేవి అలంకారం వేస్తారు.

చింతామణీ, జ్ఞాన, నీల, ఘట, కినీ, అంతరిక్షతః ।
మహత్పూర్వాశ్చ శక్తైవాస్సరస్వత్యః ప్రకీర్తితః ॥

చింతామణి సరస్వతి, జ్ఞాన సరస్వతి, నీల సరస్వతి, ఘట సరస్వతి, కినీ సరస్వతి, అంతరిక్ష సరస్వతి, మహాసరస్వతి అని సరస్వతీదేవి ఏడురూపాల్లో వుంటుందని మేరుతంత్రంలో చెప్పబడింది. మార్కండేయ పూరాణాంతర్గతమైన దుర్గా సప్తశతిలో శ్రీ మహాసరస్వతీ దేవి చరిత్ర ఎంతో ఘనంగా వర్ణించబడింది. ఆది ప్రకృతి అయిన శ్రీ దుర్గాదేవి మహాసరస్వతీ అవతారాన్ని ధరించి శుంభ-నిశుంభలనే అసురుల్ని సంహరించి లోకాలన్నిటికీ ఎంతో మేలు చేసింది. తచ్చిహ్నంగా శ్రీదుర్గాదేవిని సరస్వతీదేవిగా అలంకరిస్తారు. అయితే మహాసరస్వతివేరు. శ్రీ సరస్వతీదేవి వేరు మహాసరస్వతి ఉగ్రరూపిణి కాగా శ్రీ సరస్వతీ దేవి శాంతరూపిణి.

నెమలి వాహనం మీద తెల్లని చీరధరించి బంగారు వీణని మీటుతూ చిరునవ్వులు చిందిస్తూ చూసినంతనే సుఖసంతోషాలు కలిగించే శ్రీ సరస్వతీ దేవిని దర్శించండి తరించండి.

ఓం శ్రీ సరస్వతీ దేవతాయై నమః

శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారం



దేవీశరన్నవరాత్రి మహోత్సవాలలో ఆశ్వయుజ శుద్ధసప్తమి రోజు శ్రీ దుర్గమ్మ మహాలక్ష్మీ దేవిగా కొలువుదీరి దర్శనమిస్తుంది. శ్రీ మహాలక్ష్మీదేవి మంగళకరమైన దేవత. ఆది ప్రకృతి శ్రీ దుర్గాదేవి ధరించిన మూడుప్రధాన అవతారాల్లో శ్రీమహాలక్ష్మీ దేవి అవతారం ఒకటి మహాలక్ష్మీ రూపంలో లోకకంటకుడైన మహిషుడనే అసురుణ్ణి వధించి మహిషాసురమర్దినిగా ఈ దేవి లోకంలో ఎంతో ప్రసిద్ధి పొందింది. ఆ తరువాత అదేరూపంతో ఇంద్రకీలాద్రి మీద స్వయంభూగా వెలసింది. తచ్ఛిహ్నంగానే శ్రీదుర్గాదేవిని మహాలక్ష్మిగా అలంకరిస్తారు. అయితే మహాసరస్వతిలాగానే మహాలక్ష్మీ దేవి కూడా ఉగ్రరూపిణే. అమ్మవారు కాలాంతరంలో శాంతరూపిణిగా మారిపోయింది కాబట్టి మహాలక్ష్మీదేవి అలంకారాన్ని కూడా శాంతరూపిణిగానే చేస్తారు.

లక్ష్మీతంత్రం అనే గ్రంథంలో సత్యలక్ష్మి, భోగలక్ష్మి, రాజ్యలక్ష్మి, యోగలక్ష్మి, విద్యాలక్ష్మి, సౌభాగ్యలక్ష్మి, అమృతలక్ష్మి, కామ్యలక్ష్మి అని ఎనిమిది విధాల లక్ష్మీస్వరూపాలు చెప్పబడ్డాయి. అలాగే శ్రీసూక్తంలో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, ధైర్యలక్ష్మి, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, విద్యాలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి అనే అష్టలక్ష్మీ స్వరూపాలు కూడా చెప్పబడ్డాయి.

ఇంద్రకీలాద్రి మీద భక్తులందరిచేతా కొలువులందుకుంటూ, రెండు చేతుల్లో కమలాల్ని ధరించి. వరదాభయ హస్తాలు ప్రదర్శిస్తూ, గజరాజు కొలుస్తుండగా కమలాసనాసీనురాలుగా చిరునవ్వులు చిందిస్తూ దర్శనమిచ్చే శ్రీమహాలక్ష్మీదేవిని దర్శించండి తరించండి.

ఓం శ్రీ మహాలక్ష్మీ దేవతాయై నమః

శ్రీ దుర్గాదేవి అలంకారం



దేవీశరన్నవ రాత్రి మహోత్సవాలలో ఎనిమిదో రోజైన ఆశ్వయుజ శుద్ధ అష్టమి రోజున అమ్మవారు శ్రీ దుర్గాదేవిగా భక్తులందరికీ దర్శనమిస్తుంది. దుర్గతుల్ని నాశనం చేసేదే దుర్గా అని లోకంలో ప్రతీతి. ఆది పరాశక్తి ధరించిన పంచప్రకృతి అవతారాల్లో ఆది ప్రకృతి శ్రీదుర్గాదేవి. ఈమే మహాదుర్గ.

ఈ తల్లే దుష్టశిక్షణ శిష్టరక్షణ కోసం మహాకాళిగా, మహాలక్ష్మిగా మహాసరస్వతిగా మూడురూపాల్ని ధరించింది. వివిధ మంత్రతంత్ర గ్రంధాల్లో ఎన్నో రకాలదుర్గా స్వరూపాలు వర్ణించబడ్డాయి. ఈ తల్లిని పూజిస్తే దుష్టగ్రహబాధలు తొలగిపోతాయి. శత్రువులందరూ పారిపోతారు. కష్టాలన్నీ మనల్ని వదిలిపోతాయి. సమస్త శుభాలూ మనకి కలుగుతాయి. అందుకే శ్రీ దుర్గాదేవి గురించి ఎన్నో స్తోత్రాలు, స్తుతులు, కవచాలు, చెప్పబడ్డాయి.

పూర్వం దుర్గమాసురుడనే రాక్షసుణ్ణి అష్టమీ తిథిరోజు సంహరించి దేవతలకు మానవులకూ ఆనందాన్ని అందించింది శ్రీదుర్గాదేవి. కనుకనే ఆమెకి దుర్గా అనే పేరువచ్చిందట. అందుకే అష్టమీ తిథిరోజు దుర్గమాసురసంహార సూచకంగా అమ్మవారిని శ్రీ దుర్గాదేవిగా అలంకరిస్తారు. చేతిలో త్రిశూలాన్ని ధరించి శార్దూల (పులి) వాహనంమీద కూర్చుని దివ్యమంగళకరంగా కనిపించే కరుణామృతరూపిణి శ్రీదుర్గాదేవిని దర్శించండి తరించండి.

ఓం శ్రీ దుర్గాయై నమః

శ్రీ మహిషాసురమర్దినీ దేవి అలంకారం



దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో తొమ్మిదోరోజున ఆశ్వయుజ శుద్ధ నవమినాడు శ్రీ దుర్గాదేవి మహిషాసురమర్దినీ దేవిగా మనకు దర్శనమిస్తుంది. శరన్నవరాత్రులలోని నవమి తిథినే మహర్నవమి అని కూడా అంటారు. దుర్గాసప్తశతిలో ఆది ప్రకృతి శ్రీ మహాదుర్గాదేవి. మహాలక్ష్మి రూపంతో అష్టభుజాలతో మహిషాసురుణ్ణి చంపి లోకాలన్నిటికీ మేలుచేసింది. ఆ తల్లి నవమిరోజున మహిషుణ్ణి సంహరించింది కాబట్టే దీనిని మహర్నవమి అని వ్యవహరిస్తారు. మహిషాసురుడి వల్ల తీవ్రమైన కష్టాలు పడ్డ ఇంద్రాది దేవతలంతా తమ దివ్యతేజస్సుల్ని బయటికి ప్రసరింపజేసారు. ఆ తేజస్సులన్నీ కలిసిపోయి వాటి నుండి ఒక దివ్యతేజోమూర్తి పుట్టింది. ఆమే శ్రీ మహాలక్ష్మీదేవి. ఇలా అందరి తేజస్సుల నుంచి ఆవిర్భవించిన మహాలక్ష్మీదేవి ఆనాటి నుంచి సకల దేవతా స్వరూపిణిగా, సింహవాహినిగా భక్తులందరిచేత పూజించబడుతోంది. పూర్వం కీలుడనే యక్షుడికి వరం ఇచ్చిన కారణంగా మహిషమర్దినీ రూపంతో ఆ తల్లి ఇంద్రకీలాద్రి మీద కొలువుదీరింది. లోకకంటకుడైన మహిషుణ్ణి నవమీ తిథిరోజే సంహరించింది కాబట్టి జయసూచకంగా నవమినాడు శ్రీదుర్గాదేవిని మహిషాసురమర్దినీ దేవిగా అలంకరిస్తారు.

అలీఢపాద (ఒక వైపు వంచిన పాదం) పద్ధతిలో సింహవాహనం పై కూర్చుని చేతిలో శూలాన్ని ధరించి మహిషాసురుణ్ణి సంహరిస్తున్న రూపంలో అష్టభుజ రూపిణిగా ప్రకాశించే శ్రీమహిషాసురమర్దినీ దేవిని దర్శించండి తరించండి.

ఓం శ్రీమహిషమర్దినీ దేవతాయై నమః

శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారం



దేవీశరన్నవరాత్రి మహోత్సవాలలో పదోరోజు ఆశ్వయుజ శుద్ధ దశమిరోజు అమ్మలగన్నయమ్మ దుర్గమ్మ శ్రీ రాజరాజేశ్వరీదేవిగా దర్శనమిస్తుంది. షోడశ మహావిద్యాస్వరూపిణి, శ్రీచక్ర అధిష్టాన దేవత, శ్రీరాజరాజేశ్వరీ దేవి త్రిపురీత్రయంలో, శ్రీబాలా, శ్రీ లలితా తరువాత శ్రీ మహాత్రిపురసుందరీ ఈ రాజరాజేశ్వరీదేవి. ఈమే ఆదిపరాశక్తి. ఆద్యంతాలు తెలుసుకోలేని మహాశక్తి. దేవీ నవరాత్రుల తరువాత జరుపుకునే పండుగే విజయదశమి అది ప్రకృతి రూపిణి అయిన మహా దుర్గాదేవి వివిధ కల్పాలలో ఎన్నో అవతారాలు ధరించి ఎందరో అసురుల్ని సంహరించి లోకాలకి ఎంతో మేలుచేసింది. ఎక్కడా ఆ దేవికి అపజయమే లేదు. అందుకే ఆమె 'అపరాజితా' అని కీర్తించబడింది. ఎప్పుడూ విజయాన్నే పొందింది కాబట్టి ఆమె విజయా అని కూడా పిలవబడింది. అందుకే దేవి పేరుమీద దశమి తిథికి విజయదశమి అనే ప్రశస్తికలిగింది. అన్నిరంగాల్లో విజయాల్ని సాధించాలనుకునే వాళ్ళు అపరాజితారూపిణైన శ్రీ రాజరాజేశ్వరీ దేవిని విజయదశమినాడు పూజిస్తే వారికి ఎక్కడా అపజయమే ఉండదని పురాణాలు చెబుతాయి. తన్సూచకంగా విజయదశమి శుభతిథినాడు శ్రీదుర్గాదేవిని రాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు.

పరమశాంత స్వరూపంలో ఒకచేత ఇక్షుఖండాన్ని (చెరకుగడ) ధరించి, ఒకచేత్తో అభయాన్ని ప్రదర్శిస్తూ చిరునవ్వులు చిందిస్తూ జగన్మోహనాకారంతో దివ్యమంగళ రూపిణిగా దర్శనమిచ్చే శ్రీరాజరాజేశ్వరీదేవిని దర్శించండి తరించండి.

ఓం శ్రీ రాజరాజేశ్వరీ దేవతాయై నమః

దశావతారాల ధ్యాన శ్లోకాలు

శ్రీ కనకదుర్గ

యదీయాంభ స్నానాదుర్దిత చరితానాం సముదయా
మహాపుణ్యాయంతే మహిమవతి తస్యాః శుభకరే
తటే కృష్ణానద్యా విహిత మహితానంద వసతే
కృపాకర్తవ్యాతే మయి కనకదుర్గే భగవతి॥

శ్రీ బాలాత్రిపురసుందరి

ఐంకారాసన గర్భితానలశిఖాం సౌఃక్లీం కళాం బిభ్రతీం
సౌవర్ణాంబరధారిణీం వరసుధా ధౌతాంతరంగోజ్జ్వలామ్
వందే పుస్తకపాశ సాంకుశ జపస్రగ్భాసురోద్యత్కరాం
తాం బాలాం త్రిపురాం భజే త్రినయనాం షట్చక్ర సంచారిణీమ్॥

శ్రీ లలితా త్రిపురసుందరి

శ్రీ విద్యాం జగతాంధాత్రీం సర్గస్థితిలయేశ్వరీమ్
నమామి లలితాం నిత్యాం మహాత్రిపురసుందరీమ్
ఉద్యత్కోటి రవి ప్రఖ్యాం మహాత్రిపురసుందరీమ్
పాంశాంకుశేక్షుకోదండ ప్రసూనవిశిఖాం స్మరేత్॥

శ్రీ గాయత్రి

ముక్తా విద్రుమహేమనీల ధవళచ్ఛాయైర్ముఖైః తీక్షణైః
యుక్తామిందు నిబద్ధరత్నమకుటాం తత్వార్థవర్ణాత్మికాం
గాయత్రీం వరదాభయాంకుశకశాం శుభ్రంకపాలం గదాం
శంఖం చక్రమదారవిందయుగళం హస్తైర్వహన్తీం భజే॥

శ్రీ అన్నపూర్ణ

నిత్యా నందకరీ వరాభయకరీ సౌందర్య రత్నాకరీ
నిర్ధూతాఖిల ఘోర పావనకరీ ప్రత్యక్షమాహేశ్వరీ
ప్రాలేయాచల వంశపావనకరీ కాశీపురాధీశ్వరీ
భిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

శ్రీ సరస్వతి

యాకుందేందు తుషార హార ధవళా యాశుభ్రవస్త్రావృతా
యావీణా వరదండ మండితకరా యాశ్వేత పద్మాసనా
యాబ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభిర్దేవైః సదావందితా
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా॥

శ్రీ మహాలక్ష్మి

లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీ మన్మందకటాక్ష లబ్ధ విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాంత్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియాం॥

శ్రీ దుర్గాదేవి

దుర్గే దుర్గతి హారిణి త్రిజగతాం సర్గాది సిద్ధార్థకే
సర్వాభీష్ట ఫలప్రదాన నిపుణే త్రాయస్వ నశ్శంకరీ
సా త్వం సర్వజనాంతరాంతర రచిదంశాఽ నన్యసిద్ధాత్మికా
సారాసార వివేక దృష్టి విదితా సర్వైక సాక్ష్యాత్మనా ॥

శ్రీ మహిషాసురమర్దినీ

అయిగిరి నందిని నందితమోదిని విశ్వవినోదిని నందినుతే
గిరివర వింధ్య శిరోధినివాసిని విష్ణువిలాసిని జిష్ణునుతే
భగవతిహేశితికంఠకుటుంబిని భూరికుటుంబినిభూరికృతే
జయజయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే॥

శ్రీ రాజరాజేశ్వరి

కళ్యాణాయుత పూర్ణచంద్రవదనాం ప్రాణేశ్వరానందినీం
పూర్ణాం పూర్ణతరాం పరేశ మహిషీం పూర్ణామృతాస్వాదినీం
సంపూర్ణాం పరమోత్తమామృతకళాం విద్యావతీం భారతీం
శ్రీచక్రప్రియబిందుతర్పణపరాం శ్రీరాజరాజేశ్వరీమ్॥

శ్రీ దుర్గా సప్త శ్లోకాలు



ఓం జ్ఞానినామపి చేతాంసి దేవీ భగవతీ హి సా ।
బలాదాకృష్య మోహాయ మహామాయా ప్రయచ్ఛతి ॥

దుర్గేస్మృతా హరసి భీతి మశేషజంతోః ।
స్వస్థైః స్మృతా మతిమతీవ శుభాం దదాసి ।
దారిద్ర్య దుఃఖభయహారిణి కాత్వదన్యా ।
సర్వోపకారకరణాయ సదార్ద్ర చిత్తా ॥

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే ।
శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమోஉస్తుతే ॥

శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణే ।
సర్వస్యార్తి హరే దేవి నారాయణి నమోஉ స్తుతే ॥

సర్వస్వరూపే సర్వేశే సర్వశక్తి సమన్వితే ।
భయేభ్యస్త్రాహి నో దేవి దుర్గే దేవి నమోஉ స్తుతే ॥

రోగా నశేషా నపహంసి తుష్టా రుష్టాతు కామాన్ సకలానభీష్టాన్।
త్వామాశ్రితానాం న విపన్నరాణాం త్వామాశ్రితాహ్యాశ్రయతాం ప్రయాంతి॥

సర్వాబాధా ప్రశమనం త్రైలోక్యస్యాఖిలేశ్వరి ।
ఏవమేవ త్వయాకార్యమస్మద్వైరివినాశనం ॥



శ్రీ దుర్గాద్వాత్రింశన్నామమాలా



దుర్గాదుర్గార్తిశమనీ దుర్గాపద్వినివారిణీ ।
దుర్గమచ్ఛేదినీ దుర్గసాధినీ దుర్గనాశినీ ॥

దుర్గతోద్ధారిణీ దుర్గనిహంత్రీ దుర్గమాపహా ।
దుర్గమజ్ఞానదా దుర్గదైత్యలోకదవానలా ॥

దుర్గమా దుర్గమాలోకా దుర్గమాత్మస్వరూపిణీ ।
దుర్గమార్గప్రదా దుర్గమవిద్యా దుర్గమాశ్రితా ॥

దుర్గమజ్ఞానసంస్థానా దుర్గమధ్యానభాసినీ ।
దుర్గమోహా దుర్గమార్గా దుర్గమార్థస్వరూపిణీ ॥

దుర్గమాసురసంహంత్రీ దుర్గమాయుధధారిణీ ।
దుర్గమాఙ్గీ దుర్గమతా దుర్గమ్యా దుర్గమేశ్వరీ ॥

దుర్గభీమా దుర్గభామా దుర్గభా దుర్గధారిణీ ।
నామావళిమిమాం యస్తు దుర్గాయా మమ మానసః ॥
పఠేత్ సర్వభయాన్ముక్తో భవిష్యతి న సంశయః

శ్రీ భవాన్యష్టకమ్

నతాతో న మాతా నబంధు ర్నదాతా నపుత్రో నపుత్రీ నభృత్యో నభర్తా ।
నజాయా నవిత్తం నవృత్తిర్మమైవం గతిస్త్వం గతిస్త్వం త్వమేకా భవాని ॥

నజానామి దానం నచ ధ్యానమాసం నజానామి మంత్రం నజానామి యంత్రం ।
నజానామి పూజాం నచ న్యాసజాలం గతిస్త్వం గతిస్త్వం త్వమేకా భవాని ॥

భవాబ్ధావపారే మహాదుఃఖ భీరుః ప్రపాతః ప్రకామీ ప్రలోభి ప్రమత్తః ।
కుమాయః కురుక్షః ప్రవర్ధ స్సదాహం గతిస్త్వం గతిస్త్వం త్వమేకా భవాని ॥

న జానామి తీర్థం న జానామి మంత్రం న జానామి ముక్త్యాలయం వా కిమేతత్ ।
న జానామి భక్తిం వ్రతం వాపి మాతః గతిస్త్వం గతిస్త్వం త్వమేకా భవాని ॥

కుకర్మా కుసంగీ కుబుద్ధిః కుదానః కులాచార హీన స్సదాచారహీనః ।
కుదృష్టిః కువాక్యం సదాహం భజామి గతిస్త్వం గతిస్త్వం త్వమేకా భవాని ॥

ప్రజేశం రమేశం సురేశం గణేశం దినేశం నిధీశం నిశాధీశమేవం ।
నజానామి చాన్యం శరణ్యం సదాహం గతిస్త్వం గతిస్త్వం త్వమేకా భవాని ॥

వివాదే విషాదే ప్రమాదే ప్రవాసే జలేచానలే పర్వతే శత్రుమధ్యే ।
అరణ్యేఽ శరణ్యే సదా మాం ప్రపాహి గతిస్త్వం గతిస్త్వం త్వమేకా భవాని ॥

అనాథో దరిద్రో జరారోగయుక్తో మహాక్షీణ దీనః సదాజాడ్య వక్త్రః ।
విపత్తే ప్రవిష్టః ప్రణష్టః సదాహమ్ గతిస్త్వం గతిస్త్వం త్వమేకా భవాని ॥



శ్రీ అమ్మవారి నైవేద్యాలు

1. శ్రీ కనకదుర్గాదేవి నైవేద్యం (పులిహోర)



<u>కావలిసిన పదార్థాలు</u> :

బియ్యం - 1 పావు,

చింతపండు - 2 నిమ్మకాయంత

పసుపు - 1 టేబుల్ స్పూన్,


వేయించిన వేరుశెనగ పప్పు - 3 టీ స్పూన్లు

కరివేపాకు - 2 రెబ్బలు, ఎండు మిరపకాయలు - 4

<u>తయారుచేసే పద్ధతి</u> :

ముందుగా బియ్యం కడిగి 2 పావుల నీళ్ళు పోసి ఉడికించాలి. అన్నంలో ఉప్పు, పసుపు వేసి కలుపుకోవాలి. వేడినీళ్ళలో చింతపండు వేసి నానబెట్టి గుజ్జు తీసుకోవాలి. ఈ చింతపండు గుజ్జును చిక్కగా అయ్యే వరకు ఉడకపెట్టుకోవాలి. మూకుట్లో నూనె పోసి కాగాక ఆవాలు వేసుకోవాలి. తరువాత పచ్చి శనగపప్పు, వేరుశెనగపప్పు, ఎండు మిరపకాయలు వేగనిచ్చి, చివర్లో కరివేపాకు వేసి దించాలి. ఇందులో చింతపండు మిశ్రమం వేసి అన్నంలో బాగా కలపాలి.

2. బాలాత్రిపుర సుందరిదేవి నైవేద్యం (పొంగలి)



<u>కావలిసిన పదార్థాలు</u> :

బియ్యం - ఒక గ్లాస్

పెసరపప్పు - ఒకటిన్నర గ్లాస్

పచ్చిమిర్చి - ఒకటి

మిరియాలు - పదిహేను

సెనగపప్పు - రెండు టీ స్పూన్స్

మినపప్పు - ఒక టీ స్పూన్, నెయ్యి - రెండు టేబుల్ స్పూన్స్

నూనె - ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర - అర టీ స్పూన్

ఆవాలు - అర టీ స్పూన్, కరివేపాకు - పది ఆకులు

అల్లం (తురుము) ఒకటీ స్పూన్, ఎండుమిరపకాయలు - ఒకటి

జీడిపప్పు - ఏభై గ్రాములు, నీళ్లు - మూడు గ్లాసులు, ఉప్పు తగినంత

<u>తయారు చేయు విధానం</u> :

కుక్కర్‌లో నూనె వేసి కాగనిచ్చి శనగపప్పు, మినపప్పు, జీడిపప్పు, జీలకర్ర, ఆవాలు, ఎండుమిర్చి, అల్లం తురుము, మిరియాలు, కరివేపాకు, పచ్చిమిర్చి వేసి వేగనివ్వాలి. అందులో కడిగిన బియ్యం, పెసరపప్పు వేసి కొద్దిగా అటు ఇటు వేయించి ఉప్పు వేసి, నీళ్ళు పోసి మూతపెట్టేయ్యాలి. మూడు విజిల్స్ రానిచ్చి కుక్కర్ దించితే సరిపోతుంది.

3. శ్రీ గాయత్రీ దేవి నైవేద్యం (అల్లం గారెలు)

<u>కావలిసిన పదార్థాలు</u> :



మినపప్పు – అరకిలో
పచ్చిమిరపకాయలు – ఆరు
అల్లం – 100 గ్రాములు
జీలకర్ర – రెండు టీ స్పూన్లు
కరివేపాకు – రెండు రెబ్బలు
ఉప్పు – తగినంత, నూనె సరిపడా

<u>తయారు చేయు విధానం</u> :

నానబెట్టిన మినపప్పును పల్చగా కాకుండా కొంచెం గట్టిగా రుబ్బుకోవాలి. ఇందులో సన్నగా తరిగిన పచ్చిమిరపాకాయ ముక్కలు, అల్లంముక్కలు, జీలకర్ర, సన్నగా తరిగిన కరివేపాకు, ఉప్పు వేసి కలుపుకోవాలి. మూకుట్లో నూనె కాగనిచ్చి గారెలు వేసుకోవాలి.

4. శ్రీమహాలక్ష్మీ దేవి నైవేద్యం (వడపప్పు)

<u>కావలిసిన పదార్థాలు</u> :



పెసరపప్పు – 1 కప్పు

<u>తయారుచేయు విధానం</u> :

పెసరపప్పును గంట సేపు నానబెట్టి నీరంత వడకట్టి ఒక గిన్నెలోకి తీసుకోవాలి.

5. నైవేద్యం - చలివిడి



కావలిసిన పదార్థాలు :

బియ్యం – రెండు కప్పులు

బెల్లం లేదా పంచదార – కప్పు

కొబ్బరి ముక్కలు – రెండు టేబుల్ స్పూన్లు

ఇలాచీలు – 5, నీళ్ళు – రెండు కప్పులు

నెయ్యి – 4 టేబుల్ స్పూన్లు, జీడిపప్పు – 10

తయారుచేయు విధానం :

ముందుగా బియ్యాన్ని నీళ్ళలో 8 గంటలపాటు నానబెట్టి, నీళ్ళు వంచి బియ్యాన్ని పొడి వస్త్రంపై ఆరబెట్టుకోవాలి. ఆరిన తర్వాత గ్రైండర్‌లో మెత్తని పిండిలా చేసుకోవాలి. 2 కప్పుల నీళ్ళలో, పంచదార లేదా బెల్లం కరిగించుకోవాలి. ఆ తర్వాత గ్రైండ్ చేసి పెట్టుకున్న పిండి వేసి బాగా కలపాలి. మూకుట్లో నెయ్యి వేసి ఎండుకొబ్బరి ముక్కలను గోధుమ రంగు వచ్చేవరకు వేయించి, ఈ ముక్కలను, ఇలాచీ పొడిని చలివిడిలో కలుపుకోవాలి.

6. శ్రీ అన్నపూర్ణ దేవి నైవేద్యం (దధ్యోజనం)

కావలిసిన పదార్థాలు :



బియ్యం – కిలో,

పెరుగు – లీటర్

ఉప్పు – తగినంత

పచ్చి మిరపకాయలు – 3

కరివేపాకు – ఒక కట్ట

కొత్తిమేర – ఒక కట్ట, ఇంగువ – కొంచెం

ఎండు మిరపకాయలు – 2

సన్నగా తరిగిన అల్లం ముక్కలు–కొద్దిగా

ఆవాలు – రెండు టీ స్పూన్లు, మిరియాల పొడి – చారెడు

వాము – తగినంత, నెయ్యి – ఒక స్పూను

తయారు చేసే పద్ధతి :

దధ్ధోజనానికి అన్నం కొంచెం మెత్తగా వండుకోవాలి. నేతిలో పైన చెప్పిన పదార్థాలు అన్ని వేసుకుని పోపు చేసుకోవాలి. అన్నం కొంచెం చల్లారిన తర్వాత పెరుగు, ఉప్పు వేసి కలిపితే సరి దధ్ధోజనం తయారౌతుంది.

7. శ్రీ లలితా దేవి నైవేద్యం (అప్పాలు)

కావలిసిన పదార్థాలు :



మైదా - 2 కప్పులు,
బెల్లం తురుము - 1 కప్పు
బియ్యప్పిండి- 1 కప్పు, రవ్వ - 1 కప్పు
యాలుకుల పొడి - 1 స్పూన్
ఎండు కొబ్బరి పొడి - 4 స్పూన్లు

తయారు చేసే పద్ధతి :

రవ్వను జల్లించి గిన్నెలో వేయాలి. మైదాపిండి, బియ్యప్పిండి లను జల్లించి రవ్వలో కలపాలి. బెల్లం, కొబ్బరి తురుము, యాలుకల పొడి తగినన్ని నీళ్ళు పోసి గట్టిగా ముద్దగా కలిపి ఒక అరగంట ఉంచాలి. అరగంట తర్వాత బెల్లం కరిగి పిండి కాస్త మెత్తబడుతుంది. చేతిని తడి చేసుకుంటూ చిన్న నిమ్మకాయంత పిండిని తీసుకుని అర చేతిలో అరిసెలు మాదిరిగా వత్తాలి. వీటిని కాగిన నూనెలో వేసి ఎర్రగా వేగాక తీస్తే సరిపోతుంది.

8. శ్రీ సరస్వతి దేవి నైవేద్యం (పెసరపప్పు పాయసం)

కావలిసిన పదార్థాలు :



పెసరపప్పు - 100 గ్రా
పంచదార - 150 గ్రా
పచ్చిమిర్చి - 1/2 కప్పు
జీడిపప్పు - 10, బాదంపప్పు - 10
యాలుకలపొడి - 1 స్పూనుడు
కిసిమిస్ - 10, పాలు - 2 గ్లాసులు, నెయ్యి - తగినంత

<u>తయారు చేసే పద్ధతి</u> :

పెసరపప్పు కొద్దిగా ఉడికిన తర్వాత పచ్చి కొబ్బరి, పంచదార వేసి మరికొంత సేపు ఉడికించాలి. పాలు పోసి, దగ్గర పడిన తర్వాత నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్ వేసి కలపాలి. చివర్లో యాలకుల పొడి వేసి దించితే సరిపోతుంది.

9. శ్రీ దుర్గా దేవి నైవేద్యం (చక్రపొంగలి)

<u>కావలిసిన పదార్థాలు</u> :




పెసరపప్పు – కప్పుడు, బియ్యం – కప్పుడు
కుంకుమపువ్వు – చిటికెడు, నెయ్యి – కప్పుడు
జీడిపప్పులు – 15, యాలకులు – 6
నీళ్ళు – 5 కప్పులు, పంచదార – 2 కప్పులు

<u>తయారు చేసే పద్ధతి</u> :

చిన్న కుక్కరు స్టవ్ మీద పెట్టి నెయ్యి వేసి కాగిన తర్వాత జీడిపప్పు వేయించి పెట్టుకోవాలి. నేతిలో పెసరప్పు, బియ్యం వేసి దోరగా వేయించి నీళ్ళుపోసి కలపాలి. ఉడుకు రాగానే అందులో యాలకుల పొడి, పాలల్లో నానబెట్టిన కుంకుమపువ్వు, మిగిలిన నెయ్యి వేసి, చివర్లో పంచదార వేసి కలిపి కుక్కరు మూత పెట్టి మూడు విజిల్సు రానివ్వాలి. మూత తీసిన తర్వాత జీడిపప్పులు వేయాలి.

10. శ్రీ మహిషాసుర మర్ధిని దేవి నైవేద్యం (కేసరి పూర్ణాలు)

<u>కావలిసిన పదార్థాలు</u> :



మినపప్పు – 1 కప్పు
బియ్యం – 2 కప్పులు
రవ్వ – 1 కప్పు, పంచదార – 1 కప్పు
ఇలాచీ పొడి – 1 స్పూనుడు,
నెయ్యి – 2 స్పూన్లు, నూనె – తగినంత

<u>తయారు చేసే పద్ధతి</u> :

బియ్యాన్ని, మినప్పప్పును విడివిడిగా నానబెట్టాలి. మూడు గంటల తర్వాత రెండింటినీ కలిపి, చిటికెడు ఉప్పు వేసి గ్రైండ్ చేయాలి. పిండిలాగా మెత్తగా రుబ్బాలి.

గారెల పిండికంటే కొంచెం జారుగా ఉండేటట్లు చూడాలి. రుబ్బినపిండి ఒక రాత్రంతా నానాలి.

బొంబాయి రవ్వ దోరగా వేయించుకావాలి. మందపాటి గిన్నెలో రవ్వ ఒకటికి రెండు చొప్పున నీళ్ళు పోయాలి. నీరు మరుగుతున్నప్పుడు పంచదార, ఇలాచీ పొడి వేసి కలపాలి. నీళ్ళు రెండు పొంగులు రానిచ్చి బొంబాయి రవ్వ ఉండలు కట్టకుండా కలుపుతూ పోయాలి. సన్నని సెగపై ఉంచి ఉడికించాలి. ఉడికిన తర్వాత దింపి చల్లారనిచ్చి చిన్న చిన్న ఉండలు చేసి పళ్ళెంలో వేయాలి.

మూకుట్లో నూనె కాగిన తర్వాత ఒక్కొక్క ఉండని సిద్ధంగా ఉన్న పిండిలో ముంచి వేయాలి. కోధుమ రంగు వచ్చే వరకు వేయించి తీయాలి.

11. శ్రీ రాజరాజేశ్వరీ దేవి నైవేద్యం (లడ్డూలు)



<u>కావలిసిన పదార్థాలు</u> :

శనగపిండి – 1 కప్పు,
నూనె – పావుకిలో, నీళ్ళు – 1 కప్పు
పంచదార – 1 కప్పు,
జీడిపప్పు – 50 గ్రాములు

<u>తయారు చేసే పద్ధతి</u> :

శనగపిండిలో తగినన్ని నీళ్ళు కలిపి ముద్దచేసి, బూందీ తయారు చేసుకోవాలి. ఆబూందీని మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి. ఒక గిన్నెలో నీళ్ళు, పంచదార కలిపి పాకం పట్టుకోవాలి. ఈ పాకంలో బూందీ పిండి వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుకోవాలి. ఈ ముద్దను బాగా కలిపి పాలతో కొంచెం తడిచేసుకుంటూ ఉండలు చేస్తే సరి.. రాజరాజేశ్వరీ దేవికి నివేదించాల్సిన లడ్డూలు సిద్ధం.

గమనిక : పై తెలిపిన నైవేద్యాలన్నీ ప్రస్తుతం లోకవ్యవహార రీతిన అనుసరించి ఇవ్వబడ్డాయి. అయితే శ్రీ లలితా సహస్రనామ స్తోత్రంలో దధ్యోజనం, పులిహోర, పాయసాన్నం, బెల్లంతో వండిన అన్నం (పరమాన్నం) అమ్మవారికి ప్రీతిపాత్రం అని చెప్పబడ్డాయి. కనుక తమ శక్తిని అనుసరించి ఈ తెలిపిన నైవేద్యాలలో వేటినైనా ప్రతిరోజూ నివేదించవచ్చు.



శ్రీలలితా పంచకం



ప్రాతః స్మరామి లలితావదనారవిన్దం
బింబాధరం పృథులమౌ క్తికశోభి నాసమ్
ఆకర్ణ దీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్. 1

ప్రాత ర్భజామి లలితా భుజ కల్పవల్లీం
రక్తాంగులీయ రసదంగులి పల్లవాఢ్యామ్
మాణిక్య హేమ వలయాంగద శోభమానాం
పుండ్రేక్షచాప కుసుమేషు సృణీర్దధానామ్. 2

ప్రాత ర్నమామి లలితా చరణారవిందం
భక్తేష్ట దాన నిరతం భవ సింధు పోతమ్
పద్మాసనాది సురనాయక పూజనీయం
పద్మాంకుశ ధ్వజ సుదర్శన లాంఛనాఢ్యమ్. 3

ప్రాతః స్తువే పరశివాం లలితాం భవానీం
త్రయ్యంతి వేద్య విభవాం కరుణానవద్యామ్
విశ్వస్య సృష్టి విలయ స్థితి హేతుభూతాం
విశ్వేశ్వరీం నిగమ వాఙ్మనసాతిదూరామ్. 4

ప్రాత ర్వదామి లలితే! తవ పుణ్యనామ
కామేశ్వరీతి కమలేతి మహేశ్వరీతి
శ్రీ శాంభవీతి జగతాం జననీ పరేతి
వాగ్దేవ తేతి వచసా త్రిపురేశ్వరీతి. 5

యః శ్లోక పంచక మిదం లలితాంబికాయాః
సౌభాగ్యదం సులలితం పఠతి ప్రభాతే
తస్మై దదాతి లలితా ఝటితి ప్రసన్నా
విద్యాం శ్రియం విమలసౌఖ్య మనంత కీర్తిమ్. 6

